తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
15-10-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 255, పేజీలు : 10+4 వెల : 6.50

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

నిడదవోలులో రైతుల పాదయాత్ర జోరు.. 2లో
అమెరికాలో బాలుడి కాల్పులు: ఐదుగురి మృతి 5లో


శుక్రవారం అనంతపురం జిల్లాలో రాహుల్ పాదయాత్ర దృశ్యం. చిత్రంలో పిసిసిచీఫ్ శైలజానాథ్ తదితరులు

# 'అనంత'లో రాహుల్

### ● భారత్‌జోడో యాత్రకు అనూహ్య స్పందన ● భారీ పోలీసు బందోబస్తు ● వేలసంఖ్యలో యాత్రలో పాల్గొన్న ప్రజలు

**అనంతపురం, అక్టోబరు 14 ప్రభాతవార్త బ్యూరో:** కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం జిల్లాలో కొనసాగింది. భారీగా ఆంధ్ర, కర్ణాటక పోలీస్ వలయం మధ్య రాహుల్ పాదయాత్ర కొనసాగింది. వేలసంఖ్యలో కాంగ్రెస్ అభిమానులు, నాయకులు పాల్గొన్నారు. దారి పొడవునా రాహుల్‌కి ప్రజలు నీరాజనాలు పలికారు. పోలీస్ ఆంక్షల మధ్య సామాన్య ప్రజలు ఇక్కట్లకి గురయ్యారు. కర్ణాటక రాష్ట్రంలో సాగుతున్న యాత్ర 37వ రోజు కర్ణాటకలోని రాంపురం గ్రామంనుంచి శుక్రవారం ఉదయం 7గంటలకు ప్రారంభమైంది. 150ఏ జాతీయ రహదారిపై సాగిన పాదయాత్ర జాజరకల్లు, ≫2

# నవంబరు 12న హిమాచల్ ఎన్నికలు

### డిసెంబరు 8వ తేదీన ఓట్లలెక్కింపు: సిఇసి రాజీవ్‌కుమార్

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** దేశంలోని రెండురాష్ట్రాలకు ఎన్నికల షెడ్యూలు ప్రకటించాల్సిన కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం ఒకే ఒక్కరాష్ట్రానికి ఎన్నికల షెడ్యూలును ప్రకటించింది. హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికలు వచ్చేనెల 12వ తేదీ జరుగుతాయని, డిసెంబరు 8వ తేదీ ఓట్లలెక్కింపు జరుగుతుందని కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్ తెలిపారు. అయితే ఈ రాష్ట్రంతోపాటే 2017లో గుజరాత్ అసెంబ్లీకి కూడా ఎన్నికలు జరిగాయి. రెండు రాష్ట్రాలకు కలిపి ఎన్నికల షెడ్యూలు ప్రకటిస్తారని రాజకీయవర్గాల్లో భారీఎత్తున అంచనాలునెలకొన్నాయి. అయితే కేవలం హిమాచల్‌ప్రదేశ్‌కు ≫2

### విజయవాడలో సిపిఐ 24వ జాతీయ మహాసభలు ప్రారంభం
### మోడీ విధానాలను వ్యతిరేకిస్తే అర్బన్ నక్సలైట్లా?
### భావసారూప్యతగల పార్టీలతో వామపక్షాల కూటమి: సురవరం, నారాయణ


శుక్రవారం విజయవాడలో సిపిఐ జాతీయ సభల ప్రారంభం సందర్భంగా ప్రజలకు అభివాదం చేస్తున్న డి.రాజా, ఏచూరి, నారాయణ, సురవరం తదితరులు

# మోడీ సర్కార్‌కు ఇక చరమగీతం!

### సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా

**విజయవాడ, అక్టోబరు 14, ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాజ్యాంగ వ్యవస్థకు భిన్నంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పాలనా విధానాలు కొనసాగుతున్నాయని భారత కమ్యూనిస్టుపార్టీ(సిపిఐ) జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా ఆరోపించారు. పెట్టుబడిదారులకు, విధ్వంసక శక్తులకు అనుకూలరీతిలో పాలనసాగిస్తున్న మోడీ ప్రభుత్వం గద్దె దిగాల్సిన అవసరం ఉందన్నారు. 2024 ఎన్నికల్లో ఈ పరిణామం తప్పదన్నారు. అప్రజాస్వామిక విధానాలతో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చివేసిన ఘటనలను ప్రజలు తీవ్రంగా పరిగణించాల్సి ఉందన్నారు. ఆర్‌ఎస్ఎస్, హిందుత్వ సంస్థలతో వ్యూహరచనలో, మార్గదర్శనంలో మోడీ అనుసరిస్తున్న విధానాలపై ప్రజల నుంచి గట్టి ప్రతిఘటన ఇచ్చే సమయం దగ్గరపడింది. రాబోయే ఎన్నికలల్లో ఇది జరిగి తీరడం రావడం ఖాయమన్నారు. ఐదురోజులపాటు జరిగే సిపిఐ 24వ జాతీయ మహాసభలు విజయవాడలో శుక్రవారం ప్రారంభమయ్యాయి. నగరం నడిబొడ్డునుంచి భారీ సంఖ్యలో వివిధరాష్ట్రాల నుంచి తరలివచ్చిన పార్టీ కార్యకర్తలు, నాయకులతో కూడిన భారీ ర్యాలీ తొలుత సింగ్‌నగర్‌లో సభాప్రాంగణంవరకు కొనసాగింది. కమ్యూనిస్టులకు ఒకప్పు ≫2

### మావోయిస్టులతో లింక్‌ల కేసులో
# మాజీ ప్రొఫెసర్ సాయిబాబా నిర్దోషి
### మరో ఐదుగురి విడుదలకు బాంబే హైకోర్టు ఆదేశం



**న్యూఢిల్లీ:** మావోయిస్టులతో సంబంధాలున్నాయనే ఆరోపణలతో జీవితఖైదు అనుభవిస్తున్న ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ డాక్టర్ జిఎన్ సాయి బాబాను బాంబే హైకోర్టు నాగ్‌పూర్ ధర్మాసనం నిర్దోషిగా తేల్చింది. ప్రస్తుతం నాగ్‌పూర్ సెంట్రల్ జైలులో శిక్ష అనుభవిస్తున్న ఆయనను తక్షణమే విడుదలచేయాలని అధికారులను ధర్మాసనం ఆదేశించింది. సాయిబాబాతోపాటు మరో ఐదుగురిని కూడా ఈ కేసులో నిర్దోషులుగా తేలుస్తూ న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. వారిలో ఎవరైనా వేరే కేసుల్లో నిందితులుగా లేనిపక్షంలో తక్షణమే వారందరినీ విడుదల చేయాలని కోర్టు ఆదేశించింది.

మావోయిస్టులతో లింకులున్నాయనే ఆరోపణలతో 2014 మే నెలలో సాయిబాబాతోపాటు ఓ జర్నలిస్ట్, జెఎన్‌యుకు చెందిన ఓ విద్యార్థి సహా మొత్తం ఆరుగురిని మహారాష్ట్ర పోలీసులు అరెస్ట్ చేశారు. ఓవైపు ప్రొఫెసర్‌గా పని చేస్తూనే నిషేధిత మావోయిస్ట్ పార్టీకి సహకరిస్తున్నారని సాయిబాబా పైనా, మిగతా నిందితులపైనా పోలీసులు అభియోగాలు ≫2

# కె విశ్వనాథ్‌కు వైఎస్సార్ పురస్కారం

### ● నలుగురు సీనియర్ జర్నలిస్టులు సహా 20 మందికి జీవన సాఫల్యం, 10 మందికి సాఫల్యపురస్కారాలు ● నవంబర్ 1న ప్రదానం


కె.విశ్వనాథ్


అవార్డులను ప్రకటిస్తున్న ఎంపిక కమిటీ కన్వీనర్ బాలసుబ్రమ్మణ్యరెడ్డి

**విజయవాడ, అక్టోబరు 14, ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున వైఎస్ఆర్ లైఫ్‌టైం ఎచీవ్ మెంట్(జీవనసా ఫల్య)అచీవ్ మెంట్ అవార్డులను ప్రకటించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏపీ సమాచార, పౌరసంబంధాలశాఖ కమిషనర్, అవార్డుల ఎంపిక కమిటీ కన్వీనర్ బాలసుబ్రహ్మణ్యరెడ్డి ఆయా రంగాల్లో పురస్కారాలను అందుకుంటున్న వారి వివరాలను తెలిపారు. అవార్డుల ఎంపిక ముఖ్యమంత్రి సిఫార్సు మేరకు నియమించిన అనుభవజ్ఞులతో కూడిన కమిటీఏర్పాటు చేసింది. వివిధ రంగాల్లో విశేష సేవలు చేసిన 30మందికి ఈ అవార్డులను ఇస్తున్నారు. 20మందికి జీవన సాఫల్య అవార్డులను అందజేస్తోంది. వ్యవసాయంలో అయిదుగురికి, సంస్కృతి సంప్రదాయలకు సంబంధించి అయిదుగురికి, మహిళాసాధికారత, రక్షణరంగానికి సంబంధించిమూడు, తెలుగుభాషా ≫2




శుక్రవారం నిడదవోలులో రైతుల మహాపాదయాత్ర


నిడదవోలులో నిరసన తెలుపుతున్న వైఎస్సార్సీపీ శ్రేణులు

# నిడదవోలులో రైతుల పాదయాత్ర జోరు

## మరో పక్క నిరసనల హోరు

**నిడదవోలు (తూర్పు గోదావరి జిల్లా ) అక్టోబరు 14 ప్రభాతవార్త:** అమరావతిని ఏకైక రాజధానిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ అమరావతి రైతుల ఆందోళనలో భాగంగా రైతాంగం అమరావతి నుండి అరసవెల్లి వరకు నిర్వహిస్తున్న పాదయాత్రకు నిడదవోలు పట్టణ, మండలంలో అపూర్వ స్వాగతం లభించగా మరో పక్క పెద్ద సంఖ్యలో నిరసనల హోరుతో మూడు రాజధానులకు మద్దతుగా నిరసన సెగ తగిలింది. శుక్రవారం ఉదయం తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గంలో రెండవ రోజు అమరావతి రైతుల పాదయాత్ర నిడదవోలు మండలం మునిపల్లి నుండి ప్రారంభమైంది. టీడిపి నియోజకవర్గ కన్వీనర్,మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో టీడిపి శ్రేణులు,జెనసేన పార్టీలు, సభ్యులు,రైతులు పాదయాత్రలో పాల్గొని తమ మద్దతు తెలిపారు. గ్రామగ్రామాన రైతులు పూల వర్షం కురిపిస్తూ పాదయాత్రలో పాల్గొన్న వారికి సంఘీభావం తెలిపారు.పాదయాత్ర నిడదవోలు పట్టణం చేరే సరికి అమరావతికి అనుకూలంగా గాను, మూడు రాజధానులకు మద్దతుగాను పెద్ద ఎత్తున రైతు సంఘాలు,వివిధ సంఘాల పేరుతో అనుకూల, వ్యతిరేక వర్గాలు పోటాపోటీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.నిడదవోలు పట్టణంలోని ఓవర్ బ్రిడ్జి వద్దకు పాదయాత్ర చేరగానే మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు,పలు సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో రోడ్డుకు ఇరువైపులా నల్లబెలూన్లతో, నల్ల బ్యాడ్జిలు, నల్లషర్టులు ధరించి వికేంద్రీకరణకు మద్దతుగా మూడు రాజధానులు ఏర్పాటు చేయాలని కోరుతూ ప్లకార్డులు ధరించి నినాదాలు చేశారు. ఆ సమయంలో పెద్ద ఎత్తున ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. పోలీసులు భారీ ఎత్తున బందోబస్తు ఏర్పాటుచేసి ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. కొన్ని సందర్భాలలో ప్రదర్శనగా వెళుతున్న పాదయాత్ర రైతాంగానికి, నిరసనకారులకు మధ్య వాగ్వివాదం చోటు చేసుకున్నదని,మూడు రాజధానులకు మద్దతు ఇవ్వాలంటూ నిరసనకారులు కోరడం, మరో పక్క ఏకైక రాజధానిగా అమరావతిని కొన సాగించేందుకు మద్దతు ఇవ్వాలంటూ చేతులు జోడించి రైతులు కోరడం చూపరులను ఆకర్షించింది. మరో వైపు న్యాయవాదులు, పలు సంఘాలు అమరావతి రైతులకు తమ మద్దతు ప్రకటిస్తూ నినాదాలు చేశారు. నిరసనల హోరు మధ్య పాదయాత్ర గణేష్ చౌక్ పంగిడి రోడ్డు నుండి కొవ్వూరు నియోజకవర్గంలోకి ప్రవేశించడంతో నిడదవోలు పట్టణ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# కె విశ్వనాథ్‌కు వైఎస్సార్ పురస్కారం

>> రంగానికి సంబంధించి ముగ్గురికి, విద్యారంగానికి సంబంధించి నలుగురికి, మీడియా రంగం నుంచి నలుగురికి, వైద్యరంగానికి సంబంధించి ఐయిదుగురికి,పారిశ్రామికరంగంలో ఒక్కరి అవార్డు లను అందిస్తున్నారు. సీఎం జగన్మోహనరెడ్డి ఈ అవార్డులను గత ఏడాది నుంచి మన గ్రామం. వ్యవసాయం, కళలు, సాహిత్యం. సంస్కృతి- సంప్రదాయాలు, సమాజ సంక్షేమం, అభివృద్ధి వంటి రంగాల్లో నిష్ణాతులకు ఈ అవార్డులను ఎంపిక చేసారు. వ్యవసాయం రంగం,మన గ్రామం విభాగంలో అచీవ్ మెంటు అవార్డులు ఆదివాసీ కేష్యునట్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీకి చెందిన ఏలూరు జిల్లా బుట్టాయి గూడెం వాసి సోడెం ముక్కయ్యకు, అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన కుశలవ కోకోనట్ ఫార్మర్ ప్రొడ్యుసర్ కంపెనీకి చెందిన ఎ.గోపాలకృష్ణ, నీలేరు మండలం తలుపుల గ్రామానికి చెందిన అన్నమయ్య మ్యాంగో ఎయిడెడ్ సహకార లిమిటెడ్‌కు చెందిన జయబ్బ నాయుడు,అనకాపల్లి జిల్లా సబ్బవరం గ్రామాని చందిన అమృతఫల ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీకి చందిన కెవిఎన్ మౌక్తికకు, చిత్తూరు .జిల్లా కట్టమంచి బాలకృష్ణారెడ్డికి లభించాయి,కళలు,సాంస్కృతిక విభాగంలో కళా తపస్వి కె.విశ్వనాథ్, నటుడు ఆర్,నారాయణమూర్తికి జీవితకాల పురస్కారాలను ప్రకటించారు.రంగస్ధల కళాకారుడు నాయుడు గోపికి కలంకారీ నిపుణుడు పిచుక శ్రీనివాస్.ఉదయగిరి ఉడెన్ కట్లరీ తయారీ దారీలో ప్రసిద్ధి చెందిన షేక్‌గౌసియా బేగంకు అచివ్‌మెంటు అవార్డులను ప్రకటించారు.సాహిత్యంసేవలో విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ఎమెస్కో ప్రచురణలయానికి,రచయిత శాంతి నారాయణకి జీవిత కాల సాఫల్య పురస్కారాలు లభించాయి.మహిళా సాధికారత- రక్షణ విభాగంలో ఉయ్యూరుకు చెందిన ప్రజ్వల ఫౌండేషన్ సునీత కృష్ణన్‌కు జీవిత కాల పురస్కారం లభించింది, దిశ- పోలీసింగ్‌లో రవాడ జయంతి,ఎస్‌వీవీ లక్ష్మీనారాయణ,రాయుడు సుబ్రహ్మణ్యం,హజ్రత్తయ్య,వి.శ్రీనివాసులకు ఉమ్మడిగా అచీవ్‌మెంట్ అవార్డు లభించింది. విద్యారంగంలో మదనపల్లి రిషివ్యాలీ విద్యాసంస్థకు,కావలి జవహార్ భారతి విద్యాసంస్థకు జీవన సాఫ్యల పురస్కారాలు లభించాయి,వ్యక్తిత్వ వికాసం,ఆలోచనా విధానంలో బివి పట్టాభిరామ్‌కు జీవన సాఫల్య పురస్కారం లభించింది.ట్యాంకింగ్ రంగంలో నంద్యాలకు చెందిన దస్తగిరి రెడ్డికి అచివ్‌మెంట్ అవార్డు లభించింది.మీడియారంగంలో సీనియర్ పాత్రికేయులు బండారు శ్రీనివాసరావు, సతీష్‌చందర్, మంగు రాజగోపాల్, ఎంఈవీ ప్రసాదరెడ్డికి జీవనసాఫల్య పురస్కారాలు లభించాయి, వైద్యరంగంలో ఎఐజీకి చెందిన డాక్టర్ బి.నాగేశ్వరరెడ్డికి, భారత్‌బయోటెక్‌కు చెందిన డాక్టర్ కృష్ణా ఎల్లా,సుచిత్ర ఎల్లాలకు,శాంతా బయోటిక్‌కు చెందిన డాక్టర్ వర ప్రసాద్‌రెడ్డికి,.అపోలో ఆస్పత్రుల వ్యవస్ధాపకుడు ప్రతాప్,సి,రెడ్డి, ఎల్‌విప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూటకు చెందిన గుళ్ళపల్లి నాగేశ్వరరావుకు జీవన సాఫ్యల పురస్కారాలు లభించాయి.లభించిన సమాచారాన్ని అనుసరించి జీవన సాఫ్యలతా అవార్డు గ్రహీతలకు జ్ఞాపికతో పాటుగా రూ.10లక్షలు, అచివ్‌మెంట్ అవార్డు గ్రహీతలకు రూ.అయిదు లక్షల నగదు అందజేస్తారు.

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:14/10/22

DAY - SINGAM SERIES Dr No:156
1st Prize Rs.100000/- 225976
2nd Prize Rs.7000/- 68540
3rd Prize Rs.3500/-
06984 20049 28445 29003 46557
53166 57798 58837 72383 86016
4th Prize Rs.200/-
0413 2458 3615 5862 5927 6739 7396
7954 8916 9660
5th Prize Rs.100/-
0241 0676 1762 1983 2835 3503 3600
5761 7203 7438
6th Prize Rs.50/-
0027 1546 2724 4223 5715 7415 9430
0189 1601 2730 4478 5959 7673 9463
0223 1683 2987 4559 6061 7702 9502
0346 1712 3153 4629 6183 7738 9603
0349 1932 3156 4704 6245 7802 9712
0617 1938 3198 4747 6477 7922 9718
0670 1945 3211 4812 6485 8109 9782
0756 2104 3282 4861 6569 8192 9842
0875 2170 3378 4921 6646 8273 9938
0909 2197 3422 4975 6923 8576 9945
1034 2277 3686 5276 7250 8649
1181 2399 3778 5386 7266 8655
1196 2481 4032 5397 7299 8994
1289 2626 4188 5667 7352 9137
1524 2651 4210 5704 7385 9360

DAY - KUIL SERIES Dr No:156
1st Prize Rs.100000/- 132724
2nd Prize Rs.7000/- 03560
3rd Prize Rs.3500/-
01238 06167 15425 20834 25172
25510 44802 56436 58702 59505
4th Prize Rs.200/-
0004 2924 3781 3947 4492 4865 6367
6533 9255 9437
5th Prize Rs.100/-
0929 1537 5331 5710 7906 8266 8473
8513 9144 9662
6th Prize Rs.50/-
0028 1451 3031 4358 5246 7262 9539
0031 1628 3053 4363 5281 7388 9566
0064 1632 3056 4406 5359 7452 9624
0141 1656 3191 4408 5640 7586 9631
0266 1749 3226 4448 5681 7692 9650
0322 1820 3343 4503 6102 7827 9843
0592 2014 3362 4648 6232 7891 9856
0635 2022 3433 4721 6312 8022 9911
0877 2066 3503 4737 6376 8042 9936
0885 2108 3514 4758 6399 8094 9949
0928 2174 3694 4785 6530 8177
1060 2440 3845 4889 6568 8195
1263 2494 3848 4958 6848 8536
1431 2973 3949 4990 6869 8566
1436 3022 3974 5007 7066 8574

### ROSA DEER GOLD FRIDAY
DrawDate on:14/10/22

DAY - ROSA SERIES Dr No:156
1st Prize Rs.100000/- 439109
2nd Prize Rs.7000/- 47788
3rd Prize Rs.3500/-
08445 14608 28709 35518 39207
42086 76262 84667 88870 97973
4th Prize Rs.200/-
0896 1063 2046 4003 4877 5917 6887
7990 8791 9486
5th Prize Rs.100/-
1363 2224 3135 3518 4886 5690 6477
7563 9775 9938
6th Prize Rs.50/-
0015 1891 3187 4767 6145 7719 9143
0438 1915 3303 4851 6190 7758 9220
0595 1993 3549 4887 6329 7807 9231
0663 2042 3576 5278 6616 7965 9278
0693 2049 3753 5295 6649 7975 9285
0729 2064 3851 5339 6711 8116 9331
0905 2096 3883 5340 6784 8137 9598
0958 2154 3989 5369 6885 8163 9807
1012 2349 4122 5775 6902 8280 9979
1048 2427 4127 5841 6996 8444 9988
1111 2559 4138 5919 7084 8461
1630 2730 4222 6044 7111 8720
1704 2902 4234 6079 7422 8747
1810 2965 4628 6128 7439 8851
1875 3183 4724 6132 7669 8885

DAY - DEER SERIES Dr No:156
1st Prize Rs.100000/- 549938
2nd Prize Rs.7000/- 53481
3rd Prize Rs.3500/-
20713 25938 28366 33229 42240
49382 56067 67941 87562 96722
4th Prize Rs.200/-
0442 0868 1308 2961 3226 3377 3671
5852 6997 9703
5th Prize Rs.100/-
0006 0209 0454 2601 3881 5198 6192
6674 7661 8126
6th Prize Rs.50/-
0090 1269 2952 4550 6354 7660 9037
0467 1389 3004 4700 6389 7747 9047
0473 1422 3024 4759 6413 7838 9254
0592 1555 3079 5066 6456 7982 9369
0673 1693 3156 5127 6465 8279 9413
0725 1734 3326 5425 6555 8312 9513
0727 1891 3429 5653 6642 8445 9707
0741 2049 3483 5810 6689 8452 9841
0957 2098 3872 5838 6974 8502 9864
0961 2154 4072 5850 7072 8508 9951
1021 2207 4313 5993 7078 8509
1116 2214 4338 6160 7159 8595
1175 2270 4435 6280 7253 8618
1195 2357 4479 6329 7439 8803
1230 2360 4489 6334 7503 8873

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:14/10/22

DAY - THANGAM SERIES Dr No:156
1st Prize Rs.100000/- 878453
2nd Prize Rs.7000/- 97631
3rd Prize Rs.3500/-
04603 13500 20057 23070 23790
24902 43549 44035 78193 81480
4th Prize Rs.200/-
0859 1630 2409 3044 5025 6066 6798
7164 7690 9915
5th Prize Rs.100/-
0672 0809 1886 2470 2756 6475 7319
7376 7423 9357
6th Prize Rs.50/-
0087 1433 2697 4361 6304 7288 9029
0102 1436 2718 4629 6381 7333 9179
0192 1540 2768 4639 6609 7621 9200
0261 1591 2781 4650 6616 7718 9344
0293 1702 2814 4694 6642 7793 9442
0319 1748 2928 4698 6654 7828 9529
0419 1750 3073 4756 6702 7868 9794
0511 1800 3110 4866 6731 8083 9906
0660 1802 3222 5658 6858 8264 9920
0738 1865 3342 5702 6928 8613 9973
0827 2049 3406 5712 6948 8695
0869 2087 3652 5783 7049 8696
1006 2118 3938 5799 7081 8742
1084 2189 4007 5810 7196 8966
1297 2684 4275 6018 7204 9023

DAY - VAIRAM SERIES Dr No:15
1st Prize Rs.50000/- 974957
2nd Prize Rs.7000/- 27877
3rd Prize Rs.3500/-
41120 41292 45500 51481 59008
66521 68746 80237 86813 94218
4th Prize Rs.200/-
0101 0334 3188 5839 6723 6969 7671
8190 8374 9407
5th Prize Rs.100/-
0760 3587 3653 4064 4076 5268 5935
7153 8208 9543
6th Prize Rs.50/-
0078 2454 3818 5531 6642 7732 9170
0244 2479 3935 5538 6903 7776 9404
0536 2643 3957 5641 6954 7913 9500
0945 2657 4038 5800 7068 8046 9505
0988 2672 4189 5853 7089 8133 9549
1149 2674 4379 6013 7156 8293 9597
1249 2834 4411 6107 7289 8377 9673
1253 2963 4654 6175 7305 8563 9735
1260 2984 4702 6250 7353 8624 9895
1378 3049 4749 6252 7401 8749 9973
1408 3112 4789 6364 7470 8841
1547 3263 4891 6369 7568 8900
1985 3287 5061 6402 7679 8945
2181 3426 5437 6560 7723 9086
2368 3478 5527 6592 7728 9104

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:14/10/22

DAY - NALLANERAM SERIES Dr No:156
1st Prize Rs.50000/- 936688
2nd Prize Rs.7000/- 07885
3rd Prize Rs.3500/-
06914 09295 17880 18930 58537
63821 68086 73700 74134 81588
4th Prize Rs.200/-
3815 4069 6162 7192 8055 8713 8717
9844 9872 9957
5th Prize Rs.100/-
0091 1664 2138 2186 2529 4126 4388
4852 8201 9386
6th Prize Rs.50/-
0002 1708 3691 5415 7516 8572 9405
0154 1798 3805 5457 7561 8574 9456
0250 1871 3845 5761 7593 8614 9494
0361 1928 3974 6009 7595 8676 9547
0473 2095 4000 6129 7778 8812 9642
0629 2252 4169 6352 7796 8838 9700
0726 2516 4211 6516 7864 8896 9758
0923 2528 4255 6632 7898 8949 9836
0926 2664 4382 6926 8040 8988 9927
1205 2666 4527 6946 8054 8990 9931
1246 2753 4669 6952 8078 9120
1363 2896 5032 6983 8349 9211
1484 2901 5048 7120 8423 9273
1556 2985 5218 7319 8455 9316
1667 3390 5240 7502 8565 9334

DAY - MANI SERIES Dr No:15
1st Prize Rs.50000/- 132119
2nd Prize Rs.7000/- 78749
3rd Prize Rs.3500/-
12770 19802 27392 39699 56443
87813 92645 94744 95772 97753
4th Prize Rs.200/-
0280 0687 0931 3928 5895 6133 6373
7262 8249 8515
5th Prize Rs.100/-
1441 1594 3879 5229 6648 7057 7544
7715 8570 8658
6th Prize Rs.50/-
0019 2076 3242 4790 6697 7844 9034
0083 2138 3304 4946 6743 8037 9078
0267 2197 3354 5217 6833 8252 9175
0321 2495 3376 5406 6916 8276 9225
0467 2660 3466 5457 7012 8279 9450
0660 2676 3530 5504 7034 8343 9540
0677 2677 3604 5681 7038 8344 9548
0729 2724 3623 5971 7065 8421 9648
0791 2755 3697 6046 7075 8629 9882
0883 2783 3729 6051 7125 8649 9919
1284 2831 3770 6118 7233 8677
1789 2931 3844 6276 7376 8761
1801 3036 4518 6418 7488 8801
1906 3119 4665 6566 7530 8807
2015 3143 4769 6676 7772 8962

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:14/10/22

DAY - KUMARAN SERIES Dr No:156
1st Prize Rs.50000/- 425227
2nd Prize Rs.7000/- 37332
3rd Prize Rs.3500/-
17325 22993 39713 49731 66059
76709 77444 89744 96777 97580
4th Prize Rs.200/-
1122 1480 1688 2750 2858 4140 7387
8095 8315 9859
5th Prize Rs.100/-
0357 0586 2111 3229 4398 5082 5790
6995 9108 9614
6th Prize Rs.50/-
0015 1251 2312 3965 5474 7732 9153
0065 1256 2323 4044 5553 7739 9450
0092 1397 2440 4174 5631 7753 9478
0131 1409 2930 4222 5747 7775 9503
0414 1455 2934 4269 5776 7827 9520
0470 1566 3078 4326 5876 8261 9531
0494 1676 3183 4338 6056 8283 9598
0558 1785 3419 4362 6366 8312 9772
0802 1845 3478 4403 6615 8400 9908
0831 1947 3652 4642 6786 8667 9960
0930 1981 3654 4745 6825 8828
0962 2030 3688 4767 6943 8905
1017 2093 3722 4976 7100 8996
1040 2194 3759 5131 7293 9071
1249 2257 3919 5433 7408 9086

DAY - VISHNU SERIES Dr No:156
1st Prize Rs.50000/- 837106
2nd Prize Rs.7000/- 47707
3rd Prize Rs.3500/-
06661 07528 14574 14765 14782
28333 31375 34437 36934 92644
4th Prize Rs.200/-
0647 1089 1422 1523 2258 4870 5577
6704 7103 8244
5th Prize Rs.100/-
2563 3246 4060 4512 4916 5618 8214
8423 8594 8883
6th Prize Rs.50/-
0106 1946 3827 5403 6299 7668 9013
0184 2038 4100 5465 6368 7679 9120
0252 2054 4171 5531 6457 7748 9295
0561 2350 4448 5596 6875 7787 9350
0580 2361 4457 5606 6970 7848 9411
0609 2429 4466 5645 7033 7927 9491
0691 2531 4489 5779 7240 7928 9504
0726 2654 4492 5794 7280 8052 9562
0934 2674 4707 5816 7326 8192 9825
1114 2698 4873 5947 7456 8324 9890
1209 2736 4914 5997 7546 8497
1231 2999 5050 6092 7548 8590
1843 3423 5122 6095 7570 8602
1917 3654 5141 6115 7649 8684
1922 3819 5303 6179 7650 8995

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:14/10/22

SWARNALAXMI SERIES Dr No:156
1st Prize Rs.50000/- 276236
2nd Prize Rs.7000/- 76779
3rd Prize Rs.3500/-
19649 21828 32341 32841 43234
54534 65611 76440 87427 98541
4th Prize Rs.200/-
0335 0519 1324 1539 3972 4901 5983
6045 9199 9552
5th Prize Rs.100/-
0862 2102 2941 3002 4162 4878 5025
7648 8426 9482
6th Prize Rs.50/-
0020 1390 2547 3749 6344 7973 9373
0067 1446 2715 3852 6405 8078 9382
0133 1754 2739 4314 6406 8117 9511
0181 1759 2792 4327 6491 8185 9563
0212 1841 2805 4528 6609 8216 9767
0277 2174 3099 4584 6692 8283 9863
0390 2257 3220 4812 6904 8297 9914
0460 2314 3365 5260 7129 8358 9978
0501 2319 3439 5477 7145 8728 9983
0543 2335 3448 5588 7234 9221 9999
0563 2344 3605 5769 7346 9229
0770 2433 3693 5789 7347 9272
1030 2472 3701 5819 7515 9285
1252 2494 3722 6294 7582 9320
1278 2503 3739 6328 7970 9351

DAY - LION SERIES Dr No:15
1st Prize Rs.50000/- 929602
2nd Prize Rs.7000/- 18648
3rd Prize Rs.3500/-
18365 29184 31381 42770 53709
64903 75687 86224 86576 97637
4th Prize Rs.200/-
0145 0258 0748 1346 1433 1456 3864
5804 8170 8705
5th Prize Rs.100/-
0597 1004 1141 3941 3975 4262 4569
6319 7487 9998
6th Prize Rs.50/-
0333 1228 2694 4122 6263 7920 8915
0337 1383 2725 4184 6522 7965 8965
0565 1526 2785 4439 6560 8130 9024
0649 1562 2847 4579 6625 8186 9254
0713 1739 2899 4729 7025 8282 9495
0742 1747 3117 4947 7175 8287 9504
0791 1880 3217 4959 7202 8288 9507
0876 1887 3266 4995 7242 8296 9628
0931 2056 3317 5150 7382 8342 9804
1025 2108 3320 5322 7408 8343 9854
1044 2225 3331 5488 7423 8515
1087 2339 3420 5761 7424 8626
1108 2421 3737 5950 7549 8710
1112 2438 3827 6150 7634 8733
1195 2450 3859 6232 7892 8867

# 'అనంత'లో రాహుల్

>> మడేసహళ్లి, లక్ష్మిపురం మీదుగా అనంతపురం జిల్లా హిరేహాల్‌లో ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించింది. సుమారు ఏడు కిలోమీటర్లు నడిచి వచ్చిన రాహుల్ గాంధీ హిరేహాళ్ వద్ద ఏర్పాటు చేసిన బసలో కొద్ది సేపు విశ్రాంతి తీసుకున్నారు. ఆంధ్ర, కర్ణాటక సరిహద్దులో పార్టీ అధినాయకుడికి కాంగ్రెస్‌శ్రేణులు ఘనస్వాగతం పలికారు. పిసిసి అధ్యక్షులు సాకే శైలజానాథ్, మాజీ మంత్రి రఘువీరారెడ్డి, కాంగ్రెస్ అగ్రనేతలు కనుమూరి బాపిరాజు, తులసిరెడ్డి వంటి సీనియర్లు రాహుల్‌కి ఎదురు వెళ్లి స్వాగతం పలికారు. అనంతరం జాతీయ రహదారి పక్కన బస చేసిన రాహుల్ గాంధీ పార్టీ నాయకులతో రాష్ట్ర రాజకీయాలు, జాతీయ అంశాలపై చర్చించినట్లు ఆ పార్టీనేతలు చెబుతున్నారు. ఆంధ్రలో పార్టీ పరిస్ధితి గురించి ప్రత్యేకంగా అనుసరించాల్సిన తీరుపై దిశ నిర్దేశం చేసినట్లు తెలిసింది, కాంగ్రెస్ సీనియర్ నేతలు జయరాం రమేష్, జెడి శీలం, డికె శివకుమార్ సహా కాంగ్రెస్ సీనియర్ నేతలు రాహుల్‌గాంధీ సమావేశంలో పాల్గొన్నారు. తిరిగి శుక్రవారం సాయంత్రం 4:30 గంటలకు తన పాదయాత్రను ప్రారంభించారు.డి.హిరేహాళ్ నుంచిప్రారంభమైనయాత్ర ఓబులాపురం గ్రామం, ఓబులాపురం చెక్ పోస్టుమీదుగా బళ్లారికి చేరుకుంది.పాదయాత్రకు ఆంధ్రప్రదేశ్ కర్ణాటక నుంచి ముఖ్యనేతలు,కార్యకర్తలు తరలివెళ్లారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పోలీసులు అంక్షలతో అధినేతను కలసుకోలేకపోవడంతో కొందరు నిరాశకు గురయ్యారు. జడ్‌ప్లస్ కేటగిరి భద్రతకలిగిన వివిఐపి కావడంతో పోలీసులు పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు. అనంతపురం ఎస్పీ ఫక్కీరప్ప కాగినెల్లి స్వయంగాయాత్ర భద్రతను పర్యవేక్షించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఇద్దరు అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారులు, నలుగురు డిఎస్పీలు, సుమారు 600 మంది పోలీసుబందోబస్తులో పాల్గొన్నారు. కాగా భారత్‌జోడో యాత్ర అధికారికంగా ఆంధ్ర ప్రదేశ్ లోకి ఈనెల 17న ప్రవేశించనుంది. కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోకి పాదయాత్ర ప్రవేశించిన అనంతరం ఐదు రోజులపాటు ఆంధ్ర ప్రదేశ్‌లో భారత్ జోడో యాత్ర సాగనుంది. ఆలూరు నుంచి ఆధోని, ఎమ్మిగనూరు, మంత్రాలయం మీదుగా తిరిగి కర్ణాటకలో రాయచూరుకు పాదయాత్ర వెళ్ల నుంది. ఆంధ్ర ప్రదేశ్‌లో అధికారికంగా కొనసాగే పాదయాత్రలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొంటారని అధినేత రాహుల్ గాంధీ పాదయాత్రతో పార్టీకి తిరిగి వైభవం వస్తుందని పార్టీ నేతలు ఆశిస్తున్నారు.


మహాసభలు ప్రారంభం సందర్భంగా విజయవాడ నగరంలో సీపీఐ నిర్వహించిన భారీ ప్రదర్శన

# మోడీ సర్కార్‌కు ఇక చరమగీతం!

>> టికెంచుకోటగా ఉన్న విజయవాడ సుదీర్ఘకాలం తరువాత సిపిఐజెండాలతోను, బ్యానర్లు,ప్లకార్డులతో కూడిన ఈ ర్యాలీతో ముందుకు సాగుతుంటే నగరం ఎరుపెక్కి నట్లు కన్పించింది. ప్రజానాట్యమండలి కార్యకర్తలు ఈ ర్యాలీ నడుమఉద్యమ గీతాలు పాడుతూ ముందుకు సాగారు.పలు చోట్ల ప్రజానాట్య మండలి కళాకారులు సామాజికాంశాలను వివరించే తక్కువ సమయపు ప్రదర్శనలు చేసారు.సభా వేదిక సమీపంలో పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం వేదికపై పార్టీకి చెందిన నాయకులు ఆసీనులయ్యారు.అమరవీరులకు జోహార్లు సమర్పించారు.వేదికను అలంకరించిన సీపీఐ జాతీయ కార్యదర్శులు సురవరం ప్రతాప్‌రెడ్డి,డాక్టర్ కె.నారాయణ,ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి,సభకు సంఘీభావంగా వచ్చిన వామపక్ష నాయకులు దేశ సమగ్ర,భద్రత, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు సంఘటితంగా ఉంటామని ప్రతిన చేస్తూ చేయి,చేయి కలిపి సభికులకు అభివాదం చేసారు.సభలో సీపీఐ ప్రధాన కార్య దర్శి డి,రాజా ప్రసంగిస్తూ ప్రధాన నరేంద్రమోడీ రైతాంగ వ్యతిరేక చర్యలతోను,పేదల అణిచివేత విధానాలతో వ్యవహరిస్తున్నారన్నారు. దేశంలోని లాభదాయకమైన ప్రతి వ్యవస్థను ప్రైవేటీకరణ చేసేందుకు కుట్రలు సాగిస్తున్నారు.ఈ విధానాలకు వ్యతిరేకంగా భావసారూప్యం కలిగిన రాజకీయ పార్టీలు, వామపక్ష ప్రజాతంత్ర పార్టీలతో కలిసి ఐక్యంగా పోరాడతామన్నారు. బిజెపిని గద్దెదించడంలో ప్రాంతీయ పార్టీలు ప్రధాన భూమిక పోషించాలన్నారు. దేశ రాజకీయాలను మార్చడం,బిజెపికి ప్రత్యామ్నాయం చూపడమే ప్రధాన ఆజెండాగా మహా సభలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. మోడీ దేశాన్ని విచ్ఛిన్నం చేస్తూ, బహుళజాతి కంపెనీలకు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను గమనించి బలియమైన ప్రాంతీయపార్టీలు ఎందుకు బిజెపి చేతిలో కీలు బొమ్మలుగా మారాయో ఆలోచించుకోవాలన్నారు. అన్ని ప్రాంతీయ పార్టీలు ఏ'తాటిపైకి వచ్చి బిజెపిని గద్దెదించడంలో భాగస్వాములు కావాలన్నారు. కొత్తగా పార్టీలు పెట్టుకునే హక్కు అందరికి ఉందని, భారతీయ రాష్ట్రసమితి పార్టీ విధివిధానాలను పరిశీలిస్తున్నామని ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు. సిపిఐ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకరరెడ్డి మాట్లాడుతూ లౌకికవాద, ప్రజా తంత్ర విధానాలకు అనుకూల రీతిలో స్దిరమైన వైఖరితో పోరు సాగిస్తున్న పార్టీ సీపిఐ అన్నారు. వామపక్షాలు ఎన్నడు పెట్టుబడిదారి,బహుళజాతి సంస్ధలకు అనుకూలరీతిలో వ్యవహరించలేదన్నారు. సీపిఐ మరో జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ మాట్లాడుతూ మోడీద్వారానే రాజ్యాంగాన్ని ప్రమాదం పొంచి ఉంన్నారు.దేశంలో ఆర్‌ఎస్‌ఎస్ భావాలను అమలు చేయాలనే కుట్ర జరుగుతుందన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా పనిచేసేవారందరితో చర్చలు జరుపుతున్నామన్నారు. వాళ్ళతోనే సహవాసం చేస్తామన్నారు. భూదందాలు.మైన్స్,లిక్కర్, మాఫియాలను పెంచి పోషిస్తున్న ప్రభుత్వాలపై పోరాటం చేస్తామన్నారు.బిజెపికి వ్యతిరేకంగా విజయవాడ వేదికగా కూటమి ఏర్పాటు చేస్తామన్నారు.ఈ సభల్లో ప్రజానాట్యమండలి కళాకారుల ప్రదర్శనలు ఆలోచింపచేసాయి. అన్ని రాష్ట్రాల నుంచి, వివిధ దేశాలను ఈసభలకు ప్రతినిధులు హాజరయ్యారు,అయితే వర్షకారణంగాను,విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ సమస్యతో సీపీఐ తొలిరోజు బహిరంగ సభను అర్ధాంతరంగానే నిలిపివేసారు.

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 62.90 కోట్లు
మరణాలు-65.58 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 2675
మరణాలు - 7

**తెలంగాణలో**
తాజా కేసులు- 87
మృతులు -0

# నవంబరు 12న హిమాచల్ ఎన్నికలు

>> మాత్రమే ఎన్నికల షెడ్యూలు ప్రకటించి ప్రధానిమోడీ, హోంమంత్రి అమిత్‌షాల స్వరాష్ట్రం అయిన గుజరాత్‌లో ఎన్నికల షెడ్యూలును ప్రకటించకపోవడంపై విపక్షాలనుంచి విమర్శలు వెల్లువెత్తాయి. ఇదిలా ఉంటే రాజీవ్‌కుమార్ మాత్రం రెండు రాష్ట్రాల అసెంబ్లీల కాలపరిమితి ముగింపు తేదీలు వేరు వేరుగా ఉన్నందువల్లనే గుజరాత్‌పై నిర్ణయం తీసుకోలేదని ప్రకటించారు. హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీలో 68స్థానాలు ఉంటే 35స్థానాలతో ఉన్న పార్టీ మెజార్టీ సాధించినట్లే. ఈ అసెంబ్లీ కాలపరిమితి జనవరి 8వ తేదీతో ముగుస్తుంది. ఇక గుజరాత్ అసెంబ్లీ కాలపరమితి వాస్తవానికి ఫిబ్రవరి 18వ తేదీ వరకూ గడువు ఉంది. ఈ కాలపరిమితి ఆరేళ్లలోపు ఉంటే రెండింటికీ కలిపి ఎన్నికలు నిర్వహిస్తారు. లేనిపక్షంలో ఒక్క రాష్ట్రానికి మాత్రమే ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుందని ఎన్నికల కమిషనర్ తెలిపారు. ఈ రెండురాష్ట్రాల అసెంబ్లీ కాలపరిమితి ముగింపుమధ్య 40 రోజుల వ్యవధి ఉంది. అందువల్లనే కేవలం హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీకి మాత్రమే షెడ్యూలు విడుదల చేసారు. కనీసం 30 రోజుల గ్యాప్ ఉంటే ఎలాంటి ప్రభావం ఉండదని కుమార్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘన జరిగిందన్న విమర్శలను ఆయన కొట్టివేసారు. మంచు కురిసే కాలం వచ్చేలోపే ఎన్నికలు నిర్వహించాలని అందువల్లనే హిమాచల్‌ప్రదేశ్ ఎన్నికలకు వాతావరణం కూడా లింక్ అయి ఉందన్నారు. రెండురాష్ట్రాలకు ఎన్నికలు నిర్వహణ అనేది వేరువేరుగా నిర్వహించడం అనేది రెండోసారి అని తెలుస్తోంది. గతంలో 2017లో ఎన్నికల సంఘం రెండింటికీ విభిజించడంపట్ల విమర్శలు ఎదుర్కొంది. స్వరాష్ట్రం అయిన గుజరాత్‌కు ప్రధానిమోడీ వరాలు కురిపించేందుకు వెసులుబాటు కల్పించారని ఎన్నికల సంఘంపై విమర్శలు వెల్లువెత్తాయి. అయినాకూడా ముఖ్య ఎన్నికల కమిషనర్ ఎకెజోతి జాప్యం సమర్ధించుకున్నారు. వరదలు, వర్షాలు, ప్రకృతివైపరీత్యాలకారణంగా రాష్ట్రం ఎక్కువరోజులు ఎన్నికల నియమావళి పరిధిలో ఉంచలేమి అందువల్లనే ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈసారి అయితే నియమావళి తేదీల్లో భారీ తేడా కనిపిస్తోంది. అందువల్లనే ఒక్కరాష్ట్రానికి మాత్రమే ఎన్నికలు నిర్వహించేందుకు సంఘం ముందుకువచ్చింది. అలాగే ప్రభుత్వాలు కూడా 70రోజులకుముందు ప్రభుత్వపరంగా హామీలు గుప్పించేందుకు వీలుకలుగుతోంది. హిమాచల్‌ప్రదేశ్‌లో నెలరోజులపాటు పోలింగ్, ఓట్లలెక్కింపుమధ్య వ్యవధి ఉండటంపైనా విమర్శలు వచ్చాయి. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలపై ప్రభావం పడకుండా ఉండేందుకే ఈ వ్యవధిని పెంచినట్లు విపక్షాలుపేర్కొంటున్నాయి. హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇప్పటివరకూ బిజెపి 44 స్థానాలు గెలిచింది. కాంగ్రెస్ పార్టీ 21, స్వతంత్రులు ఇద్దరు, సిపిఎం ఒకస్థానం గెలుచుకుంది. బిజెపికి 48.79 శాతం ఓట్లు లభించాయి. కాంగ్రెస్ పార్టీ 41.68 శాతం స్వతంత్రులు 6.34శాతంగా ఉన్నాయి. ఈసారి అరవింద్‌కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీపార్టీ విజృంభిస్తోంది. అందువల్ల ఈసారి హిమలయాల రాష్ట్రంలో ముక్కోణపు పోటీ తప్పదన్న భావన ఎదురవుతోంది. హిమాచల్ ప్రదేశ్ పంజాబ్‌కు సరిహద్దుల్లోనే ఉంది. 55లక్షలమంది అర్హతకలిగిన ఓటర్లు ఉన్నారు. 1.86 లక్షలమంది మొదటిసారి ఓటర్లుగా నమోదయినవారున్నారు. 1.22 లక్షలమంది 80ఏళ్లకుపైబడినవారుంటే 100 ఏళ్లకుపైబడిన వారు 1100మందికిపైగా ఉన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ఈనెల 18వ తేదీ విడుదలవుతుంది. నామినేషన్లకు చివరితేదీ ఈనెల 25కాగాపరిశీలన 27వ తేదీ చేస్తారు. నామినేషన్ల ఉపసంహరణకు చివరితేదీ ఈనెల 29 కాగా పోలింగ్‌జరిగే తేదీ వచ్చేనెల 12వ తేదీకాగా ఓట్లలెక్కింపు డిసెంబరు 8వ తేదీ జరుగుతుందని ఎన్నికల సంఘం ప్రకటించింది. హిమాచల్ ఓటర్లకోసం నోయువర్ కాండిడేట్ యాప్‌ను వెలుగులోకి తెచ్చారు. ఈ యాప్‌లో అభ్యర్థుల ఆస్థులు, అప్పులు, క్రిమినల్ రికార్డులు, ఆతడు, లేదా ఆమెకు సంబంధించిన పూర్తి సమాచారం ఓటర్లు తెలుసుకోవచ్చని సిఇసి రాజీవ్‌కుమార్ తెలిపారు. 80ఏళ్లుపైబడినవారికి వికలాంగులు, కొవిడ్‌రోగులకు పోస్టల్ బ్యాలెట్లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. మొత్తం ఎన్నికల ప్రక్రియను విడియో చిత్రీకరణచేస్తామని రాజీవ్ కుమార్ తెలిపారు.మహిళా పోలింగ్‌కేంద్రాల్లో కేవలం మహిళలే ఉంటారని, భద్రతా సిబ్బందికూడా మహిళలేఉంటారని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో పూర్తిగా మహిళలతోనే నిర్వహించే పోలింగ్‌కేంద్రం ఒక్కొక్కటి ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. ఓటింగ్ తక్కువగా ఉన్న పోలింగ్‌కేంద్రాలను తాముగుర్తించామని ఓటర్లనుచైతన్యపరిచి పోలింగ్‌కేంద్రాలకువచ్చేవిధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

# మాజీ ప్రొఫెసర్ సాయిబాబా నిర్దోషి

>> మోపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం(యుఎపిఎ)తోపాటు ఐపిసికింద వారిపై కేసులు నమోదయ్యాయి.2017 మార్చిలో వారందరికీ జీవిత ఖైదు విధిస్తూ గడ్చిరోలీలోని సెషన్స్ కోర్టు తీర్పుఇచ్చింది. జీవితఖైదును సవాల్ చేస్తూ సాయిబాబాతోపాటు మిగతావారంతా బాంబే హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వారి పిటిషన్లపై జస్టిస్ రోహిత్ దియో, జస్టిస్ అనిల్ పన్సారేలతో కూడిన నాగ్‌పూర్ బెంచ్ విచారణ జరిపి శుక్రవారం తీర్పు వెల్లడించింది. 2014లో సాయిబాబా అరెస్ట్ తర్వాత ఆయణ్ని ఢిల్లీ యూనివర్సిటీ ఉద్యోగం నుంచి సస్పెండ్ చేసింది. గతేడాది పూర్తిగా విధుల నుంచి తొలగించింది. ఇప్పుడు ఆయన నిర్దోషి అని హైకోర్టు తేల్చి నందున తిరిగి విధుల్లోకి తీసుకుంటారా? లేదా? అన్నది తేలాల్సి ఉంది. సాయిబాబా 90 శాతం శారీరక వైకల్యంతో కొంతకాలంగా వీల్ చైర్‌కే పరిమితమయ్యారు.

# కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నేత దాదాగాంధీకి గుండెపోటు

## బళ్లారిలో చికిత్స



**అనంతపురం, అక్టోబరు 14 ప్రభాతవార్త బ్యూరో:** కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్‌జోడో యాత్రలో శుక్రవారం అనంతపురం జిల్లాలో అపశృతి చోటు చేసుకుంది. యాత్రలో పాల్గొన్న ఏపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు దాదాగాంధీ గుండెపోటుకు గురయ్యాడు. ఉదయం నుంచి పిసిసి అధ్యక్షుడు సాకే శైలజానాథ్, జిల్లా అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, ఆ పార్టీ నేతలతో కలిసి యాత్రలో పాల్గొన్న దాదా గాంధీకి ఉన్న ఫలంగా చాతిలో నొప్పి రావడం ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. దాదాగాంధీ పరిస్థితిని గమనించిన ప్రతాప్‌రెడ్డి హుటాహుటిన బళ్లారిలోని ఆసుపత్రికి తీసుకెళ్లారు. ప్రస్తుతం దాదా గాంధీ ఆసుపత్రిలో వైద్యుల పర్య వేక్షణలో చికిత్స పొందుతున్నారు.

## వారం - వర్జ్యం

15-10-2022 శనివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తె చిత్త
షష్ఠి తె.05-02; మృగశిర రా.10-49
వర్జ్యం లేదు
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. దేశాంతర ప్రయాణ సూచనలు.

**వృషభం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. విద్యార్థులకు శుభ యోగం. ధన వృద్ధి.

**మిథునం:** సాహితీ సభలు, సమావేశాలకు హాజరవుతారు. వృధా ఖర్చులుంటాయి.

**కర్కాటకం:** వృత్తి వ్యాపారస్తులకు బాగుంటుంది.ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**సింహం:** సాహితీ మిత్రులను కలుసుకుంటారు. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**కన్య:** సంతానాభివృద్ధి గురించి ఆలోచిస్తారు. తీర్థ యాత్రలు చేస్తారు.

**తుల:** శత్రువులు మిత్రులవుతారు. బాల్య మిత్రులను కలుసుకుంటారు. గృహ యోగం.

**వృశ్చికం:** ఖర్చులు అధికం. పెట్టుబడులు వాయిదా వేయడం మంచిది.

**ధనుస్సు:** స్థిరాస్తులు అమ్మకం. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి.

**మకరం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. రుణాలు తీర్చడంలో ఇబ్బందులుంటాయి.

**కుంభం:** దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. వాహన యోగం.

**మీనం:** స్త్రీలకు శుభ యోగం.విదేశాల్లో వున్న ఆత్మీయుల నుండి శుభ వార్తలు వింటారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# అభివృద్ధి అడుగుల వైపు అద్దేపల్లి కళాశాలను నడిపిస్తాం : మంత్రి కారుమూరి

**నరసాపురం- ప్రభాతవార్త :** ఎన్నో త్యాగాలకు ప్రతీకగా నిలిచి ఆనాడు విద్యను అందరికి అందించాలనే సమున్నత యోచనతో ఆరంభించిన అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎంతో మందిని జాతికి అందించి విద్యారంగంలో ఎనలేని సేవ చేసిందని ఇకముందు కూడా అభివృద్ధి వైపు అడుగులు వేసేలా కళాశాలకు అన్ని విధాలా సహకరిస్తామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖామంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం పాలకొల్లు అద్దేపల్లి సత్యనారాయణమూర్తి కళాశాల స్వర్ణోత్సవ సభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యతిస్తూ అనేక పథకాల ద్వారా నాటి విద్యారంగ విధానాలకు భవనాలకు మార్పులు తెస్తూ అత్యంత అధునాతనమైన విద్యా వ్యవస్థ వైపు నడిపిస్తోందని ఇందుకు నాడు-నేడు చక్కని ఉదాహరణని మంత్రి చెప్పారు. ఏ సమాజమైనా విద్య ద్వారానే అభివృద్ధి జరగాలన్నారు. అందుకే ముఖ్యమంత్రి పిల్లలకు మంచి విద్యను అందించేందుకు అమ్మఒడి నుండి విద్యా కానుక వరకు పలు పథకాలను అమలులోకి తెచ్చారన్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్,



స్కాలర్‌షిప్‌లు,విదేశీ ఉన్నత విద్య వంటి కార్యక్రమాలను అమలుచేసి ఎంతో మంది విద్యార్థులకు చేయూతనివ్వడం జరిగిందన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థులు, దాతలు ముందుకు వచ్చి అభివృద్ధి చేయడం ఎంతో అభినందించతగ్గ విషయమని దీనిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాలకు పెండింగ్‌లోవున్న పనులను నాడు-నేడు ద్వారా పూర్తి చేసేలా రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్సా సత్యనారాయణను కోరగలమన్నారు. ప్రముఖ సినీ దర్శకుడు కోడి రామకృష్ణ కాంస్య విగ్రహం ఏర్పాటుకు కృషిచేస్తామన్నారు.

ఈ సందర్భంగా మంత్రిని పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాడు సర్రాజు,

ఎంబిసి చైర్మన్ పెండ్ర వీరన్న, ఎస్సీ కమీషన్ సభ్యులు చెల్లెం ఆనంద ప్రకాష్, మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ యడ్ల తాతాజి, వి.కె మల్లేశ్వర రావు, గజల్స్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలులో ఘోర రోడ్డు ప్రమాదం - లారీని కారు ఢీ కొట్టిన సంఘటన ముగ్గురు వ్యక్తులు మృతి

**ఒంగోలు క్రైమ్, అక్టోబరు 14, ప్రభాతవార్త** ఒంగోలు సమీపంలోని జాతీయ రహదారి వద్ద గల రైస్‌ఇంజనీరింగ్ కాలేజీ వద్ద శుక్రవారం తెల్లవారుజామున ఎన్‌హెచ్-16లో నెల్లూరు వైపు నుండి వస్తున్న లారీని అదే రోడ్డులో వెనుకవైపు నుండి కారులో వస్తున్న గుమ్మడి పవన్‌కుమార్(40) నిద్రమత్తులో వెనుకనుంచి లారీని ఢీ కొట్టడంతో సంఘటన స్థలంలో ముగ్గురు వ్యక్తులు మరణించారు. వీరు ఒంగోలుకు చెందిన గుమ్మడి పవన్‌కుమార్(40), సింగనమల శ్రీను(44), పరమేష్(42)లుగా పోలీసులు గుర్తించారు. వీరు థాయిలెండ్‌లో హోటల్ వ్యాపారం చేసే ఆలోచనలో 15రోజుల క్రితం థాయిలెండ్ దేశానికి వెళ్ళడం జరిగింది. 13వ తేదీ రాత్రి చెన్నై ఎయిర్‌ఫోర్ట్‌లో దిగి ఒంగోలు వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. సంఘటన స్థలంలో ఈ ముగ్గురు విగత జీవులుగా పడిఉన్నారు. ఒంగోలు డీఎస్పీ యు.నాగరాజు, తాలూకా సీఐ శ్రీనివాసరెడ్డిలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

## సామాజిక సేవారంగంలో హాసీం బేగ్‌కు అరుదైన పురస్కారం

**విజయవాడ,అక్టోబరు 10,ప్రభాతవార్త:** సామాజిక సేవారంగంలో విశిష్టసేవలు అందిస్తున్న మచిలీపట్టణం వాసి హాసీంబేగ్‌కు అరుదైన గౌరవం లభించింది. ఒక ఆధ్యాత్మిక విశ్వవిద్యాలయం ఆయనకు వార్షికంగా ఆయా రంగాల్లో అందించే గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని అందించింది. ఈ విషయాన్ని హాసీం బేగ్ శుక్రవారం ఇక్కడ విలేకరులకు వివరించారు. సామాజిక సేవా రంగాల్లో హాసీం బేగ్ సుదీర్ఘకాలం నుంచి పనిచేస్తున్నారు. అనాధలకు, వృద్ధులకు, వికలాంగులక ు. పేద విద్యార్థులకు ఆయన అండగా ఉంటున్నారు. ఇటీవల కేరళలో తాను ఆధ్మాత్మిక విశ్వవిద్యాలయం నిర్వహించిన కార్యక్రమంలో ఆ యూనివర్శిటీ దేశీయ ప్రతినిధి గిరీశం వకోలి, హెల్త్ సెంటర్లు నిర్వహణలో వరల్డ్ రికార్డు సాధించిన డాక్టర్ అంజలి జోషిలు ఈ పురస్కారాన్ని తనకు అందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్, మల్లారెడ్డి యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ డాక్టర్ విఎస్‌కె రెడ్డి, సినిమా డైరెక్టర్ జాగర్లపూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

## పాలనా రాజధానిగా విశాఖ అత్యుత్తమ ఎంపిక చరిత్ర చెబుతోంది అదే..

### జెఏసి సభ్యుడు, చరిత్ర ప్రొఫెసర్ ఎయూ కొల్లురి సూర్యానారాయణ

**విశాఖపట్నం (అల్లిపురం), అక్టోబర్ 14, ప్రభాతవార్త:** పూర్వం నుంచి దేశంలో ఒక ముఖ్యమైన నగరం భౌగోళిక పరిస్థితులు చాలా అనుకూలతల నేపథ్యంలో ఈ నగరాన్ని పరిపాలనా రాజధానిగా ఎంపిక చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని జేఏసీ సభ్యులు, చరిత్ర ప్రొఫెసర్ ఏయూ కొల్లురి సూర్యానారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖ భౌగోళికంగా కోస్తాంధ్ర (పురాతన కళింగ ఆంధ్రా)లో ఉన్నప్పటికి ఆనాటి నుంచి దీనికున్న ప్రాధాన్యతా రీత్యా రాజకీయా ఆర్ధిక మత సాంస్కృతిక రంగాల్లో ప్రసిద్ధి చెందింది. ఇక్కడి భౌగోళిక, పర్యావరణ పరిస్ధితులు కూడా ఓ వ్యూహాత్మక కేంద్రంగా మారేందుకు దోహదం చేశాయి. విశాఖ నగరం పూర్వం నుంచి నేటి వరకు శాతవాహన మధర విష్ణుకుండినులు, సాలంకాయన, వేంగి చాళుక్య, గంగ, రెడ్డి, రాయ, కుతబ్‌షాహిలతోపాటు వలస శక్తుల పాలనకు సాక్ష్యంగా నిలిచింది. కొన్ని డజన్ల కొద్దీ బౌద్ధ జైన కేంద్రాలు క్రీ.పూ 2వ శతాబ్ధ నాటివి విశాఖపట్నం, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో నెలవై ఉన్నాయి. పట్టణ అంటే జలరవాణాతో అనుసంధానించే వాణిజ్య కేంద్రం అని చాళుక్యల దేవుడైన విస్టేశ్వర (కార్తికేయ) పేరు మీదుగా ఈ నగరం పేరు విశాఖపట్నంగా మారినట్లు 12 శతాబ్ధనికి చెందిన శాసనాల్లో కనిపిస్తోంది విశాఖ నగరానికి ఆనాటి నుంచే విదేశాలతో వాణిజ్య సంబంధాలున్నట్లు చరిత్ర చెబుతోంది. ఆధునికయుగంలో విశాఖ ప్రాంతం అనేకాంశాల్లో ఓ టార్చ బేరర్‌గా నిలిచింది.



## రాజమండ్రి బ్రిడ్జి తాత్కాలికంగా మూసివేత

### - రోడ్ కం రైల్వే వంతెనకు అత్యవసర మరమ్మతులు!
### - రహదారుల శాఖ, రైల్వే శాఖల ఆధ్వర్యంలో పనులు

**రాజమహేంద్రవరం, అక్టోబర్ 14, ప్రభాతవార్త బ్యూరో:** జిల్లాలోని గోదావరి నది అందాలను తిలకించేందుకు ప్రధాన రహదారి మార్గం రోడ్ కం రైల్వే వంతెన. అయితే ఈ వంతెన మరమ్మతులతో స్టాఫ్ గేర్ పడింది. ఈ రైల్వే బ్రిడ్జి అత్యవసర మరమ్మతుల నిమిత్తం నేటి నుంచి వారం రోజుల పాటు మూసి వెయ్యడం జరుగుతుందని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కె.మాధవీలత వివరించారు. శుక్రవారం స్థానిక ఎంపి మార్గాని భరత్‌రామ్ ఎస్టేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. అనంతరం పాత్రికేయులతో సంభాషించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత మాట్లాడుతూ గోదావరి రోడ్ కం రైల్వే వంతెన అత్యవసర మరమ్మతుల కోసం గత నెలలో రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందించడం జరిగిందని వివరించారు.

ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల రోడ్ కం రైల్వే వంతెనపై నీరు నిలిచిపోవడం, తదితర కారణాల వల్ల కొన్ని చోట్ల రెయిలింగ్స్ పడిపోయి ఉన్నాయని తెలిపారు. రోడ్ కం రైల్వే బ్రిడ్జిపై ప్రయాణించే ప్రయాణికులు తరచుగా ఆగి సెల్ఫీలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ వంతెనపై ఉన్న నడక దారీ కూడా దెబ్బతినడంతో ప్రస్తుతం తాత్కాలికంగా రెయిలింగ్ మరమ్మతులు చేపట్టేందుకు బ్రిడ్జిపై వాహన రాకపోకలు నిషేధించామన్నారు. పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టేందుకు ఇప్పటికే రైల్వే శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు కూడా పంపిందన్నారు. ఈ మేరకు స్థానిక ఎంపి మార్గాని భరత్‌రామ్‌తో పాటు రోడ్ కం రైల్వే వంతెన పూర్తి స్థాయి మరమ్మతుల కోసం ప్రభుత్వంతో సంప్రదిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రజలు సహకరించి మరమ్మతులు పూర్తి అయ్యే వరకూ పోలీసు అధికారులు సూచించే ప్రత్యాన్మయ మార్గాల్లో ప్రయాణికులంతా ప్రయాణించాలని కోరారు.



కుమ్మరికుంట్ల తండాలో డయాలసిస్ రోగులకు రూ.10వేలు చెక్కులను అందచేస్తున్న (చిన్ని)

## కేశినేని ఫౌండేషన్ సేవకు ప్రతిరూపం: టిడిపి

**ఎ కొండూరు, అక్టోబరు 14, ప్రభాతువార్త" :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని టిడిపి అధినేత, మాజీ సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఐసిఎంఆర్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేసి ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలోని కిడ్నీ బాధితుల సమస్యకు పరిష్కారం చేయనున్నట్లు కేశినేని ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ (విజయవాడ) కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. మండలంలోని రామచంద్రపురం, లక్ష్మీపురం, చీమలపాడు, కృష్ణారావుపాలెం, దీప్లానగర్, చైతన్యనగర్, రేపూడి తండా, కుమ్మరికుంట్ల తండా, గొల్లమందల కంభంపాడు, అట్లప్రగడ, కోడూరు, మత్రియాతండా, పోలిశెట్టిపాడు, గోపాలపురం గ్రామాల్లో శివనాథ్ (చిన్ని) శుక్రవారం విస్తృతంగా పర్యటించి కిడ్నీ డయాలసిస్ 26మంది డయాలసిస్ బాధితులకు ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున రూ.2.6లక్షల ఆర్ధిక సాయాన్ని అందించి ధైర్యంగా ఉండాలని కోరారు. 190 మంది కిడ్నీ రోగులకు 3 నెలలకు సరిపడ మందులు అందచేసే ప్రక్రియను పార్టీ శ్రేణులతో సంప్రదించి 15 రోజుల్లో నిర్ణయం తీసుకొని ఆదుకుంటామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కేశినేని ఫౌండేషన్ గంపలగూడెం మండలంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించి రోగులకు సాయం అందించినట్లు, అలాగే ఎ కొండూరు మండలంలో కిడ్నీ డయాలసిస్ పేషెంట్లను ఆదుకుంటామని ప్రెస్‌మీట్‌లో సేవా కార్యక్రమాలను కేశినేని శివనాథ్ (చిన్ని) వివరించారు. టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు దొన్నుదొర పాల్గొని మాట్లాడుతూ సిఎం జగన్ ఎన్నికల ముందు ప్రజలకు ఎన్నో వాగ్దానాలు చేసి అధికారం చేపట్టాక నవరత్నాల పేరుతో ప్రజల నెత్తిన నాపరాళ్లు వేస్తున్నాడని, మాటమార్చను, మడమ తిప్పను అని తీరా సిఎం అయ్యాక మూడు రాజధానులను అంటూ ప్రాంతీయ విబేధాలను రెచ్చగొడుతూ అసలు రాజధాని లేకుండా చేశాడన్నారు.

## దర్శనం విశిష్టత తెలిపేలా ఏర్పాట్లు - టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,అక్టోబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చే భక్తులు ముందుగా అలిపిరిలోని గోప్రదర్శనశాలలో గోమాతలను దర్శనం చేసుకుని, ఆ తరువాత గోవిందుని దర్శనానికి చేరుకునేలా చూడాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సూచించారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, సూచిక బోర్డులు అందుబాటులో ఉంచాలని అన్నారు. శుక్రవారం అలిపిరి వద్ద ఉన్న సప్తగోప్రదక్షణశాలను ఇఒ ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథరెడ్డితో కలసి సందర్శించారు. ఇక్కడ కాలినడకన, వాహనాల్లో తిరుమలకు చేరుకునే ముందు భక్తులు గోమాతను దర్శించుకుని, గోప్రదక్షణ ,గోపూజచేసుకునేలా చూడాలన్నారు. ఇక్కడ ఉన్న వేణుగోపాలస్వామి ఆలయం, శ్రీవారి పాదాలమండపంను ఆయన సందర్శించారు. గోదర్శనం తరువాత శ్రీవారి దర్శనం చేసుకోవడం శ్రేష్టమనే విషయాన్ని భక్తులకు తెలిసేలా సూచిక బోర్డులు ఏర్పాటుచేయలని, పచ్చదనం పెంపొందించి భక్తివాతావరణం నెలకొల్పాలన్నారు. అంతకుముందు ఎస్వీ గోశాలను ఇఒ సందర్శించి ఫీడ్‌మిక్సింగ్ ప్లాంట్, నెయ్యి తయారీ కేంద్రం పరిశీలించారు.



సమావేశంలో బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్, మంత్రి కాకాని

## ఎపి వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం అమోఘం, ఆదర్శనీయం

### బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ వ్యాఖ్య

### వ్యవసాయ రంగంలో నూతన అధ్యాయాన్ని సృష్టించిన జగన్ ప్రభుత్వం
### బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్‌కు వివరించిన మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి

**సచివాలయం, అక్టోబర్14, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలుచేయబడుతున్న వ్యవసాయ, ఉద్యాన సాంకేతిక పరిజ్ఞానం, స్థిరమైన వ్యవసాయ పద్ధతులు అమోఘమని, అందరికీ ఆదర్శనీయమని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అమలు చేయబడుతున్న వ్యవసాయ, ఉద్యాన సాంకేతిక పరిజ్ఞానం, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను తెలుసుకునేందుకు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులతో ఆయన శుక్రవారం అమరావతి సచివాలయంలో ప్రత్యేకంగా భేటి అయ్యారు. ఏపీ ప్రభుత్వం వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ రైతులకు పెద్దఎత్తున ప్రయోజనం చేకూరేలా పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న విషయం తాము గమనిస్తున్నామని వాటిని క్షుణ్ణంగా తెలుసుకునేందుకు రావడం జరిగిందన్నారు. రాష్ట్రంలో రైతులకు పెద్ద ఎత్తున ప్రయోజనం చేకూరేలా విధంగా అమలు చేయబడుతున్న పలు పథకాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా బ్రిటీష్ డిప్యూటి హై కమిషనర్‌కు వివరించారు. విత్తు నుంచి విక్రయం వరకూ అన్ని రకాల సేవలను రైతుల ముంగిళ్లలోనే అందజేసే వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు, వాటి పనితీరు, వాటివల్ల రైతులకు చేకూరే ప్రయోజనాలను బ్రిటీష్ హై కమిషనర్ ఎంతో ఆసక్తితో తెలుసుకున్నారు. అందుకే వ్యవసాయ శాఖ ప్రత్యేకంగా రూపొందించి అమలు చేస్తున్న పలు అప్లికేషన్‌లపై ఆరా తీశారు. ముఖ్యంగా ఆర్‌బీకేల్లో ఏర్పాటు చేసిన డిజిటల్ కియోస్క్‌ల వల్ల రైతులకు కలిగే ఉపయోగాలు, ఈ- క్రాప్ బుకింగ్, పంటల భీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ విధానాలను అమలు పర్చడంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. గత మూడున్నరేళ్లగా జగనన్న పాలనలో వ్యవసాయం దండుగకాదు పండుగ అనే స్థాయికి తీసుకురావడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర వ్యాప్తంగా 10,778 వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, విత్తు నుంచి విక్రయం వరకు అన్ని రకాల సేవలను రైతుల ముంగిళ్లలోనే అందజేస్తున్నామని తెలిపారు. రైతులను తగిన సూచనలు, సలహాలు ఇచ్చేందుకు వారి సమస్యలను పరిష్కరించేందుకు డెడికేటెడ్ ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు తగిన పరిజ్ఞానాన్ని కల్పించేందుకు ఆర్‌బీకే చానల్‌ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి వివరించారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖ స్పెషల్ సీఎస్ పూనం మాలకొండయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 83 శాతం మంది చిన్న సన్నకారు రైతులు ఉన్నారని వారిలో ఐదు ఎకరా లోపు సాగుభూమి కలిగిన రైతులు అందరినీ ఆదుకునేలా ప్రభుత్వం పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేయడం జరుగుతుందన్నారు.

## సువాసనల అగరబత్తీలు ఉత్పత్తి పెంపుపై టిటిడి దృష్టి! - దేవుని పూలతో పరిమళాలు తయారీ

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సాక్షాత్తు కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంటకేశ్వరస్వామి మూలవిరాట్టుతో సహా పంచబేరాలు, ఉప ఆలయాల్లోని దేవుళ్ళకు, ఉత్సవమూర్తులకు,ప్రత్యేక పూజలకు అలంకరించి వినియోగించిన పుష్పాలతో బాటు తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధ ఆలయాల్లో దేవుళ్ళకు అలంకరించిన పుష్పాలతో తయారుచేసే అగరబత్తీలకు రోజురోజుకూ డిమాండ్ ఉంది. ఈ అగరబత్తీలు దేశంలోని ఇతర ప్రైవేటు సంస్థలు తయారుచేసే వాటికంటే అదనపు పరిమళాలు వెదజల్లే సువాసనలతో ఉండటంతో భక్తులు టిటిడి తయారుచేస్తున్న పలు రకాల అగరబత్తీలను కొనుగోలుచేయడంపై ఆసక్తి చూపుతున్నారు. ఇప్పటి వరకు దేశంలోని అనేక రాష్ట్రాల్లోని శ్రీవారి భక్తులు తిరుమలకు వచ్చి ఇష్టదైవాన్ని దర్శించుకున్న తరువాత లడ్డూప్రసాదాలతోబాటు పరిమళాలు వెదజల్లుతున్న అగరబత్తీలను కొనుగోలు చేసి తీసుకెళుతున్నారు. ఈ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉండటంతో టిటిడి అదనపు ఉత్పత్తి పెంచడానికి అవసరమైన యంత్రాలు, సదుపాయాలు సమకూర్చుకునే దిశగా అడుగులేస్తోంది. 2021లో తిరుమల తిరుపతి దేవస్థానం వినూత్నంగా ఆలోచన చేసి దేవుళ్ళకు అలంకరించి వినియోగించిన పుష్పాలను నిరుపయోగంగా పడేయకుండా వాటితో సువాసనల పవిత్రమైన అగరబత్తీలను తయారుచేయాలని టిటిడి అధికారులు నిర్ణయించారు. దీనిపై పాలకమండలి సానుకూలంగా స్పందించడంతో 2021లో ఈ ఉత్పత్తుల తయారీని మొదలుపెట్టి సెప్టెంబర్‌లో మార్కెటింగ్‌కు సిద్ధంచేసింది. తొలుత ఏడుకొండలకు ప్రతీకగా ఆధ్యాత్మిక పేర్లతో ఏడు రకాల అగరబత్తీల బ్రాండ్లను తయారుచేసింది. ఇందుకోసం బెంగుళూరుకు చెందిన దర్శన్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. వీటిల్లో కొన్ని ప్రీమియం అగరబత్తీలుగా తందనానా, దివ్యపాద, అభయహస్త 45 రూపాయలు ధరగా, ఫ్లోర అగరబత్తీలు దివ్యదృష్టి, దివ్యసృష్టి, అకృష్టి,తుష్టి రకాలు 85 రూపాయలు ధర నిర్ణయించారు. ఈ ధరలతోనే ఇప్పటికీ టిటిడి భక్తులకు సువాసనల పరిమళ అగరబత్తీలను విక్రయిస్తోంది. ఈ విక్రయాలకు తిరుమల ,తిరుపతిలోనేగాక దేశవ్యాప్తంగా ఉన్న టిటిడి సమాచార కేంద్రాల్లో కూడా మంచి డిమాండ్ ఉంది. తిరుమలకు వచ్చిన భక్తులు ఒకసారి ఈ అగరబత్తీలను వాడటం మొదలుపెడితే మళ్ళీ వీటిపైనే ఆసక్తిచూపుతూన్నారు. ఈ అగరబత్తీలు తయారీపూర్తిగా ముడిసరుకులు కూడా తిరుపతిలోనే అత్యంత పవిత్రంగా పరిమళంగా సిద్ధం చేస్తున్నారు. గత బ్రహ్మోత్సవాలలో టిటిడి అగరబత్తీల విక్రయాలు ఆశాజనకంగానే జరిగాయి. కొన్ని సందర్భాల్లో భక్తుల డిమాండ్‌కు తగ్గట్లు అందుబాటులో అగరబత్తీలు ఉండటం లేదనేది సమాచారం. ఈ కొరతను తీర్చడానికి అదనపు ఉత్పత్తి చేయడానికి టిటిడి దృష్టి సారిస్తోంది. ఈ




విషయంగా స్వయంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమీక్షించారు. తిరుమలలో శ్రీవారి ఆలయానికి ఎదురుగా, లడ్డూప్రసాదాల విక్రయాల కౌంటర్ల వద్ద, లేపాక్షి కూడలి, తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం వద్ద, గోవిందరాజస్వామి ఆలయం, పుస్తక విక్రయశాల, విష్ణునివాసం, శ్రీనివాసం, తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయం, శ్రీనివాసమంగాపురం ఆలయం ఇలా పలు ప్రాంతాల్లో భక్తులకు అందుబాటులో ఉంచారు. రానున్న రోజుల్లో భక్తుల నుంచి వస్తున్న డిమాండ్‌కు తగ్గట్లు అగరబత్తీల తయారీకి టిటిడి సిద్ధమవుతోంది.

## అసమర్థ పాలకుడు జగన్: ఎమ్మెస్ రాజు

**నెల్లూరు అక్టోబర్ 14, ప్రభాతవార్త:** జగన్‌మోహన్‌రెడ్డి అసమర్థ పాలనతో రాష్ట్రం అధోగతి పాలవనుందని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎంఎస్.రాజు ధ్వజమెత్తారు. శుక్రవారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ దమ్ముంటే 1 కాదు 151 సీట్లు రాజీనామా చేసి ఎన్నికలకు రావాలని రాజు సవాల్ విసిరారు. అప్పుడు మూడు రాజధానుల లేక హైకోర్టు చెప్పినట్లు ఒక రాజధాని అని తెలుతుందని సవాల్ విసిరారు. సొంత బాబాయి హత్య కేసును విచారణ చేయించలేని అసమర్థుడు జగన్ అన్నారు. సొంత చెల్లికి అండగా నిలవని కర్కశుడు సోదరుడు సీఎం అన్నారు. కొడాలి.నాని అనే కుక్కని, విజయసాయిరెడ్డి అవినీతిపరుడుని గుడివాడ పెయిడ్ ఆర్టిస్టు అమర్నాథ్‌రెడ్డిల సాయంతో నీచ రాజకీయాలు చేయిస్తున్న వ్యక్తి జగన్ అని రాజు విమర్శించారు. ఏనేరం చేశాడని దారపనేని.నరేంద్రను అరెస్టు చేశారని ఆయన ప్రశ్నించారు. జాబ్ కేలండర్ పేరిట రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులను మోసం చేసి, లక్షలాది ఉద్యోగుల ఆశ చూపి వందలాది ఉద్యోగాలు కూడా ఇవ్వలేక నిరుద్యోగులను రోడ్డుపాలు చేసిన ఘనుడు సీఎం అన్నారు. వైసీపీ పాలనలో యువత భవిష్యత్తు అంధకారంలోకి వెళ్ళిందన్నారు.

నందమూరి.బాలకృష్ణ అన్‌స్థాపబుల్ టీవీషో ట్రైలర్ చూసి కూడా వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు భయపడి పోతున్నారని వెల్లడించారు. నందమూరి, నారా కుటుంబాలపై పిచ్చిపట్టిన వాళ్ళలా విరుచుకుపడుతున్నారని మండిపడ్డారు. వారి కుటుంబం జోలికి వస్తే ఇక సహించేది లేదని ఆయన హెచ్చరించారు. కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డిని ఒక వింత జంతువని రాజు పోల్చారు. రాష్ట్ర రాజధాని అమరావతిని బొత్సా.సత్యనారాయణ అమరావతిని స్మశానంతో పోల్చడం పశువులు తిరిగే ప్రదేశంలో నాని పోల్చడం దుర్మార్గమన్నారు.ఎంతో గౌరవమైన, విలువైన రాజధాని అమరావతి గొప్పతనం అర్థం కాని, అభివృద్ధి చేయలేని పిచిచ మాటలు మాట్లాడే ప్రతి మంత్రి, ఎమ్మెల్యేలు పశువులతో సమానమని రాజు మండిపడ్డారు. సమావేశంలో జెన్ని.రమణయ్య, శ్రీరామ్ చిన్నబాబు, మాతంగి.కృష్ణ, కువ్వారపు.బాలాజీ, కాకర్ల.తిరుమలనాయుడు, కాకి.ప్రసాద్, షేక్.అమ్రుల్లా తదితరులు పాల్గొన్నారు.



## గోవిందా .. నీ దర్శనం ఎప్పుడయ్యా?

**తిరుమల,అక్టోబర్ 14 ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన పెరటాసి మాసం నాల్గవ శనివారం కావడం, ముందుగానే నాలుగురోజుల నుంచి తిరుమలకు వచ్చే భక్తులు భారీగా పెరిగారు. గత మంగళవారం నుంచి ఏడుకొండలకు చేరుకుంటున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. వారాంతం శుక్రవారం ఉదయం నుంచి కొండపై నాలుగుకిలోమీటర్లు దూరం భక్తులు బారులు తీరారు. వెలుపల క్యూలైన్లలో మూడుకిలోమీటర్లు చుట్టూచుట్టి భక్తులు వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్‌లకు చేరుకునేందుకు 10గంటలు సమయంపైగానే పడుతోంది.

## భగవద్గీత బోధనలతో సమసమాజాభివృద్ధి - సంపూర్ణానందగిరి స్వామి

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 14 ప్రభాతవార్త** భగవద్గీత బోధనలతో సమాజంలో శాంతి సౌఖ్యం, సమ సమాజాభివృద్ధి సాధ్యమౌతుందని శ్రీ శుకబ్రహ్మాశ్రమ పీఠాధిపతి,వేదాన్తచార్య,విద్యావారధి సంపూర్ణానందగిరి స్వామి అన్నారు.శుక్రవారం నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయంలోని జీవనది స్వర్ణముఃః నది ఒడ్డున ఏర్పడిన శుకబ్రహ్మాశ్రమం సారధ్యంలో ప్రతినెల ధార్మిక కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నారు.ఈ నెల శ్రీమదభగవద్గీత ప్రవచనాలను ఏర్పాటు చేసారు.ఈ నేపధ్యంలో శుక్రవారం నుంచి ఈ నెల 20 వరకు ప్రతి రోజూ సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 7.30గంటల వరకు దార్మిక ప్రవచనాలను ఏర్పాటు చేసారు. మూడునెలల పాటు రామాయణ సప్తాహాలు నిర్వహించిన ఆశ్రమం ప్రస్తుతం శ్రీమద్భ గవద్గీతలోని 6వ అధ్యాయంలోని అంశాలపై ప్రవచనాలు ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధంగా ఉన్న ముత్యాలమ్మ కళ్యాణ మండపంలో ప్రవచనాలను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వక్త సంపూర్ణానందగిరి మాట్లాడుతూ భగవద్గీత 6 అధ్యాయం మానవుని జీవితానికి మార్గదర్శి అన్నారు.మానవుడు సన్మార్గంలో నడిపేందుకు భగవద్గీత ఎంతో ఉపయోగపడుతుందన్నారు.ప్రకృతిలో అన్ని నాశనం అయ్యేవని చేసే వాడు చేయించేవాడు భగవంతుడని మానవజీవితం ఆశాశ్వతమని వివరించారు.ప్రతి ఒక్కరు తన జీవిత రహస్యాన్ని ఎరిగి సమాజంలో మెలగాలన్నారు.మానవుడు ఆచరించాల్సిన అంశాలను గురించి వివరించారు.

ధ్యానయోగం జీవుని దేవుని వైపు మళ్ళిస్తుంది: భగవద్గీతలోని ఆరవ అధ్యాయంలో జీవుడు దేవుని ఫలాపేక్ష లేకుండా ధ్యానించి ముక్తి పొందుటకు అవసరమైన సాధనను వివరించారు.మనస్సును భగవంతుని వైపు ఎలా లగ్నం చేయాలి? ధ్యానం చేసే విధానంను గురించి సంపూర్ణానందగిరి స్వామి సోదాహరణంగా వివరించారు.లాభాపేక్ష లేకుండా ఎలా ధ్యానించాలి? భగవంతుని వైపు లగ్నం చేయటానికి శ్రీకృష్ణుడు అర్జునునికి ఎంతో చక్కగా వివరించారన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయతీరాజ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నెం.15 నుండి 16 వరకు/ఎ.టి.ఓ/2022-23, తేది: 10.10.2022
భీమవరం పరిధిలో జెడ్.పి. నిధుల నుండి మంజూరు కాబడిన 2 పనులకు గాను అంచనా విలువ: రూ.20.00 లక్షలతో ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. ఇ-ప్లాట్‌ఫారంలో టెండర్లు స్వీకరణ తేది: 21.10.2022 నుండి 04.11.2022 మ.3.00 గం. వరకు. ఇతర వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.tender.apeprocurement.gov.in లో పొందవచ్చును.
సం/- కార్యనిర్వాహక ఇంజనీర్, పి.ఆర్, పి.ఐ.యు. డివిజన్, భీమవరం
DIPR.No.6287/CL/Advt/1/1/2022-23, తేది: 14.10.2022

వార్త

మనిషి మనసు కొత్త కొత్త చిగురులు తొడుగుతూ ఉండటమే ప్రతిభ.

-వినోబాభావే

# చిన్ననీటి వనరులను కాపాడుకోవాలి!

పనిచేయాలనుకునే వారికి దారి దొరుకుతుంది, చేయొద్దు అనుకునేవారికి సాకు దొరుకుతుందంటారు. తెలుగు రాష్ట్రాల నుండి వేలాది టిఎంసిల నీరు వృధాగా సముద్రం పాలవుతున్నా చర్చలు, అనుమతులు, అధ్యయనాలు, కమిటీలతో దశాబ్దాల తరబడి కాలక్షేపం చేశారే కానీ ఆ నీటిని ఒడిసిపట్టి బీడుభూములకు తరలించే గట్టి ప్రయత్నం జరగలేదనే చెప్పొచ్చు. వాస్తవంగా తెలుగురాష్ట్రాల్లో చిన్న,పెద్ద నదులు కలిపి దాదాపు నాలుగువందలకుపైగా పొంగిపొర్లుతున్నాయి. ఈపార్టీ, ఆపార్టీ అనితేడా లేకుండా అధికారంలో ఎవరు ఉన్నా సాగునీటి విషయంలో అంత సమర్థవంతంగా వ్యవహరించలేదనే చెప్పొచ్చు. దీనికితోడు పాలకుల పక్షపాతం, అవగాహనారాహిత్యం, కొందరి అధికారుల దుర్బద్ధికారణంగా ఆనాటి ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని ప్రాంతాలకు తీరని అన్యాయం జరిగింది. అందులో తెలంగాణ, రాయలసీమతోపాటు కోస్తా, ఉత్తరాంధ్రలోని మరికొన్ని ప్రాంతాలు కూడా ఉన్నాయి. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం ఆవైపు కొంతమేరకు దృష్టిపెట్టిందనిచెప్పొచ్చు. తెలంగాణలోని అత్యధిక జిల్లాలకు సాగునీరు, తాగునీరు అందించే కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్ణీత సమయంలోనే పూర్తిచేయడంతో చాలావరకు నీటి సమస్య తీరిందని చెప్పొచ్చు. అతిపెద్ద నీటివనరులైన గోదావరి, కృష్ణా నదులు తెలుగు రాష్ట్రాల నుంచి ప్రవహిస్తున్నా,బంగారం పండే సారవంతమైన భూములున్నా, ఆరుగాలం కష్టపడి రక్తాన్ని చిందించి ఉత్పత్తులు పెంచే శ్రమజీవులున్నా కేవలం సాగునీటి సౌకర్యం లేని కారణంగా నిరుపయోగం అవుతున్నాయి. మరోకపక్క యేటా లక్షలాది ఎకరాలకు సరిపోయే వేలాది టిఎంసిల నీరు పాలకుల చేతకానితనాన్ని రుజువుచేస్తూ సముద్రం పాలైపోతున్నాయి. దాదాపు ప్రతి సంవత్సరం వెయ్యి టిఎంసిలకుపైగా నికర జలాలు సముద్రంలో కలుస్తున్నాయి. వరద జలాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ యేడాది ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటికే రెండువేల టిఎంసిలకుపైగా సముద్రంపాలైనట్లు అనధికార అంచనాలు చెప్తున్నాయి. తెలుగు రాష్ట్రాల చరిత్ర పరిశీలించినా కాకతీయులు కానీ, ఆ తర్వాత వచ్చిన విజయనగరాధీశుడు కృష్ణాదేవరాయుల కాలం నుండి సాగునీటికి ముఖ్యంగా చిన్ననీటి వనరులకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. వాన నీరును వృధాగా పోనీయకుండా భౌగోళిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఒకక్రమపద్ధతి ప్రకారం నీటిపారుదల వ్యవస్థను ఏర్పాటు చేశారు. వాగులు, వంకలకు అడ్డుకట్ట వేసి నీటిని మళ్లించి చిన్నకుంటలు ఏర్పాటు చేయడం అవి నిండితే వాటి అలుగు ద్వారా నీటిని మరొక కుంటలకు ఇలా వరుసగా కుంటలు, చెరువులు ఏర్పాటు చేశారు. వర్షాల వల్ల వస్తున్న నీటిని అంచనా వేసి చిన్న,పెద్ద చెరువులు నిర్మించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రామప్ప,పాకాల లక్కవరం, ఖమ్మం జిల్లాలోని పాలేరు, అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని కంభం తదితర చెరువులు ఇందుకు ఉదహరించవచ్చు. ఇలా రాజుల కాలంలోనూ ఆ తర్వాత వచ్చిన బ్రిటిష్ కాలంలో వేలాది చిన్ననీటి వనరులు ఏర్పాటు చేశారు. అవి తెగిపోయి గండ్లుపడినప్పుడు ఎప్పటికప్పుడు మరమ్మతులు చేస్తూ, పూడికలు తీయిస్తూ అందులోనూ ఆయా నీటివనరుల ఆయకట్టు కింద ఉన్న రైతులను భాగస్వాములను చేస్తూ వాటిని కాపాడుకునేవారు. మొత్తం మీద ఆనాటి ప్రభుత్వాలు సాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుండేవనేది ఇప్పటికీ సజీవ సాక్ష్యాలుగా మిగిలి ఉన్న చిన్ననీటి వనరులు స్పష్టం చేస్తున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కొంత మేరకు ప్రాముఖ్యత ఇచ్చినా 1980 తర్వాత తగ్గిపోయిందనే చెప్పొచ్చు. చిన్ననీటివనరుల విషయంలోనే కాదు భారీ ప్రాజెక్టుల విషయంలో కూడా తీవ్రమైన నిర్లక్ష్యం జరుగుతున్నదేమోననిపిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రజల కలల ప్రాజెక్టు పోలవరంను ఇందుకు ఉదహరించవచ్చు. గోదావరి నుండి సముద్రంలో వృధాగా కలిసిపోతున్న వేలాది టిఎంసిల నీటి నుండి కొంతైనా వినియోగించుకోవాలనే ఉద్దేశ్యంతో ఆనాటి పాలకుల ఆలోచనలకు 1941లోనే అంకురార్పణ జరిగింది. ఆనాటి నుండి ఏదో ఒక అడ్డంకి వస్తూనే ఉన్నది. ఒకదశలో పోలవరానికి మంగళం పాడినట్లేనని కూడా ప్రచారం జరిగింది. ముఖ్యంగా ఐదువందల కోట్ల రూపాయల వ్యయంతో తాడిపూడి,పుష్కరం ఎత్తిపోతల పథకాల నిర్మాణం జరిగిన తర్వాత ఇక పోలవరానికి మోక్షంలేదనేఅనుకున్నారు. కేవలం ప్రభుత్వాన్ని ఒప్పించగల సామర్థ్యం ఉన్న ఒకరిద్దరు అధికారుల ఒత్తిడి మేరకు ముందు, వెనుక ఆలోచించకుండా పాలకులు ఆనాడు ఆ రెండుఎత్తిపోతల పథకాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో పోలవరం కథ ముగిసిపోయిందనుకున్నారు. ఆ తర్వాత కాంగ్రెస్ ముఖ్యమంత్రిదానికి మళ్లీప్రాణం పోశారు. చాలావరకు అడ్డంకులు తొలగించారు. రాష్ట్ర విభజన తర్వాత పోలవరం పూర్తిచేసే బాధ్యత కేంద్రప్రభుత్వం తీసుకునే విధంగా ఒప్పందం కుదిరింది. కొంతవరకు నిర్మాణం జరిగింది. 2021లోనే పూర్తిచేస్తామని ప్రకటించారు. కానీ ఇప్పటికీ పూర్తికాలేదు. మరో రెండేళ్లు అయినా అవుతుందో లేదో చెప్పలేని పరిస్థితి. అటు చిన్ననీటి వనరులను కాపాడుకోలేకపోయాం. ఇటు కొత్తగా చిన్నాపెద్ద ప్రాజెక్టుల శంకుస్థాపన చేస్తున్నా నిధుల కొరతతో నత్తనడక నడుస్తున్నాయి. వివిధ జనాకర్షక పథకాల కోసం వేలాది కోట్లరూపాయలు గుమ్మరిస్తున్న నేతలు ఇప్పటికైనా ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరం మేరకు నిధులు కేటాయించాల్సిన అవసరం ఉంది.



ప్రతీకారాన్ని తీర్చుకుంటే ప్రతి వ్యక్తి తన శత్రువుతో సమానుడే. కాని దాన్ని వదులుకుంటే అతనికన్నా గొప్పవాడవుతాడు.

బేకన్



సాధారణ ప్రజలలో అసాధారణ లక్షణాలు ఉంటాయన్న నమ్మకంపై ప్రజాస్వామ్యం ఆధారపడి ఉంటుంది.

హ్యారీ ఎమర్సన్ పోర్టిక్

## ప్రజావాక్కు

### ధరలు తగ్గించాలి

**ఆకాశానికి** అంటుకుంటున్న కూరగాయల ధరలను చూస్తే సామాన్య, మధ్యతరగతి, బీద ప్రజలు కొనలేని పరిస్థితుల్లో ఉన్నారు. కిలోటమాట ఇరవై ఐదు ఉంటే నేడు యాభై రూపాయలకు, కిలో క్యారెట్ ఎనభై ఉంటే నేడు నూట ఇరవై, కిలో బీన్స్ అరవై ఉంటే నేడు నూట ఇరవైకి కొనడం జరుగుతుంది. ఒకవైపు అధిక వర్షాలతో దిగుబడి తగ్గింది. గతంలో కూరగాయల సాగుభూమి నాలుగునుంచి ఐదు లక్షల ఎకరాలు ఉంటే నేడు కేవలం లక్షన్నర ఎకరాలకు దిగజారిపోయింది. అలాగే అధిక వర్షాలవల్ల కూరగాయలు చెడిపోతున్నాయని హోల్‌సేల్ వ్యాపారులు తక్కువధరకు రైతుల వద్ద కొని వినియోగదారులకు ఎక్కువ ధరకు అమ్మడం జరుగుతుంది. కూరగాయల వ్యవసాయం గిట్టుబాటుకాక నగరాల చుట్టుపక్క ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సాగుభూమి అమ్మడం జరుగుతుంది.కావున ప్రభుత్వ అధికారులు రైతులవద్ద నుంచి నేరుగా కూరగాయలు కొని ప్రజలకు ధరలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

### గెలిచేదెవరో..

**మునుగోడు** ఉపఎన్నికలో బి.ఆర్.ఎస్, గెలవకపోతే కెసిఆర్‌పై ప్రతిపక్షాల విమర్శలు మరింత ఎక్కువ అవుతాయి. సొంత రాష్ట్రంలోనే గెలిపించలేకపోయిన పార్టీని ఇక దేశవ్యాప్తంగా ఎలా గెలిపిస్తారని ఈ ఓటమిలో కెసిఆర్‌సత్తా దీంతో తేట తెల్లమయిందని కెసిఆర్ విఆర్ఎస్ తీసుకోక తప్పదని ఇలా ఎన్నో విమర్శలు కెసిఆర్‌పై వెల్లువెత్తుతాయి. ఇక కాంగ్రెస్ ప్రతి ఎన్నికల్లోను ఓడిపోతుంది. ఇప్పుడు మునుగోడులో కూడా ఓడిపోతే ఆ పార్టీ పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుంది. మునుగోడు ఉప ఎన్నికలో గెలవకపోతే వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందడం కష్టమవుతుంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### తస్మాత్ జాగ్రత్త

**నేడు5జిసర్వీస్** సేవలు అందుబాటులోకి వచ్చిన విషయం అందరికీ తెలిసిందే. దీన్ని ఆసరాగా తీసుకొని 4జి నుంచి 5జికి మారండంటూ మెసేజ్‌లతోపాటు మేము 5జి సర్వీసెస్ అందిస్తాం అని లింకులు కూడా పంపించి వాటిపైన క్లిక్ చేస్తే చాలు అంటూ సైబర్ నేరగాళ్లు కొత్త మోసాలకు పాల్పడుతున్నారు.అదినమ్మిపొరపాటున ఎవరైనాఆ లింకులపైనా క్లిక్ చేస్తే వెంటనే వారి ఖాతాలోని డబ్బుని కొల్లగొడుతున్నారు.కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### వదలని జ్వరాలు

**వారం రోజులుగా** డెంగీ, చికెన్‌గున్యా, టైఫాయిడ్, విషజ్వర కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి కొందరు విషజ్వరాల తీవ్రతను గమనించకుండా సొంత వైద్యం, కాలయాపన చేస్తూ ప్రాణాలమీదకుతెచ్చుకుంటున్నారు. వాతావరణంలో మార్పులు, పారిశుద్ధ్య సమస్యల కారణంగా వారంరోజులుగా జ్వర ఉధృతి పెరిగినట్లు వైద్యనిపుణులు చెబుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్, ఆస్పత్రుల్లోని వార్డులన్నీజ్వరాల బాధితులతో కిటకిటలాడుతున్నాయి. ప్రధానంగా విషజ్వరాల ప్రభావంతో ప్లేట్ లెట్‌లు తగ్గిపోయి కార్పొరేట్‌వైద్యశాలలో చేరిచికిత్సకు వేలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. గతంలో కొవిడ్ బారిన పడినవారు ఈ జ్వరాలతో మరింత ఇబ్బందిపడుతున్నారు. జ్వరం మాత్రలు వాడుతున్నా మూడు రోజులపాటు జ్వరం తగ్గకుండా ఉంటే వైద్యులను సంప్రదించి సకాలంలో చికిత్స పొందాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### గుంతలు పూడ్చేది ఇంకెప్పుడు?

**బండ్లగూడ** జాగీర్ మున్సిపాలిటీ పరిధిలో కుండపోత వర్షాలకు రోడ్లు ఛిద్రమై వాహనాలకు అంతరాయం కలుగుతుంది. బండ్లగూడ జాగీరు ట్రాఫిక్ సిగ్నల్ చౌరస్తా నుండి కిస్మత్‌పూర్ వరకు. వెస్ట్‌ఎండ్ కాలనీ హిమగిరి కాలనీ హైదర్షకోట ప్రాంతాలలో చెరువులను తలపించుతున్నాయి. ప్రమాదాలకు గురి అయిన సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం సరైన సమయంలో స్పందించకపోవడం గొప్పలు చెప్పుకునే తెలంగాణ ప్రభుత్వానికి అవమానకరం నాణ్యత లేని రోడ్లు లంచగొండి ప్రభుత్వాలకు సంకేతం. ఇప్పటికైనా స్పందించి అధికారులు ప్రజలకు అసౌకర్యం కలగకుండా చేస్తారని కాలనీ వాసులు ఆశించుతున్నారు.

-పూసాల సత్యనారాయణ, హైదరాబాద్

### మూఢనమ్మకాలకు సమాజం బలికానుందా?

**ఏమిటో** ప్రభుత్వాలు ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయో అర్థం కావడమే లేదు. మూఢనమ్మకాలను, మాంత్రికుల్ని ఎక్కడికక్కడ నియంత్రించకుండా, నిషేధించకుండా, నిర్మూలించకుండా తత్సారం చేస్తుండడంతో వాటి అంతర్యం ఏమై ఉంటుందో తెలియడంలేదు. చట్టాలు, న్యాయాలు కూడా వీటిపై స్పందించలేని దీనస్థితిలో చిక్కుకుపోవడం అత్యంతశోచనీయం. ఎన్నో ఆశలుచూపి మూఢనమ్మకాలపై మక్కువ పుట్టించి తమను విశ్వసించే కొంత మంది వాడుకుంటూ మూఢనమ్మకాలను ప్రచారం చేస్తున్నారు. ఈ మూఢనమ్మకాలను నిర్మూలించే చట్టం రావాలి.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రజాస్వామ్యమా! పైసల స్వామ్యమా?

**రానురాను కమిషన్‌పట్ల భయభక్తులు సన్నగిల్లిపోతున్నాయి. చట్టాల్లోకూడా కొన్ని లోపాలున్నాయి. వాటిని ఉపయోగించుకుంటున్నారు. ఎన్నికల్లో ఇష్టానుసారంగా వెచ్చిస్తున్న నిధులపై ఉన్నతస్థాయిలో ఎన్నోసార్లు సమావేశాలు, సమీక్షలు జరిగాయి, జరుగుతున్నాయి. ఎన్నికల వ్యయంలో నల్లధనందే పెద్దవాటా అనేది అందరికి తెలిసిందే. ఏదిఏమైనా ఎక్కడో ఒకదగ్గర ఈ అక్రమాలను నిరోధించి అడ్డుకట్టవేసే ప్రయత్నాలు ప్రారంభంకావాలి. అందుకు ఎన్నికల కమిషన్ రాజకీయాలకు అతీతంగా నిష్పాక్షికత, విశ్వసనీయతే ఊపిరిగా పనిచేయాలి. అప్పుడే ప్రజాస్వామ్యానికి అర్థంపర్థం ఉంటుంది.**

దామెర్ల సాయిబాబ

ప్రజాస్వామ్య మనుగడకు ఎన్నికలు ప్రాణం వంటివి. ఆ ఎన్నికలకు కమిషనే ఊపిరి. ధనబలం, అంగబలం ఉన్నవారితోపాటు నేరచరితులు ప్రవేశిస్తుండడంతో ఎన్నికల ప్రక్రియ అపహాస్యంగా మారిపోతుండడం ప్రజాస్వామ్యవాదులకు ఆందోళన కలిగిస్తున్నది. బడితగలవారిదే బర్రె అన్నట్లో, రాజ్యం వీరభోజ్యం అన్నట్లో, ఎన్ని అడ్డదారులు తొక్కి అయినా అధికారం దక్కించుకోవాలనే ఆరాటపడే వారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. అధికారం, పదవులు, డబ్బున్నవారి గుత్తసొత్తుగా మారిపోతున్నాయి. దీంతో ఎన్నికల్లో అక్రమాలకు అదుపులేకుండా పోతున్నది. డబ్బులిచ్చో, మద్యం సరఫరా చేసో, అవీఇవీ కాకపోతే భయపెట్టో, బతిమిలాడో, ప్రలోభ పెట్టో ఏదోరకంగా ఓటర్లనే కాదు చోటా బడా నాయకులను కూడా తమవైపు తిప్పుకునేందుకు సకల ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు దాదాపు అన్ని పార్టీలు అదే పంథాలోపయనిస్తున్నాయి. అసలు రాజకీయమే జీవనంగా సాగించే నాయకులు కరవైపోయారు. తమ ఆస్తులను కాపాడుకునేందుకో, మరింత పెంపొందించుకునేందుకో, సంఘంలో గౌరవప్రతిష్టలు ఉంటాయనే భావనతో రాజకీయాల్లో ప్రవేశించేవారి సంఖ్య పెరిగిపోతున్నది. అలాంటి వారికే పార్టీలు కూడా రెడ్‌కార్పెట్‌తో స్వాగతం పలుకుతున్నాయి. ఆర్థిక,అంగబలం లేనివారు ఆ ఛాయలకు వెళ్లలేని పరిస్థితులు దాపురించాయి. ఒకపక్క కులరహిత సమాజాన్ని నిర్మిద్దామని పెద్దపెద్ద ఉపన్యాసాలు చేసే పార్టీ నేతలు టిక్కెట్లు ఇచ్చేటప్పుడు మాత్రం ఆయాప్రాంతాల్లో వారికున్న కులబలం ఎంత? ఏ మేరకు సమీకరించగలుగుతారు? వారి ఆర్థిక స్తోమత ఏమిటి? తదితర వివరాలు సేకరించి వాటి ఆధారంగా టిక్కెట్లు కేటాయిస్తున్నారు. గతంలో ఆనాటి నేతల్లో ఇవి మనసుల్లో ఉన్నా బయటకు కన్పించేవారు కాదు. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. చివరకు పార్టీ టిక్కెట్లు కూడా డబ్బు పెట్టి కొనుక్కునే దురదృష్టపు రోజులు దాపురించాయి. టిక్కెట్ల కేటాయింపులో కానీ అటు ప్రచారంలోనూ, వ్యూహాల్లోనూ, అన్నింటిలోనూ ధనలక్ష్మిదే కీలకపాత్రగా మారిపోయింది. ప్రజాసేవ, నీతినిజాయితీ, సమర్థత, అంకితభావం అనే పదాలు కనుమరుగైపోయాయి. మరోకపక్క ఏ పార్టీ ఎవరితో ఎప్పుడు పొత్తుపెట్టుకుంటుందో, సమీకరణలు ఎలా జరుగుతున్నాయో పరిశీలిస్తే విస్తుపోవాల్సి వస్తుంది. ఒకనాడు ఉత్తర భారతానికే పరిమితమైన ఆయారాం,గాయారం సంస్కృతి ఇప్పుడు దక్షిణ భారతానికి ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో పరాకాష్ఠకు చేరిందని చెప్పచ్చు. గతంలో కూడా నేతలు పార్టీలు మారిన సందర్భాలున్నాయి. సిద్ధాంతపరంగా విభేదాలు ఏర్పడినప్పుడు తమ తమ అభిమానులకే కార్యకర్తలతో చర్చించి వారిని ఒప్పించి కొంత వరకు మెప్పించి పార్టీ మారేవారు. ఒక పార్టీ టిక్కెట్టుపై గెలిచి మరొకపార్టీలో చేరితే తమను గెలిపించిన ప్రజలకు ఏముఖం పెట్టుకొని జవాబు చెప్పాలనే జంకుబిడియం ఉండేది. ఇప్పుడు అవేమీలేవు. గెలుపే లక్ష్యంగా, అధికారమే పరమావధిగా అడుగులు వేసేందుకు ఏమాత్రం వెనుకాడడం లేదు. ఫలితంగా రాజ కీయాల రూపురేఖలు మారిపోతున్నాయి. పెట్టుబడి, రాబడి, తిరిగి పెట్టుబడి, ఇలా విషవలయంగా మారిపోయింది. ఈ ఆరాట పోరాటాల్లో కొందరు నేతలు చేయని అక్రమాలు అంటూ ఉండడం లేదు. తొక్కని అడ్డదారులు లేవు. ఇదేదో కొత్త విషయం కాదు. అందరికి తెలిసిందే. ఎక్కడ ఎన్నికలు జరిగినా, ఎంత పెద్ద ఎత్తున నల్లధనం పట్టుబడుతున్నదో, మరెంతటి అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకుంటున్నారో తెలియందికాదు. ప్రస్తుతంతెలంగాణలో జరుగుతున్న మునుగోడు నియోజకవర్గంలో జరుగుతున్న ఎన్నికల్లో కొందరు నేతలు చేస్తున్న విన్యాసాలు, వెచ్చిస్తున్న ధనం చూస్తే విస్తుపోవాల్సి వస్తుంది. బహుశ దేశంలోనే అత్యంత ఖరీదైన ఎన్నికగా ప్రచారం జరుగుతున్నది. మొన్నటివరకు ఈ నియోజకవర్గంనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి శాసనసభ్యత్వానికి రాజీనామా చేసి బిజెపిలో చేరి ఆపార్టీ అభ్యర్థిగా రంగంలోకిదిగారు. ఇది కొంతలోకొంత మేలు అని చెప్పొచ్చు. ఆయన ఉద్దేశాలుఏమైనా, లక్ష్యాలుఏమైనా, తాము ఏ పార్టీగుర్తుపై గెలిచారో ఆపార్టీకి రాజీనామా చేసి తాను కొత్తగా చేరిన పార్టీనుంచి పోటీచేసి ప్రజల తీర్పునుకోరడం ఇదికొంతవరకు మంచి సంప్రదాయమే. కానీ ఒకపార్టీ సింబల్ మీద గెలిచి మూకుమ్మడిగా ఆ పార్టీకి గుడ్‌బైచెప్పి కొత్తపార్టీలో చేరి పదవులను అనుభవిస్తున్నవారు ఆలోచించాలి. పేర్లురాసి వారిని ఇబ్బందిపెట్టడం ఎందుకు కానీ చట్టపరంగా ఇది తప్పుకాకపోయినా నైతికంగా ఎంతటి పొరపాటో విజ్ఞతతో ఆలోచించాలి. ఇక ఇప్పుడు జరుగుతున్న మునుగోడు ఉప ఎన్నికలో గెలిచిన అభ్యర్థి సంవత్సరం కాలం మాత్రమే ఆ పదవిలో ఉంటారు. ఆ తర్వాత తెలంగాణకు జరుగుతున్న సాధారణ ఎన్నికల్లో మళ్లీ పోటీ చేయాల్సి వస్తుంది. కేవలం యేడాదికోసం ఇంతటి భారీఖర్చు ఎందుకు పెడుతున్నారనే ప్రశ్న ఉదయించక తప్పదు. ఈ ఎన్నికలను బిజెపి,టిఆర్ఎస్, కాంగ్రెస్ మూడు పార్టీలు ప్రతిష్టాకరంగా తీసుకున్నాయి. రాబోయే సాధారణ ఎన్నికలకు ఇది సెమీఫైనల్స్‌గా భావిస్తున్నాయి. అందుకే గజకర్ణ, తక్కుటమార గోకర్ణ విద్యలన్నీ ప్రదర్శించేందుకు సిద్ధమవుతున్నారు. ఒక్కొక్క ఓటుకు పది,ఇరవై వేల రూపాయల వరకు వెచ్చిస్తున్నారని పరస్పర ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముందు చూపుతో మందు, సామాగ్రి చేరవేసుకుంటున్నారనే వార్తలు ప్రజాస్వామ్యవాదుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. నామినేషన్ పర్వం శుక్రవారంతో ముగిసింది. ఇప్పటికే కోట్లాది రూపాయలు పోలీసులకు పట్టుబడ్డాయి. ప్రజాస్వామ్యానికి ప్రాణపదమైన ఎన్నికలో అక్రమాలు జరగకుండా ఆపలేరా? స్వేచ్ఛగా ఎన్నికలో ఓటు వేసే వాతావరణం కల్పించలేరా? మద్యం పంపిణీ చేయకుండా చట్టాలు లేవా? అధికారులు లేరా? తదితర ప్రశ్నలన్నింటికి జవాబు చెప్పడం కష్టతరంగా మారింది. చట్టాలున్నాయి. అధికారులున్నారు. భవిష్యతును దృష్టిలో ఉంచుకొని రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా రాగద్వేషాలకు అతీతంగా వ్యవహరించగలిగే స్వతంత్ర ప్రతిపత్తి హోదాతో దేశంలోని చట్టసభలకు ఎన్నికలు నిర్వహించేందుకు మన రాజ్యాంగ నిర్మాతలు కేంద్ర ఎన్నికల కమిషన్‌ను ఏర్పాటు చేశారు. 1952 నుంచి లోక్‌సభ, రాజ్యసభ, శాసనసభ ఎన్నికలు ఆ ఎన్నికల కమిషన్ నిర్వహణ, పర్యవేక్షణలో జరుగుతున్నాయి. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలు కూడా ఈ పరిధిలోకే వస్తాయి. అది ఆదిలో ఏకసభ్యకమిషన్‌గా ఏర్పడి ఆ తర్వాత త్రిసభ్య కమిషన్‌గా రూపాంతరం చెందింది. ఎన్నికల్లో ఎలా ప్రచారం చేయాలి? ఎంత డబ్బు ఖర్చుపెట్టాలి? సభలు, సమావేశాలు ఏ సమయం వరకు నిర్వహించుకోవచ్చు? ఎన్ని వాహనాలు వాడాలి? తదితర విషయాల్లో స్పష్టమైన నిబంధనలతో ఎన్నికల నియమావళిని రూపొందించారు. కానీ క్షేత్ర స్థాయిలో మాత్రం అవేవీ కన్పించడం లేదు. గత ఎన్నికల్లో కూడా వేలాది కోట్ల రూపాయలు వెచ్చించారు. రేపు మునుగోడులో జరగబోయే ఎన్నికలకు అందరూ కలిసి ఐదువందల కోట్లకుపైనే వెచ్చించవచ్చునని ఊహాగానాలు వెలువడుతున్నాయి. అసలు ఇలాంటి నియమావళి ఉందని, దాన్ని తప్పకుండా అధికారులు అమలు చేయాలనే విషయంలో చట్టాలున్నా చాలాకాలం పాటు దాన్ని ఫైళ్లలోనే నిద్రపుచ్చారు. చంద్రశేఖర్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నికల కమిషన్‌కు శేషన్ నియామకం తర్వాతకమిషన్‌కు ఎక్కడలేని గుర్తింపు, ప్రాముఖ్యత వచ్చాయి. ఒక్కమాటలో చెప్పాలంటే ఎన్నికల కమిషన్ అంటూ ఒకటిఉందని, దానికి నియమావళి ఉందనే విషయం సాధారణ పౌరులకు అప్పుడే తెలిసింది. రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా నీతినిజాయితీతో వ్యవహరిస్తే ఉన్న చట్టాలతోనే ఎంతవరకు చేయవచ్చునో ఆయన చేతల్లో చేసి చూపించారు. కొమ్ములు తిరిగిన నాయకులకు చెమటలు పట్టించారు. కరెంట్ స్తంభాలకు జెండాలు కట్టాలన్నా, గోడల మీద రాయాలన్నా వెనుకాముందు ఆలోచించాల్సిన పరిస్థితులు తెప్పించారు. ఏ తప్పు చేస్తే ఏమూలనుంచి కనిపెట్టి చర్యకు ఒడిగడతారోననే భయం అభ్యర్థులలో,వారిని బలపరుస్తున్న అనుచరుల్లో నెలకొనే పరిస్థితి తీసుకువచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడ ఏమాత్రం వ్యవహరించినా చర్యలు తీసుకోవడానికి ఇదే అధికారులు ఆనాడు ఏమాత్రం వెనుకంజ వేయలేదు. శేషన్‌తర్వాత కమిషన్ అంత తీవ్రంగా వ్యవహరిం చకపోయినా తన ఉనికిని కాపాడుకుంటూ వస్తున్నది. రానురాను కమిషన్ పట్ల భయభక్తులు సన్నగిల్లిపోతున్నాయి. చట్టాల్లో కూడా కొన్ని లోపాలున్నాయి. వాటిని ఉపయోగించుకుంటున్నారు. ఎన్నికల్లో ఇష్టానుసారంగా వెచ్చిస్తున్ననిధులపై ఉన్నతస్థాయిలో ఎన్నోసార్లు సమావేశాలు, సమీక్షలు జరిగాయి, జరుగుతున్నాయి. ఎన్నికల వ్యయంలో నల్లధనందే పెద్దవాటా అనేది అందరికి తెలిసిందే. ఏదిఏమైనా ఎక్కడో ఒకదగ్గర ఈ అక్రమాలను నిరోధించి అడ్డుకట్టవేసే ప్రయత్నాలు ప్రారంభంకావాలి. అందుకు ఎన్నికల కమిషన్ రాజకీయాలకు అతీతంగా నిష్పాక్షికత, విశ్వసనీయతే ఊపిరిగా పనిచేయాలి. అప్పుడే ప్రజాస్వామ్యానికి అర్థంపర్థం ఉంటుంది. ●

## ఒక్క మాట

# పేదరికంతో పలు దేశాలు సతమతం!


ఐ.పి.రావు

గత రెండు సంవత్సరాలుగా కొవిడ్ మహమ్మారి అన్ని రంగాలతోపాటు విద్యారంగంలోనూ తీవ్రమైన అసమానతలకు కారణమైంది. ముఖ్యంగా పేద, మధ్య ఆదాయ దేశాల్లో పిల్లలు చదువు నేర్చుకునే క్రమంలో పెద్దఎత్తున పేదరికం, పలు అసంబద్ధాలు పెరగడానికి కారణం అయింది. 2022 'ది స్టేట్ ఆఫ్ గ్లోబల్ లెర్నింగ్ పావర్టీ' రిపోర్ట్ ప్రకారం కొవిడ్‌కు ముందు, నేర్చుకునే పేదరికం 54శాతం ప్రపంచవ్యాప్తంగా ఉండగా, కొవిడ్ తర్వాత ఈ పేదరికం మరింతగా పెరిగి నేడు 75 శాతానికి పెరిగింది. 10సంవత్సరాల పిల్లల్లో 70 శాతం మంది కనీసం అచ్చు పుస్తకం చదవడం,అర్థం చేసుకోకపోవడం జరుగుతుంది అని తెలిపారు. ప్రపంచదేశాల్లో అభ్యసనా సంక్షోభం మరింత తీవ్రతరం అయింది. దీంతో జీవితకాల సంపాదనలో 21 ట్రిలియన్ డాలర్లు నష్టం వాటిల్లింది. విద్య, అభ్యసన ఘోరంగా ఉంది. తక్కువ, మధ్య ఆదాయ దేశాల్లో పేదరికం పెరగడం వల్ల మూడింటిలో ఒకవంతు నేర్చుకునే పేదరికం పెరిగింది. యునెస్కో, యునిసెఫ్ వంటి సంస్థలు నివేదికల ప్రకారం 57 శాతంగా ఉన్న లెర్నింగ్ పావర్టీ నేడు 78 శాతం పెరిగింది. అనగా ప్రపంచ జిడిపిలో 17శాతం ఆదాయం నష్టం వాటిల్లింది. ముఖ్యంగా లాటిన్ అమెరికా, కరేబియన్ ప్రజలు దక్షిణ ఆసియా ప్రాంతంలో ఈ చదువుకునే పరిస్థితి క్షీణించింది. దీనికి కారణం పాఠశాలలు ఎక్కువ కాలం మూతపడటం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక ప్రజలు ఆదాయం పడిపోవడం వల్ల ఈ నేర్చుకునే పేదరికం ఆకాశాన్ని తాకింది. ఆఫ్రికా దేశాల్లో 84 శాతంపైబడి ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ అంశాలు అన్ని 'ఎమర్జింగ్ డేటా' విశ్లేషణ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా బహిర్గతం అయింది. అయితే సబ్‌సహారా ప్రాంతంలో కొంతమేరకు బాగానే ఉన్నట్లు తెలుస్తోంది. ప్రతి పిల్లవాడిని పాఠశాలలో ఉంచాలి. తరచూ అభ్యసనా స్థాయిలు పరీక్షించి, మెరుగైన ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలి. బోధనా ప్రాముఖ్యత పెంచాలి. నూతన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానతో ముందుకుసాగాలి. వివిధస్థాయిల్లో అసమానతలు, అంతరాలు తొలగించాలి. విద్య వివిధమార్గాల ద్వారా 'ట్రాన్స్‌ఫర్మేషన్' జరగాలి. దీనికి అనుగుణంగా డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేసి, విద్యార్థులకు ముఖ్యంగా పాఠశాలలకు అందుబాటులోకి తేవాలి. ఇక భారతదేశంలో 'దాల్‌బర్గ్' రిపోర్ట్ ప్రకారం సుమారు 40 శాతం విద్యార్థులకు డిజిటల్ లెర్నింగ్ అందుబాటులో లేదు అని తెలిపింది. అయితే వాట్సాప్ అందుబాటులో ఉంది. భారత్ నెట్, తెలంగాణ ఫైబర్ గ్రిడ్ మంచి ఫలితాలు ఇస్తున్నాయి. ప్రస్తుతం భారత్ నెట్ ఆధ్వర్యంలో సుమారు 1,80,000 గ్రామాలు నెట్‌వర్క్ కలిగి ఉన్నాయి. స్వయంప్రభ ద్వారా 2017లో 34 'డైరెక్ట్ -టు-హోం' విద్యా సమాచారం అందిస్తున్నారు. అదే సమయంలో నేషనల్ డిజిటల్ లైబ్రరీ దీక్ష యాప్ ద్వారా కరికులం అందుబాటులోకి వచ్చింది. ఇన్ని ఏర్పాట్లు చేసినా భారతదేశంలో నేటికీ 22 శాతం పాఠశాలలకే నెట్‌వర్క్ సామర్థ్యం, సదుపాయాలు కలిగి ఉన్నాయి. నేటికీ గ్రామాల్లో 29శాతం మాత్రమే బ్రాండ్ బ్యాండ్ సౌకర్యాలు కలిగి ఉండగా, నగరాల్లో 93 శాతం ఈ సౌకర్యాలు కలిగి ఉన్నాయి. ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు నూతన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో బోధనాభ్యసనా ప్రక్రియలు మరింతగా మెరుగుపరుచుకోవాలి. ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు చేరుకోవాలి. ప్రపంచంలో అత్యున్నత స్థాయికి, చేరుకోవడానికి వివిధ రకాల అంతరాలను నిర్మూలించుకుని,సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు చేరుకోవాలి. అదే సమయంలో ప్రభుత్వాలు విద్యారంగానికి ఎక్కువనిధులు మంజూరుచేయాలి. దేశ జిడిపిలో ఆరుశాతం నిధులు ఇకనైనా కేటాయించాలి. భవిష్యత్తు తరాలకు అవసరమైన విద్య, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను తయారు చేసే విధానం అమలు చేయాలి. ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టాలి. లైబ్రరీ లేబరేటరీ సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. కొవిడ్ కాలంలో కర్ణాటక రాష్ట్రంలో 'టమ్‌కర్' వంటి స్వచ్ఛంద సంస్థలు విద్యార్థులకు చక్కటి విద్యాబోధన సౌకర్యాలు అందించారు. ఆవిధంగా దేశవ్యాప్తంగా పలుస్వచ్ఛంద సంస్థలు విద్యాభివృద్ధికి కృషి చేయాలి. గిరిజన, వెనుకబడిన ప్రాంతాల్లో ప్రజలకు విద్య అందించేందుకు ముందుకు రావాలి. అప్పుడు మాత్రమే వంద శాతం అక్షరాస్యత సాధించుటకు వీలుకలుగుతుంది. వచ్చే శతాబ్ది ఉత్సవాలు భారత స్వాతంత్ర్య వేడుకలు నాటికైనా ప్రభుత్వాలు, ప్రజలు కలిసి నూరుశాతం అక్షరాస్యత సాధించుటకు మార్గాలు ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలి. ●

# భారత కీర్తిపతాక డాక్టర్ అబ్దుల్‌కలాం

డాక్టర్ దేవులపల్లి పద్మజ

దేశానికి తొలి మిసైల్ అందించిన అబ్దుల్ కలాం తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరంలో ఒక తమిళ ముస్లిం కుటుంబంలో 1931 అక్టోబరు 15న జన్మించారు. తండ్రి జైన్ లబ్దీన్ ఒక పడవ యజమాని, తల్లి ఆషియమ్మ ఒక సాధారణ గృహిణి. చిన్నతనం నుండే కుటుంబ సహాయములకై కలాం పనిచేసేవారు. పాఠశాల విద్య తరువాత వారు వార్తాపత్రికలు పంపిణీ చేసేవారు. కలాం కుటుంబంలో చివరి వాడు కావటం వలన తల్లిదండ్రులకు చేరిక ఎక్కువగా ఉండేది. బాల్యం నుండే కష్టపడి కుటుంబ భారాన్ని మోయడానికి స్వచ్ఛందంగా పనిచేసే తత్వం కలిగివుండేవారు. విద్యలో ఎప్పుడూ ఏదో నేర్చుకోవాలనే తపనతో వుండేవారు. విద్యార్థిగా సత్ప్రవర్తన కలిగివుండి ఉపాధ్యాయులు చెప్పిన మాటకు గౌరవించి నడుచుకునేవారు. రామనాథపురం స్వార్జ్ మెట్రిక్యులేషన్ స్కూలులో పాఠశాల విద్యపూర్తి చేశాక, తిరుచిరాపల్లిలోని సెయింట్ జోసెఫ్స్ కళాశాలలో భౌతిక శాస్త్రంలో 1954వ సంవత్సరంలో పట్టా పొందారు. 1955లో మద్రాసులో ఏరోస్పేస్ ఇంజినీరింగ్ విద్యనభ్యసించుటకు ప్రవేశం పొందారు. అందులో వారు చేస్తున్న పనిలో పురోగతి లేకపోవుట వలన డీన్ అసంతృప్తి, మూడు రోజుల గడువు విధించి, పూర్తి చేయకపోయినట్లయితే స్కాలర్‌షిప్ రద్దు చేస్తానని బెదిరించగా, ఎంతో శ్రమకోర్చి ప్రాజెక్టు పూర్తిచేసి, డీన్ సంతోషపడేలా చేశారు. యుద్ధ పైలట్ కొరకు ప్రవేశపరీక్ష రాసి అందులో ఉత్తీర్ణత సాధించలేకపోయారు. మద్రాస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి పట్టాపొందిన తరువాత 1960లో డి.ఆర్.డి.వోలో ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఎస్టాబ్లిష్మెంట్ శాస్త్రవేత్తగా చేరారు. వారు భారత సైన్యం కోసం ఒక చిన్న హెలికాప్టర్ చేయడంద్వారా తమ వృత్తిని ప్రారంభించారు. 1969లో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థలో (ఇస్రో) చేరి, మొట్టమొదటి స్వదేశీ ఉపగ్రహ వాహనం (ఎస్.ఎల్.వి-3) ప్రయోగానికి డైరెక్టర్‌గా పనిచేశారు. 1970 సంవత్సరం జులైలో ఈ వాహనం రోహిణీ ఉపగ్రహాన్ని భూమి దగ్గర కక్ష్యలో విజయవంతంగా ప్రవేశపెట్టింది. ఇస్రోలో పనిచేయడం తన జీవితంలో అతిపెద్ద విజయాలలో ఒకటిగా కలాం పేర్కొన్నారు. 1970-1990 మధ్యకాలంలో పోలార్ ఎస్.ఎల్.వి, ఎస్. ఎల్. వి-3 ప్రాజెక్టుల అభివృద్ధికి కృషి చేశారు. 1982వ సంవత్సరంలో డీఆర్డీవో డైరెక్టరుగా బాధ్యతలు స్వీకరించి గైడెడ్ మిస్సైల్స్ అయిన అగ్ని, పృథ్వీ మిస్సైళ్లను అభివృద్ధి చేసి ప్రయోగించడంలో కీలక పాత్ర పోషించారు. ఈయనకు తొలి మిస్సైల్ మ్యాన్' అనే పేరుకూడా ఉంది. జులై 1992 నుండి డిసెంబరు 1999 మధ్య ప్రధానమంత్రి శాస్త్రీయ సలహాదారుగా డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ముఖ్యకార్యదర్శిగా పనిచేశారు. ఇదే సమయంలో జరిపిన పోఖ్రాన్-2 అణుపరీక్షలలో కలాంరాజకీయ, సాంకేతిక పాత్ర పోషించారు. ఈ అణు పరీక్షతో భారతదేశాన్ని అణ్వస్త్రరాజ్యాల సరసన చేర్చి ఘనత వహించారు. కలాంగారి అత్యంత ఇష్టమైన వృత్తి ఉపాధ్యాయవృత్తి. విద్యార్థులకు, పరిశోధకులకు నిరంతరం ఉత్తేజకరమైన సూచనలు, సలహాలు ఇస్తూ మార్గదర్శకంగాను, ప్రయోగాత్మకంగాను ఉండేవారు. దేశ భవిష్యత్తుకు నిత్యం కలలు కనేవారు. ఆ కలలు సాకారం చేసుకునేందుకు నిరంతరం కృషి చేసేవారు. వీరు అనేక రచనలు చేశారు. ఇండియా-2020, ఇగ్నైటెడ్ మైండ్స్, ఇడియా-మై డ్రీం, ఎన్విజినింగ్ ఎన్ ఎంపవర్డ్ నేషన్ వంటి ప్రభావవంతమైన రచనలు చేశారు. వీరు వింగ్స్ ఆఫ్ ఫైర్, సైంటిస్ట్ టు ప్రెసిడెంట్, ఎటర్నల్ క్వెస్ట్, ది విజనరీ ఆఫ్ ఇండియా వంటి జీవిత చరిత్రలు రాసి దేశానికి మార్గదర్శకంగా నిలిచారు. డా.ఎ.పి.జె అబ్దుల్ కలాంకు 1981లో పద్మ భూషణ్, 1990లో పద్మ విభూషణ్, 1997లో భారతరత్న వంటి భారతదేశ అత్యున్నత పురస్కారాలు వరించాయి. అలాగే దేశంలో ఉన్న విశ్వవిద్యాల యాలలో కనీసం 30విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేశాయి. కలాం ఆజన్మ బ్రహ్మచారి. క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చేవారు. జన్మరీత్యా ముస్లిం కుటుంబానికి చెందినప్పటికీ భగవద్గీతను కూడా పఠించేవారు. శాంతికాముకుడిగా పేరుగాంచారు. వారు తమకు ముగ్గురు తల్లులు అని గర్వంగా చెప్పుకునేవారు. ఒకరు జన్మనిచ్చిన తల్లి, మరొకరు భారత సంగీతానికి అమ్మ అని పిలువబడే ఎం.ఎస్.సుబ్బలక్ష్మి, మరొకరు ప్రపంచానికి తల్లిగా పిలువబడే మదర్ థెరిస్సా. 'భారత రత్న అవార్డుతీసుకునే సమయంలో తన తలపై ప్రేమగా నిమిరిన ఎం.ఎస్. సుబ్బలక్ష్మి గారిని ఎన్నటికీ మరువలేను' అన్నారు. 'దేశం కాని దేశంలో పుట్టి, మన దేశంలో నలభై ఏళ్లపాటు అమూల్య సేవలందించిన మహనీయురాలు మథర్ థెరిస్సా' అని శ్లాఘించేవారు. వీరు దేశ ప్రథమ పౌరుడిగా 2002 జులై 18 ఎన్నికైనారు. జులై 25వ తేదీన రాష్ట్రపతి భవన్‌లో భారత 11వ రాష్ట్రపతిగా అడుగిడి సమర్థవంతంగా పనిచేశారు. వీరు ఈ ఎన్నికలో అధికార పక్షంతోపాటు, ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ వారు కూడా మద్దతు నిచ్చారు. కలాంగారు షిల్లాంగ్‌లోని ఎ.ఐ. ఎం.లో జులై 27,2015న విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తీవ్రమైన గుండెపోటుకు గురై భౌతికదేహాన్ని విడిచారు. వీరి మరణం దేశానికి తీరనిలోటు. వీరి పూర్తి పేరు అవుల్ ఫకీర్ జైనుల్లాబ్దీన్ అబ్దుల్ కలాం. ●



నేడు అబ్దుల్ కలాం జయంతి

## ప్రపంచంలో 63 కోట్లకు చేరువగా వైరస్ బాధితులు

### 65.58 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, అక్టోబరు 14:** ప్రపంచదేశాల్లో కరోనాకేసులు క్రమేపీ పెరుగుతూ వస్తున్నాయి. శుక్రవారం నాటికిప్రపంచ వ్యాప్తంగా 62.90 కోట్లమందికి కరోనాసోకి65.58 లక్షలమంది చనిపోయారు. మరో 38,601 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 60.81 కోట్లకుపైగా నమోదుకాగా మరో 38,601 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 60.81 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.43 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.09 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.29 లక్షలమంది చనిపోయారు. మరో 10,040 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.34 కోట్లకుపైగా నమోదుకాగా 56.58 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 11.71 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.46 లక్షలమంది చనిపోయారు. మరో 7775 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.23 కోట్లకుపైగానమోదయ్యాయి. మరో 32.71 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.15 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 14.83 లక్షలమంది చనిపోయారు. మరో 9492 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.55 కోట్లకుపైగా నమోదుకాగా మరో 45.04 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 6.42 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.31 లక్షలమంది చనిపోయారు. మరో 10,198 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.25కోట్లకుపైగానమోదుకాగా మరో 3.48 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనాబాధితులుండగా వారిలో 2,57,732 మంది చనిపోయారు. రికవరీలు 1.20కోట్లవరకూ ఉన్నాయి. మరో 4.02 లక్షలమంది కరోనాతో సతమతం అవుతూ ఆసుపత్రుల్లో చేరారు. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.25 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 21,273 మందిచనిపోయారు. రికవరీలు 1.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.60 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు.



### నలుగురు పిల్లలకు మించి ఉంటే

## ప్రభుత్వ పథకాలు రద్దు

### ఆదేశాలు జారీ చేసిన మణిపూర్ ప్రభుత్వం

**గౌహతి, అక్టోబరు 14:** మణిపూర్‌లో నలుగురు పిల్లలకంటే ఎక్కువ మంది ఉన్న కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు నిలిపివేస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన జారీ చేసింది. నలుగురు పిల్లల కంటే ఎక్కువ ఉన్న కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు రద్దు చేయాలని మణిపూర్ రాష్ట్ర జనాభా సంస్థ ఒక ఆర్డినెన్స్ తీసుకువచ్చింది. ఈ తీర్మానాన్ని ముఖ్యమంత్రి ఎన్ బీరేన్ సింగ్ ఆధ్వర్యంలో కేబినెట్ ఆమోదించింది. నలుగురు పిల్లలకు మించి ఉన్న కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ప్రయోజనాలు అందవని మణిపూర్ జనాభా సంస్థ తీసుకున్న నిర్ణయాన్ని ప్రస్తుతం అమల్లోకి తీసుకువచ్చింది. ప్రైవేట్ పాపులేషన్ కమిషన్ చేసిన తీర్మానాన్ని రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. మణిపూర్‌లో 2001లో 22.93 లక్షల జనాభా ఉండగా, 2011 జనాభా లెక్కల ప్రకారం 28.56లక్షలు పెరిగింది. పొరుగునున్న అస్సాం రాష్ట్రం ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్న దంపతులు, ఒంటరిగా ఉన్న వారైనా 2021, జనవరి 1 నుండి ఇద్దరికి మించి పిల్లలు ఉండకూడదని ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలు రాష్ట్రంలో బయటి నుంచి వచ్చినవారిని ఏరివేసే ప్రక్రియలా ఉందంటూ బిజెపి ఎమ్మెల్యే కుముక్‌చామ్ జైకిషన్ ఆరోపించారు. అధికారిక లెక్కల ప్రకారం మణిపూర్ పర్వత ప్రాంత జిల్లాల్లో 1971 నుండి 2001 వరకు 153.3 శాతం ఉందని, 2001 నుండి 2011 వరకు 250 శాతానికి పెరిగిందని ఈ పరిస్థితిని తీవ్రంగా పరిగణించాల్సి ఉందన్నారు.



## అధ్యక్ష ఎన్నికల ఓటర్ల జాబితాలో 500 పేర్లు తొలగింపు

### ఉన్న జాబితాల్లో చిరునామాలు, ఫోన్ నెంబర్లు కూడా గల్లంతు

### కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి శశిథరూర్ వర్గం ఫిర్యాదులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికలకు పోలింగ్ తేదీ సమీపిస్తున్న కొద్దీ పార్టీలో లుకలుకలు బయటకు వస్తున్నాయి. శశిథరూర్ వర్గం తమ నాయకుడు నామినేషన్ వేసేనాటికి ఎన్నికల ఓట్ల జాబితాలో 500 పేర్లను తొలగించారని పార్టీ ఎన్నికల అధారిటీకి ఫిర్యాదులుచేసింది. నామినేషన్ వేస్తున్న సమయంలోనే ఎవరెవరు ఓటింగ్‌లో పాల్గొంటున్నారన్నది జాబితా థరూర్‌కు ఇచ్చారు. వీటిలో చిరునామాలు, ఫోన్‌నెంబర్లుకానీ ఏమీ లేవని విమర్శలు వచ్చాయి. దీనితో థరూర్ వర్గం సిఇసిని సహకరించాలనికోరింది. ఈనెల ఐదవ తేదీ ఎన్నికలఅథారిటీ రెండోజాబితాను ఇచ్చింది. ఆసక్తికరమైన అంశం ఏమిటంటే ఈ జాబితాలో సుమారు 500 మందిపేర్లు లేవు. తొలిజాబితాలో ఈపేర్లు అన్నీ ఉన్నాయి. అందుకుబదులుగా అదనపు పేర్లు 600వరకూ వచ్చాయి. ఈనెల 13వ తేదీ ఢిల్లీపిసిసి కార్యాలయంలో మాట్లాడిన శశిథరూర్ ఈ జాబితాలపై ఉన్న సమస్యలను కూడా ప్రస్తావించారు. ఎవ్వరిపేర్లువద్దకూడా సమగ్ర చిరునామాలు, కనీసం మొబైల్‌నెంబర్లు కూడా లేవని అన్నారు. కొందరిపేర్లు ఉన్నా ఫోన్‌నెంబర్లు, చిరునామాలు లేవని దీనివల్లనే వారిని సంప్రదించడం కూడా కష్టం అయిందని అన్నారు. అయితే తానెవ్వరిమీద ఫిర్యాదులుచేయడంలేదని, ఎదురవుతున్న సమస్యలు మాత్రమే ప్రస్తావించానని, జాబితాల్లో ఉన్న తప్పులు ఎన్నికల అథారిటీ దృష్టికి తెస్తున్నట్లు తెలిపారు. పార్టీకి గత 22 ఏళ్లుగా సంస్థాగత ఎన్నికలు జరగనందున ఈసారి ప్రజాస్వామ్య యుతంగా జరుగుతాయనే భావిస్తున్నట్లు తెలిపారు. ఆయన ప్రచారం విభాగంమేనేజర్ సల్మాన్ అనీస్‌సోజ్ మాట్లాడుతూ వివిధ స్థాయిల్లో ప్రతినిధుల జాబితాలపై కూడా ఫిర్యాదులు వచ్చాయని, కొన్ని పరిష్కరించుకోగలిగామని, కొన్ని కాలేదని అన్నారు. కేంద్ర ఎన్నికల అథారిటీ దృష్టికి తీసుకెళ్లామని కూడా అనీస్ చెప్పారు. ఈ లోపాలవల్లనే కాంగ్రెస్ అభ్యర్థి శశిథరూర్ టీమ్ అందరినీ కలుసుకోలేకపోతోందని పేర్కొంటున్నారు. గడచిన ఏడురోజుల్లోనే ఖర్గే 25 కాంగ్రెస్ రాష్ట్ర విభాగాలను కలిసారని, శశిథరూర్ కేవలం ఐదు యూనిట్లను మాత్రమే కలుసుకోగలిగారు. చివరి రెండురోజుల్లో థరూర్ పాట్నా, భోపాల్; లక్నోలకు వెళ్లనున్నారు. తిరువనంతపురానికి వచ్చి ఆయన తన ఓటుహక్కు వినియోగించుకుంటారు. అలాగే ఖర్గే భువనేశ్వర్, చెన్నైలకు వెళ్లి అక్కడినుంచి నేరుగా ఢిల్లీకి వెళతారని చెపుతున్నారు. అయితే ప్రచారంలో ఎక్కువగా ఖర్గేకే మొగ్గుచూపిస్తున్నారు. హైకమాండ్ ఆశీస్సులు కూడా ఆయనకే ఎక్కువ ఉన్నట్లు స్పష్టం అవుతోంది. ఇదే అంశాన్ని థరూర్‌సైతం ఇటీవల స్పష్టంచేసారు. ఢిల్లీ పిసిసి కార్యాలయానికి తాను వెళ్లినపుడు కేవలం 20 మంది మాత్రమే అక్కడ ఉన్నారని, అలాగే కొన్ని రాష్ట్రాల్లో పిసిసి చీఫ్‌లు కూడా తనను కలుసుకునేందుకు ఆసక్తిని చూపించలేదని థరూర్ అన్నారు. ఖర్గేపట్ల చూపించిన వైఖరి తనపట్ల కనిపించలేదని ఇవేమీ ఫిర్యాదులు కాదని, నేతల్లో వెలుగుచూస్తున్న వైఖరిని స్పష్టంచేస్తున్నట్లు తెలిపారు. అలాగే చెన్నైలో కూడా ఖర్గేపర్యటనకు తన పర్యటనలో ఉన్న తేడాలు వెల్లడించారు. గతవారంలో తాను చెన్నైకు వెళ్లినపుడు 700 మందికిపైగా ప్రతినిధులున్న రాష్ట్రంలో కేవలం వేళ్లపై లెక్కపెట్టగలిగిన వారు మాత్రమే ఉన్నారని, అదికూడా వారంతా సామాన్య పౌరులేనని థరూర్ వర్గం నేతలు ఆరోపించారు. అయితే తానేమీ వెనక్కి తగ్గనని గెలిచినా ఓడినా తాము బరిలోనే నిలుస్తామని అన్నారు. ఆయన ఎన్నికల్లో గెలవకపోయినా ఆయనకు ఎన్నికల్లో లభించే ఓట్లు ప్రామాణికంగా నిలుస్తాయన్నారు. 1997లో నిర్వహించిన పోలింగ్‌లో శరద్‌పవార్‌కు 12శాతం ఓట్లు వచ్చాయి. అలాగే ఇపుడు శశిథరూర్‌కుసైతం 12శాతం ఓట్లు లభించినట్లయితే ఆయనపట్ల పార్టీలో ఆదరణ ఉన్నట్లేనని చెపుతున్నారు. ఆనాడు సీతారామ్‌కేసరిపై పవార్‌పోటీచేస్తే 12శాతం ఓట్లుసాధించారు. పార్టీలో మార్పులురావాలని, సంస్కరణలు రావాలని కోరుతున్న దేశవ్యాప్త నేతలు ఈ ఎన్నికల్లో మార్పులు వస్తాయనే భావిస్తున్నట్లు థరూర్ టీమ్ చెపుతోంది. అందుకు అనుగుణంగానే ఈ ఎన్నికల్లో తాము గెలిచినా గెలవకపోయినా గత ఎన్నికల్లో పవార్‌సాధించిన 12శాతం ఓట్లకంటే మరిన్ని ఎక్కువ ఓట్లు లభిస్తాయని థరూర్ వర్గీయులు పేర్కొంటున్నారు.



### అణుజలాంతర్గామి నుంచి బాలిస్టిక్ క్షిపణి ప్రయోగం విజయవంతం

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** అణుశక్తితో నడిచే జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిహాంత్‌శుక్రవారం బంగాళాఖాతంనుంచే నిర్వహించిన బాలిస్టిక్ క్షిపణి ప్రయోగం విజయవంతం అయింది. అత్యధిక ఖచ్చితత్వంతో ఈప్రయోగం విజయవంతం అయిందన్నారు. భారత దేశంయొక్క వ్యూహాత్మక అణుయుద్ధ సామర్థ్యాలను ఈ ప్రయోగం చాటిచెప్పిందని రక్షణశాఖ వెల్లడించింది. శుక్రవారం ఐఎన్ఎస్ అరిహాంత్ జలాంతర్గామి నుంచి ప్రయోగించగలిగే శక్తివంతమైన బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించిందని రక్షణరంగ ఉన్నతాధికారులు తెలిపారు. నిర్వహణ పరంగాను, సాంకేతికత పరంగాను అన్ని పారామీటర్లు నిర్దిష్టంగా పని చేసాయని ప్రకటనలో వివరించారు. భారత్‌కు చెందిన అణుశక్తివంతమైన బాలిస్టిక్ క్షిపణి ప్రయోగ సబ్‌మెరైన్ కార్యాచరణను అత్యంత నిశితంగా పరిశీలించి మరీ ప్రయోగించారు. ఇందుకు ఐఎన్ ఎస్ అరిహాంత్ వేదికగా నిలిచింది. అణ్వాయుధాలను పూర్తిగా నిర్మూలించేందుకు వీలుగా భారత్ అణునిరాయుధీకరణ కార్యాచరణపై ప్రపంచ వ్యాప్తంగా విస్తృత ప్రాతిపదికన తన వాణిని వినిపిస్తున్న భారత్ ఇతర దేశాలకు సమాంతరంగా అణు సాయుధ సామగ్రిని పెంచుకోక తప్పడంలేదు.

## ఉక్రెయిన్‌ను నాటోలో చేర్చుకుంటే మూడో ప్రపంచ యుద్ధమే

### పశ్చిమ దేశాలకు రష్యా మరోసారి హెచ్చరిక

**మాస్కో, అక్టోబరు 14:** ఉక్రెయిన్‌ను నాటోలో చేర్చుకుంటే మూడో ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందని రష్యా సెక్యూరిటీ కౌన్సిల్ డిప్యూటీ సెక్రటరీ అలెగ్జాండర్ వెన్డిక్టోవ్ హెచ్చరించారు. రష్యా ప్రభుత్వ వార్తా సంస్థ టాస్ ఏజెన్సీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ హెచ్చరిక చేశారు. ఈ విషయం ఉక్రెయిన్ పాలకులకు బాగా తెలుసని ఆయన అన్నారు. ఉక్రెయిన్‌కు సాయం చేసే దేశాలను యుద్ధంలో పాలుపంచుకుంటున్నట్లుగానే పరిగణిస్తామని మరోసారి స్పష్టం చేశారు. ఉక్రెయిన్ నుంచి ఇటీవల ఆక్రమించిన నాలుగు భాగాలను రష్యాలో విలీనం చేస్తున్నట్లు పుతిన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాము ఒంటరిగా రష్యాను ఢీకొనలేమన్న ఆందోళన ఉక్రెయిన్ పాలకుల్లో నెలకొంది. దాంతో, నాటోలో చేర్చుకోవాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పశ్చిమదేశాలను పదేపదే వేడుకుంటున్నారు. తమను త్వరగా నాటో సైనిక కూటమిలో చేర్చుకోవాలని ఇటీవల మరోసారి విజ్ఞప్తి చేశారు. నాటోలో ఉక్రెయిన్‌ను చేర్చుకుంటే కూటమిలోని దేశాలు ప్రత్యక్షంగా రష్యాతో తలపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. దాంతో, అది మూడో ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందనడంలో అతిశయోక్తేమీలేదు. నాటో పుట్టు పూర్వోత్తరాలు పరిశీలించినా..ఆ కూటమి ప్రధాన లక్ష్యం యూరప్ ప్రాంతంలో రష్యాను కట్టడి చేయడమే. రష్యాను అదుపులో ఉంచగలిగితే ప్రపంచంలో నాటో కూటమిని సవాల్ చేయడం ఎవరి వల్లా కాదని అమెరికాసహా కూటమిలోని పశ్చిమదేశాలు అంచనా వేస్తున్నాయి. ఇక మూడో ప్రపంచ యుద్ధం వాస్తవంగా జరిగితే..ఇక ఆ తర్వాత యుద్ధాలేమీ ఉండవు. అది కచ్చితంగా అణు యుద్ధమే అవుతుంది.



రష్యా వద్ద శక్తివంతమైన అణుబాంబులతోపాటు వాటిని ప్రపంచంలోని ఏ మూలకైనా మోసుకుపోగల ఖండాంతర క్షిపణులున్నాయి. అంతేగాక సాక్షాత్తూ అమెరికాపైనే సముద్ర మార్గంలోనూ అణుబాంబులతో విరుచుకుపడగల అణు జలాంతర్గాములు రష్యా వద్ద ఉన్నట్లు భావిస్తున్నారు. అత్యంత శక్తివంతమైన ఆయుధ సంపత్తి ఉన్న అమెరికా, రష్యాల మధ్య యుద్ధమే గనుక సంభవిస్తే ఈ భూ ప్రపంచంపై మానవజాతి అంతరించిపోయే ప్రమాదముంది.

## పంజాబ్ సరిహద్దుల్లో పాకిస్థాన్ డ్రోన్ కూల్చివేత

**అమృత్‌సర్, అక్టోబరు 14:** పంజాబ్‌లోని పాకిస్థాన్ సరిహద్దువైపునుంచి డ్రోన్లు దూసుకువస్తుండటాన్ని గమనించిన సరిహద్దుభద్రతాదళం సిబ్బంది 17 రౌండ్లు కాల్పులుజరిపారు. పాకిస్థాన్‌వైపునుంచి తెల్లవారుఝామున 4.30 గంటలకు ఒక డ్రోన్ వస్తుండటాన్ని గుర్తించినట్లు గస్తీ బృందం ప్రకటించింది. భారత్‌సరిహద్దులోనికి వచ్చినవెంటనే కాల్పులుజరిపి డ్రోన్‌ను నేలకూల్చారు. షాపూర్ సరిహద్దు ఔట్‌పోస్టు సమీపంలోనే సిబ్బంది 17 రౌండ్లు కాల్పులుజరిపారు.

అలాగే వాతావరణంలో మరింత వెలుతురును గుర్తించేందుకువీలుగా లైటింగ్ బాంబులు కూడాప్రయోగించారు. ఎందుకంటే ఆప్రాంతం మొత్తం చీకటి మయంగా ఉండటంతో లైటింగ్‌కోసం బాంబులువేసారు. వెలుతురులో డ్రోన్ కనిపించినవెంటనే కూల్చివేసారు. డ్రోన్‌కు ఒక పెద్ద తాడును కట్టి ఉంచారు. దీనితో వెంటనే గాలింపుచర్యలను కూడా ముమ్మరంచేసారు. బిఎస్ఎఫ్ డైరెక్టర్‌జనరల్ పంకజ్‌కుమార్‌సింగ్



మాట్లాడుతూ డ్రోన్ల ముప్పును ముందే పసిగట్టిన సిబ్బంది అప్రమత్తంతో వ్యవహరించారన్నారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లతో భారత్‌కు సరిహద్దు ఉంది. మొత్తం పంజాబ్‌సరిహద్దు 553 కిలోమీటర్లుగా ఉంది. ఈ తీరం మొత్తం బిఎస్ఎఫ్ గార్డులు పహారా కాస్తున్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 2675, మృతులు 7

### దేశంలో మొత్తం కరోనా బాధితులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్14:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2675 కేసులు నమోదయ్యాయి. ఏడుగురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,23,997కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,68,557 మంది కోలుకోగా 26,583మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,857కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.



### జ్ఞానవాపి మసీదు కేసులో శివలింగానికి కార్బన్ డేటింగ్‌కు అనుమతించబోమన్న

## వారణాసి కోర్టు

**వారణాసి, అక్టోబరు 14:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసిలో గల జ్ఞానవాపి మసీదు కేసులో వారణాసి కోర్టు శుక్రవారం కీలక తీర్పు వెల్లడించింది. ఆ మసీదు ప్రాంగణంలో బయటపడ్డ శివలింగానికి కార్బన్ డేటింగ్ పరీక్ష (ఏ కాలంనాటిదో తెలుసుకునేందుకు చేసే కార్బన్ పరీక్ష) నిర్వహించాలని కోరుతూ వేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. జ్ఞానవాపి మసీదు విషయంలో కోర్టులో పలు పిటిషన్లు దాఖలు చేసిన నలుగురు హిందూ మహిళా భక్తులు శివలింగానికి కార్బన్ పరీక్ష జరిపించాలని కోరుతూ ఓ పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. హిందూ మహిళా భక్తులు వేసిన పిటిషన్‌పై అభ్యంతరాలుంటే తెలపాలని మసీదు కమిటీని వారణాసి కోర్టు కోరింది.

## ఎన్నికల బాండ్లపై కేంద్రం స్పందించాల్సిందే

### పిటిషనర్ల సవాల్‌పై కేంద్రానికి సుప్రీం సూచనలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** ఎన్నికల బాండ్లు ఎక్కడినుంచి వస్తున్నాయి? ఈ బాండ్లరూపంలో విరాళాలు స్వీకరణలో పారదర్శకత ఉందా అన్నఅంశంపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. రాజకీయ పార్టీలకు విరాళాలుగా వస్తున్న సొమ్ము ఎన్నికల బాండ్ల రూపంలో వస్తోందని, ఈసొమ్ము ఎక్కడినుంచి వస్తోంది? మూల వనరులు ఏమిటన్న అంశంపై ప్రభుత్వం వద్ద నిర్దిష్టమైన సమాచారం ఉందా అని సుప్రీంకోర్టుప్రశ్నించింది. ఈ వ్యవస్థ పారదర్శకంగా ఉందా? ఎక్కడినుంచి సొమ్ములు వస్తు న్నాయనేందుకు సమాచారం ఇవ్వగలరా అని జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ బివి నాగరత్నలతో కూడిన బెంచ్ కేంద్రాన్ని ప్రశ్నించింది. బాండ్ల రూపంలో స్వీకరిస్తున్న సొమ్ముకు పూర్తి పారదర్శకత ఉందని, నల్లధనం లేదా లెక్కలుతేలని సొమ్మును ఈ బాండ్లరూపంలో తీసుకురాలేమని సొలిసిటర్‌జనరల్ తుషార్‌మెహతా ప్రభుత్వం తరపున సమాధానం ఇచ్చారు. హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు తేదీలు ప్రకటించిన వెనువెంటనే సుప్రీంనుంచి ఈ వ్యాఖ్యలురావడం ప్రాధాన్యత సంతరించుకుంది. సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్‌పిటిషనర్లతరపున వాదనలు వినిపించారు. స్వేఛాయుతమైన, నిష్పాక్షిక ఎన్నికలు 324వ అధికరనం కింద నిర్వహించేందుకు ఈ స్కీం విఘాతం కలిగిస్తోందని అన్నారు. ప్రతిరాష్ట్రం ఎన్నికలకుముందు ఎన్నికల బాండ్లను జారీచేస్తున్నారని సీనియర్ న్యాయవాది ప్రశాంత్‌భూషణ్ అన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరుగుతున్నాయని న్యాయమూర్తులు అడిగిన ప్రశ్నకు శుక్రవారం గుజరాత్; హిమాచల్‌ప్రదేశ్‌ల ఎన్నికల షెడ్యూలు విడుదలవుతుందని భూషన్ స్పందించారు. రాజ్యాంగంలోని 324 అధికరణాన్ని ఈ ఎన్నికల బాండు ప్రభావితంచేస్తున్నాయని, సమగ్ర ధర్మాసనం ఈ బాండ్లకేసు విచారణ చేయాలని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో స్వేఛ, నిష్పాక్షిక ఎన్నికలే కీలకమని రాజకీయ పార్టీలకు నిధు లు అందించడం, తద్వారా స్వేచ్ఛగా ఓటు హక్కు వేయడాన్ని ప్రలోభాలకు గురిచేయడమేనని అన్నారు. సమగ్ర ధర్మాసనానికి బదిలీచేయడం అనేది చీఫ్‌జస్టిస్ పరిధిలోనిదని అన్నారు. ఈస్కీంను సవాల్‌చేస్తూ దాఖలయిన పిటిషన్లలో మూడు కీలక అంశాలు ముడిపడి ఉన్నాయని



ప్రశాంత్‌భూషణ్ పేర్కొన్నారు. ఎన్నికల బాండ్ల కాలపరిమితి, చెల్లుబాటుపైనా పిటిషనర్లు సవాల్‌చేసారు. సమాచార హక్కుచట్టంపరిధిలో రాజకీయ పార్టీలను ఈ అంశంపె ప్రశ్నించవచ్చా లేదా అనేది కూడ ఆస్పష్టంచేయాలని కోరారు. విదేశీవరిహారాలక్రమబద్ధీకరణ చట్టానికి వెను వెంటనే చేసిన సవరణలపైనా విచారణ జరపాలని కోరారు. ఈపిటిషన్లను విచారించేందుకు సమగ్ర దర్మాసనానికి నివేదించాలని అత్యవసర విచారణచేయాలని పిటిషనర్ తరపున్యాయవాదులు కపిల్‌సిబాల్ పట్టుబట్టారు. అయితే ఏడేళ్లనుంచి పెండింగ్‌లో ఉన్న ఈపిటిషన్‌ను జనవరిలో విచారిస్తామని జస్టిస్ గవాయి సూచించారు. పిటిషనర్ల తరపు వాదనలు విన్నతర్వాత డిసెం బరు ఆరవ తేదీ విచారణ చేసేందుకు నిర్ణయించింది.

## ఆస్ట్రేలియాలో భారత విద్యార్థిపై కత్తితో దాడి

### 11 కత్తిగాట్లతో చికిత్స పొందుతున్న యుపి విద్యార్థి

**లక్నో, అక్టోబరు 14:** ఆస్ట్రేలియాలో భారత్‌కు చెందిన పిహెచ్‌డి విద్యార్థిపై ఓ దుండగుడు కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన శుభంగార్గ్(28) ఐఐటి పూర్తి చేసిన తర్వాత సిడ్నీలోని న్యూసౌత్ వేల్స్ యూనివర్సిటీలో పిహెచ్‌డిలో చేరారు. ఈ నెల 6వ తేదీ రాత్రి 10..30 సమయంలో ఎటిఎం నుంచి డబ్బులు తీసుకొని తిరగి వెళ్తుండగా.. ఓ వ్యక్తి అతని వెంటపడి కత్తితో బెదిరించాడు. డబ్బులు ఇవ్వాలని బెదిరించగా..శుభం నిరాకరించారు. దాంతో, ఆ ఆగంతకుడు కత్తితో శుభంపై విచక్షణారహితంగా పొడిచాడు. ఈ దాడిలో శుభం ముఖం, ఛాతి, పొట్టపై తీవ్ర గాయాలయ్యాయి. మొత్తం 11 కత్తిగాట్లు అతని శరీరంపై దిగాయి. గాయాలతోనే సమీపంలోని ఓ ఇంట్లోకి వెళ్లగా.. అతణ్ని వారు ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం శుభం పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. శుభం తల్లిదండ్రులు యుపిలోని ఆగ్రాలో ఉంటున్నారు. తండ్రి రామ్‌నివాస్ ఈ నెల 8న కుమారుడికి ఎన్నిసార్లు కాల్ చేసినా అటు నుంచి స్పందన లేదు. దాంతో, అనుమానం వచ్చిన రామ్‌నివాప్.. శుభం మిత్రులకు ఫోన్ చేశారు. దాంతో, శుభంపై దాడి జరిగిన విషయం రామ్‌నివాస్‌కు తెలిసింది. శుభం పొట్టపై తీవ్ర గాయం కావడంతో 11 గంటలపాటు శస్త్ర చికిత్స జరిగిందని ఆయన స్నేహితులు తెలిపారు. మెరుగైన వైద్యం అందేలా చూడాలని కేంద్ర, రాష్ట్ర(యుపి) ప్రభుత్వాలకు శుభం కుటుంబసభ్యులు విజ్ఞప్తి చేశారు.

## మాస్కో- ఢిల్లీ విమానానికి బాంబు బెదరింపు!

### విస్తృత తనిఖీలు జరిపిన భద్రతా సిబ్బంది


**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** మాస్కో నుంచి 400 మంది ప్రయాణికులు, సిబ్బందితో ఢిల్లీ బయల్దేరిన ఓ విమానంలో బాంబు ఉందంటూ అధికారులకు వచ్చిన బెదిరింపు ఈ మెయిల్ కలకలం సృష్టించింది. దీంతో అప్రమత్తమైన భద్రతా సంస్థలు ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భద్రతను కట్టుదిట్టం చేసి, విస్తృత తనిఖీలు చేపట్టారు. మాస్కో నుంచి ఢిల్లీ బయల్దేరిన విమానంలో బాంబు ఉందంటూ సిఐఎస్ఎఫ్‌కు గురువారం అర్ధరాత్రి ఈ మెయిల్ వచ్చింది. ఈ విమానం ఢిల్లీ ఎయిర్‌పోర్టులో శుక్రవారం తెల్లవారుజామున 3.20 గంటల ప్రాంతంలో ల్యాండ్ అయింది. బెదరింపుల నేపథ్యంలో అంతకుముందే ఎయిర్‌పోర్టులో భద్రతను పెంచారు. విమానం ల్యాండ్ అవగానే అందులోని 386 మంది ప్రయాణికులు, 14 మంది సిబ్బందిని సురక్షితంగా కిందకు దించి విస్తృత తనిఖీలు చేపట్టారు. అయితే ఈ తనిఖీల్లో అనుమానాస్పద వస్తువులేమీ కనిపించకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రస్తుతం విమానాన్ని ఐసోలేషన్‌లో ఉంచారు. ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు ఢిల్లీ పోలీసులు వెల్లడించారు. ఇటీవల భారత గగనతలంలోకి వచ్చిన ఓ ఇరాన్ విమానానికి కూడా ఇలాంటి బెదిరింపులే వచ్చిన విషయం తెలిసిందే. మన గగనతలం మీదుగా ఎగురుతున్న ఇరాన్ విమానంలో బాంబు ఉన్నట్లు సమాచారం అందడంతో అధికారులు హుటాహుటిన ముందుజాగ్రత్త చర్యలు చేపట్టారు. భారత వాయుసేనకు చెందిన రెండు ఫైటర్ జెట్లు ఆ విమానాన్ని అనుసరించాయి కూడా. బెదిరింపుల నేపథ్యంలో ఆ విమానాన్ని జైపూర్ లేదా చండీగఢ్‌లో దించాలని అధికారులు పైలట్లకు సూచించారు. అందుకు వారు నిరాకరించడంతో ఆ విమానం భారత గగనతలం వదిలి చైనా వెళ్లిపోయింది. ఆ తర్వాత బాంబు బెదిరింపు ఉత్తిదే అని తేలింది.

### అమెరికాలో బాలుడి కాల్పులు.. పోలీస్ అధికారిసహా ఐదుగురి మృతి

**వాషింగ్టన్, అక్టోబరు14:** అమెరికాలోని ఉత్తర కరోలినా రాజధాని రాలీలో గురువారం 15 ఏళ్ల బాలుడు జరిపిన కాల్పుల్లో ఐదుగురు చనిపోగా, ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. నగరంలోని నీస్ వద్ద గ్రీన్‌వే సమీపంలో సాయంత్రం ఈ దాడి జరిగినట్లు నగర మేయర్ మారీ అన్నా బాల్డ్‌విన్ తెలిపారు. విధులు పూర్తి చేసుకొని ఇంటికి వెళ్తున్న ఓ పోలీస్ అధికారి కూడా ఈ ఘటనలో మృతి చెందినట్లు తెలిపారు. కాల్పులకు పాల్పడ్డ నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు.

## డిజిటల్ వ్యవస్థలతో ఆర్థికవృద్ధి రికవరీ - ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**వాషింగ్టన్, అక్టోబరు 14:** ఆర్థికమాంద్యం ఛాయలు భారత్‌కు తాకే అవకాశం లేదని, సుస్థిరమైన రికవరీ ఉందని ప్రభుత్వపరంగా శరవేగంగా డిజిటైజేషన్ కార్యాచరణ అమలవుతుండటంవల్లనే ఆర్థిక వ్యవస్థలో రికవరీపెరిగిందన్నారు. చెల్లింపులు, హెల్త్‌కేర్, విద్య, రెగ్యులేటరీ వ్యవహారాల్లో డిజిటల్ విధానాలు అందుబాటులోకి రావడంతో ఆర్థికవ్యవస్థ వృద్ధికి మరింత బూస్ట్ ఇచ్చినట్లయిందన్నారు. గడచిన రెండేళ్లలోప్రభుత్వంచేపట్టిన చర్యల కారణంగానే ఆర్థికవ్యవస్థన వాణిజ్యరంగాలు సవ్యదిశలో ముందుకు పోతున్నాయన్నారు. జాన్ హాప్కిన్స్ స్కూల్ ఆఫ్ అడ్వాన్స్డ్ ఇంటర్నేషనల్ స్టడీస్‌లో జరిగిన ముఖాముఃలో ఆర్థికమంత్రి భారత్‌లోచేపట్టిన ఏకైక డిజిటల్ ప్రభుత్వ ఉత్పత్తుల వ్యవస్థపై ప్రసంగించారు. సుస్థిర బాటలో ఆర్థికవృద్ధి నడుస్తోందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఏర్పడిన సవాళ్లు, డిమాండ్‌పరంగా



ఉన్న ప్రతికూలతలు, ఎగుమతులు డాలరుతో రూపాయి మారకం విలువలు వంటివిఎదురవుతున్నా భారత్ సుస్థిర వృద్ధితోనే కొనసాగుతున్నదన్నారు. ప్రజాశ్రేయస్సుకోసం డిజిటల్ టెక్నాలజీని భారత్‌లో వేగంగా అమలుచేస్తున్నట్లు ఆమె చెప్పారు. ఇంటివద్దనే ఉండి చిన్న చిన్న వ్యాపారస్తులుసైతం నేడు భారత్‌లో రుణపరపతి పొందగలుగుతున్నారన్నారు. కోవిడ్ మహమ్మారి, లాక్‌డౌన్ల నష్టాలనుంచి భారత్ పూర్తిగా రికవరీ అయిందని డిజిటల్ వ్యవస్థతోనే మరింత సుస్థిరత ఏర్పడుతుందన్నారు. కొవిన్ యాప్ వల్లనే భారతీయులు ఇపుడు ఎలాంటి పత్రాలు లేకుండా విదేశాలకు వెళ్లగలుగుతున్నారన్నారు. ఇపుడు వారు ఫోన్‌లోనే చూపించుకోవచ్చన్నారు.

# అధికారంలోనికి రాగానే.. అడ్వకేట్లకు మంచి అవకాశాలు కల్పిస్తాం.

## టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు

**మంగళగిరి, అక్టోబర్ 14, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు



ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.. లీగల్ సెల్ విభాగం చాలా కీలకమైన విభాగం అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో సైతం న్యాయవాదులు కీలకంగా ఉన్నారని చెప్పారు. జాతీయ భావాలు ఉన్న ప్రాంతీయ పార్టీ టిడిపి అని దేశంలో శాసన, కార్యనిర్వాహక, మీడియా, న్యాయ వ్యవస్థలు కీలకం అన్నారు. ఏ వ్యవస్థ తప్పుచేసినా సరిదిద్దే అధికారం న్యాయవ్యవస్థకు ఇచ్చారని అన్నారు. తన 40ఏళ్ళలో ఇంతటి దుర్మార్గమైన ప్రభుత్వాన్ని చూడలేదన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంలో 47మంది అడ్వకేట్లకు టిక్కెట్లు ఇచ్చారని గుర్తుచేశారు. 20మంది డాక్టర్లు, 8మంది ఇంజనీర్లు, 125మంది గ్రాడ్యుయేట్లకు టిక్కెట్లు ఇచ్చామన్నారు. విద్యావంతులను రాజకీయాల్లో ప్రోత్సహించామని, లీగల్ సెల్‌కు పనిచేసిన కనకమేడల ఇప్పుడు రాజ్యసభ సభ్యునిగా ఉన్నారని తెలిపారు. పార్టీలో అన్నింటి కంటే ముఖ్యమైన అనుబంధం సంస్థ లీగల్ వింగ్ అని చెప్పారు. ఈ రాష్ట్రంలో ప్రాథమిక హక్కులు లేవా... టిడిపి మీడియా కో-ఆర్డినేటర్ నరేంద్ర ఏం తప్పుచేశాడని అరెస్టు చేశారని ప్రశ్నించారు. నరేంద్రను పోలీసు కస్టడీలో హింసించే అవకాశం ఉందని ముందే డిజిపికి అందరికీ లేఖలు రాశామన్నారు. అడ్వకేట్లు తమ విధులు నిర్వహిస్తూనే పార్టీ కార్యకర్తల కోసం సమయం పెట్టాలని కోరారు. అన్యాయంగా కార్యకర్తలపై అమాయకులపై తప్పుడు కేసులు పెట్టినవారిని కట్టడి చేయాలంటే ప్రైవేటు కేసులు వేయాల్సిందేనన్నారు. ప్రతి నియోజకవర్గంలో అడ్వకేట్లు ఒక టీంగా ఏర్పడి అక్కడి కేసులపై గైడ్ చేయాలని సూచించారు. తాను జీవితంలో ఎప్పుడూ భయపడలేదని, తాను ఎదుర్కొన్నన్ని సంక్షోభాలు ఎవరూ ఎదుర్కోలేదని, అధికారంలోనికి వచ్చిన తర్వాత అడ్వకేట్లకు మంచి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు.




# ప్రజారోగ్యాన్ని విస్మరించే పరిశ్రమలకు తాళం వేస్తాం

## కలెక్టర్ శ్రీకేష్ బి లాఠకర్

**రణస్థలం, అక్టోబరు 14 ప్రభాతవార్త** పరిశ్రమలు ప్రజారోగ్యాన్ని పరిరక్షించేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి లాఠకర్ సూచించారు. మండలంలో నారు వ గ్రామ పరిధిలో సుమారు 57ఎకరాల్లో రూ.150కోట్లుతో ఎన్ఎసిఎల్ రసాయనాల తయారీ పరిశ్రమ ఏర్పాటుపై శుక్రవారం ఎపి కాలుష్య నియంత్రణ మండలి ఆద్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్మా ట్లా డుతూ ప్రజారోగాన్ని విస్మరించే పరిశ్రమలకు కాలుష్య నియంత్రణ మండలి నుంచి గాని జిల్లా మేజిస్ట్రేట్ తరుపున తాళం వేయా ల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రజల జీవితాలపై, ఆరోగ్యపరమైన అంశాలపై పరిశ్రమల యాజమాన్యాలు ఆశ్రద్ధ వహించి కాలుష్య నియంత్రణ నియమావళి సక్రమంగా అమలు చేయకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.
స్థానికులకు ఉపాధి కల్పించాలి పరిశ్రమల స్థాపనకై జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో ఉపాధి కల్పనలో స్థానికులకే అధిక ప్రాధాన్యత ఇస్తామని చెబుతున్న యాజమాన్యాలు స్థానికులకు ఉపాధి కల్పించకుండ ఇతర ప్రాంతాల వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని నారువ గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధి ఆర్ఎస్ రెడ్డి, పైడిభీమవరం గ్రామానికి చెందిన ఎస్వి రామారావు, ఎన్‌జిఆర్‌పురం గ్రామానికి చెందిన పిల్ల తాత ఆవేధన వ్యక్తం చేశారు. రసాయనిక పరిశ్రమల ఏర్పాటుతో స్థానికులు ఆరోగ్యపరంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా, ఉపాధి ఆశతో కొత్త పరిశ్రమలకు స్వాగతిస్తున్నా స్థానికులకు ఎటువంటి ప్రయోజనం లేదని వారు వాపోయారు. పరిశ్రమల నుంచి వెలువడుతున్న వ్యర్థాలు కారణంగా తాగునీటి పూర్తిగా కలుషితమైందని, ఈ విషయాన్ని కాలుష్య నియంత్రణ అధికారులకు పలుమార్లు తెలియజేసిన ప్రయోజనం లేదని వారు ఆవేధన వ్యక్తం చేశారు. పరిశ్రమలకు చెందిన వ్యర్థాలను పైపులైన్ల ద్వారా సముద్రంలోకి విడిచి పెట్టడం వలన మత్స్య సంపదకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని వారు తెలిపారు. ఈ పరిశ్రమ ఏర్పాటుకై జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజల అభిప్రాయాలను కాలుష్య నియంత్రణ మండలి ద్వారా ప్రభుత్వానికి అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శంకర్‌నాయక్, ఆర్డీఓ బొడ్డేపల్లి శాంతి, తహసీల్దార్ కిరణ్‌కుమార్, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసీలు, నారువ, పైడిభీమవరం, బోయపాలేం, చిట్టివలస, మెంటాడ గ్రామాల మహిళలు, యువకులు, రైతులు పాల్గొన్నారు.



# ప్రజాభీష్టం మేరకే మూడు రాజధానులు

## వైవి సుబ్బారెడ్డి

**విశాఖపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త:** రాష్ట్రాభివృద్ధిలో మూడు రాజధానుల పాత్ర ఎంతో కీలకంగా వుంటుందని ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త, టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి వెల్లడించారు. సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం.. ఒక ప్రాంతాన్ని కాకుండా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వున్నారని వైవీ సుబ్బారెడ్డి 'ప్రభాతవార్త'కు వివరించారు. అందులో భాగంగానే మూడు ప్రాంతాల సమాన అభివృద్ధి కోసం... అమరావతి, విశాఖపట్నం, కర్నూల్‌ల్లో రాజధానుల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. భవిష్యత్‌లో ప్రాంతీయ అసమానతలు లేకుండా చూడాలన్న సీఎం జగన్మోహన్‌రెడ్డి దూరదృష్టి ఏపీ రాష్ట్రానికి వరంగా మారనుందని వివరించారు. వెనుకబడిన ఉత్తరాంధ్రకు మద్దతుగా విశాఖను పరిపాలనా రాజధానిగా ప్రకటించాలన్న జేఏసీ నిర్ణయాన్ని వైఎస్సార్‌సీపీ గౌరవిస్తోందన్నారు. తాము అమరావతి అభివృద్ధికి అడ్డుపడట్లేదని వివరించారు. విశాఖలో రాజధాని ఏర్పాటు కోసం ఉత్తరాంధ్ర జేఏసీ ఆదివారం నగరంలో తలపెట్టిన విశాఖ గర్జన సభకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్టు వివరించారు. ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజల మనోభావాలను దృష్టిలో వుంచుకొనే విశాఖను పరిపాలనా రాజధానిగా చేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. విశాఖను పరిపాలనా రాజధానిగా తీర్చిదిద్దనంత మాత్రన్న.. అమరావతికి తామేమీ అన్యాయం చేయడం లేదని, అక్కడ శాసన రాజధానిని ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. న్యాయ రాజధానిని ఏర్పాటు చేయడం ద్వారా కర్నూలును అభివృద్ధి చేస్తామన్నారు. విశాఖపట్నం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిన నగరమని, రాష్ట్రంలోనే కాకుండా, రాష్ట్రంలో ప్రముఖ నగరంగా విశాఖ గుర్తింపు పొందిందని వివరించారు. అమరావతి అభివృద్ధికి ఉత్తరాంధ్ర ప్రజలేమీ అడ్డుపడడం లేదు అమరావతి అభివృద్ధికి ఉత్తరాంధ్ర ప్రజలేమీ అడ్డుపడడం లేదని, అలాంటప్పుడు పాదయాత్ర చేస్తున్న వాళ్ళు ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎందుకు మోకాలడ్డు తున్నారని వైవీ సుబ్బారెడ్డి ప్రశ్నించారు. రాజధానిగా అమరావతి మాత్రమే ఉండాలంటూ పాదయాత్ర చేస్తున్న వారికి నిరసన తెలియజేసేందుకే ఉత్తరాంధ్ర జేఏసీ ఏర్పాటు చేసిన విశాఖ గర్జన సభకు మద్దతు తెలుపుతున్నామని ఆయన స్పష్టంచేశారు. తమ పార్టీ సిద్ధాంతం పాలనా వికేంద్రీకరణేనని.. దీనిలో భాగంగానే ఉత్తరాంధ్ర జేఏసీ ఇచ్చిన విశాఖ గర్జనకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్టు ఆయన వెల్లఇంచారు. వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలతో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విశాఖ గర్జన'ను విజయవంతం చేయాలని వైవీ సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# రాయలసీమలో న్యాయ రాజధాని అవసరం

## - మూడురాజధానులతోనే వికేంద్రీకరణ

### తిరుమలలో మంత్రి రోజా



**తిరుమల, అక్టోబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** సీమ గడ్డ బిడ్డగా తాను రాయలసీమలో న్యాయ రాజధాని కావాలని డిమాండ్ చేస్తున్నానని, మూడు రాజధానులతోనే అభివృద్ధి వికేంద్రీకరణ సాధ్యమని రాష్ట్రమంత్రి ఆర్‌కె రోజా సంచలన వ్యాఖ్యలు చేశారు. కర్నూలులో హైకోర్టు ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. మూడు రాజధానులకు ప్రజలు మద్దతుగా నిలవడంతోనే స్థానిక సంస్థలు, ఉప ఎన్నికల్లో ఏకపక్షంగా వైసిపి విజయం సాధించిందని చెప్పారు. టిడిపి అధినేత చంద్రబాబు ప్రజలను రెచ్చగొట్టి ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని రోజా ఆరోపించారు. బాలయ్య, చంద్రబాబు షో ఒక్క ప్రొమో ఎన్నో వివాదాలకు కారణమైందన్నారు. పదవీ దాహంతో ఎన్టీఆర్‌ను వెన్నుపోటుపొడిచిన చంద్రబాబు ఇప్పుడు ఏం చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్‌పై మంత్రి రోజా శుక్రవారం ఉదయం తిరుమలలో మండిపడ్డారు. తమ మద్దతు మీడియా చేస్తున్న ప్రచారం ప్రజలు నమ్మకపోవడంతో కొత్త వేదిక ద్వారా బావ బావమరుదులు నమ్మించే ప్రయత్నం మొదలుపెట్టారని రోజా వ్యాఖ్యానించారు. విశాఖలో గర్జన నిర్వహిస్తున్న రోజే పవన్‌కల్యాణ్ తన పర్యటన సిద్ధం చేయడం ఒకటన్నారు. శుక్రవారం ఉదయం తిరుమలకు చేరుకున్న మంత్రి రోజా శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు.

# రాష్ట్రంలో సినిమా నిర్మాణానికి కృషి చేయాలి

## ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్

**విజయవాడ, అక్టోబరు 14, ప్రభాతువార్త" :** రాష్ట్రంలో సినిమా నిర్మాణాభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 24 క్రాఫ్ట్స్ లో పనిచేస్తున్న సినీ కార్మికులు "ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్" అధ్యక్షులు తోరం రాజా ఆద్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి చేయాలని శుక్రవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన అఃలపక్ష సమావేశంలో ముఖ్య అతిదులుగా సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, మాజీ ఎమ్మెల్యే సిపిఎం నాయకులు గఫూర్, రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకరరావు దర్శకులు సంఘం కార్యదర్శి, కృష్ణమోహన రెడ్డి, సభ్యులు కలింగ ఫెడరేషన్ సభ్యులు రాపా ధనుంజయ, కోశాధికారి దుర్గా భవానీ, ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ముత్తుకారు నరసింహులు, కార్యదర్శి చవల మురళీకృష్ణ పాల్గొన ఈ సమావేశంలో సెంట్రల్ ఎమ్మెలే మల్లాది విష్ణు మాట్లాడుతూ రాష్ట్రంలో 20శాతం షూటింగ్ చేయాలనే నిబంధనతో అద్భుతమైన ప్రణాళికలు చేశారన్నారు. ఫెడరేషన్ సభ్యులు రిప్రజెంటేషన్ ఇస్తే, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం పలువురు వ్యక్తలు ప్రసంగిస్తూ సినిమా పరిశ్రమ అభివృద్ధితోనే కార్మికుల జీవన విధానం మెరుగుపడుతుందన్నారు. కార్యక్రమంలో నటీనటులు రంగస్థల లక్ష్మి, నగ్రా సామ్రాజ్యం, మాధవి, శుభాషిణి లక్ష్మి, శ్రావణ రెడ్డి, ఎన్.ఎస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మల్లాది విష్ణు,

# కొవిడ్ కేర్ సెంటర్‌కు ప్యూర్ సంస్థ చేసిన సేవలు స్ఫూర్తిదాయకం

## - ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో కోవిడ్ బాధితుల సంక్షేమం కోసం అత్యంత క్లిష్టమైన, కష్టమైన పరిస్థితుల్లో 100 పడకల కోవిడ్ కేర్ సెంటర్ ఏర్పాటు, నిర్వహణలో ప్యూర్ స్వచ్ఛంద సేవా సంస్థ అందించిన సహకారం, వందలాది మంది ప్రాణాలు కాపాడుతూ ఇచ్చిన తోడ్పాటు స్ఫూర్తిదాయకమని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను శ్లాఘించారు. జగ్గయ్యపేట మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ అభినందన సభలో ప్యూర్ సంస్థ ప్రతినిధి, ఎన్ఆర్ఐ కంఠమనేని హేమకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సంస్థలోని సభ్యులను కూడా అభినందిస్తూ ఆమె తలిదండ్రుల సమక్షంలో ఆత్మీయ సత్కార సభను నిర్వహించారు. మున్సిపల్ వైస్-చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు అధ్యక్షతన జరిగిన ఈసభలో ప్రభుత్వవిప్ ఉదయభానుతోపాటు కెడిసిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కమిషనర్ రాంభూపాలరెడ్డి తదితర వైఎస్ఆర్‌సిపి నాయకులు కౌన్సిలర్లు పాల్గొని హేమను సన్మానించారు. ఈసందర్భంగా విప్ ఉదయభాను ప్రసంగిస్తూ కోవిడ్ బారినపడిన వారికి దుప్పట్లు, శానిటైజర్లు, మెడిసిన్స్, కరోనా కిట్లతోపాటు ప్రత్యేక అంబులెన్స్, మూడు ఆక్సిజన్ కాన్సంట్రేషన్లు అందించారని కొనియాడారు. అంతే కాకుండా రూ.3.50 లక్షలతో క్రికెట్ బౌలింగ్ మిషన్‌ను కోచ్ రాజేంద్రకు బహూకరించటం, జగ్గయ్యపేట ప్రాంతంలోని పలు పాఠశాలలకు తమ సేవలు విస్తరింపజేసిన హేమ తాను పుట్టిపెరిగిన మాతృభూమి రుణాన్ని తీర్చుకున్నారని అభినందించారు. సన్మాన గ్రహీత హేమ మాట్లాడుతూ ప్యూర్ సంస్థలోని ప్రతి ఒక్క సభ్యునికి ఈపురస్కారం అందుతుందన్నారు. తమ బృందంలోని సభ్యులు (యుఎస్ఏ) వితరణ అందించి అసంఖ్యాక సేవా కార్యక్రమాలను చేపట్టటం జరుగుతుందని, తాను అందు ఒక ప్రతినిధిని మాత్రమేనని అన్నారు. యువతను ప్రోత్సహిస్తూ క్రీడా రంగపరంగా స్థానిక జెడ్‌పి బాలుర హైస్కూలు క్రీడామైదానంలోని క్రికెట్ శిక్షణా కేంద్రానికి రూ.3.50 లక్షలతో క్రికెట్ బౌలింగ్ మిషన్‌ను ఏర్పాటుచేసినట్లు పేర్కొన్నారు. కాగా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు హేమను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. మాజీ యార్డు చైర్మన్ తుమ్మేపల్లి నరేంద్రరావు, పట్టణ వైసిపి అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్, యువజన విభాగాధ్యక్షుడు ఆవాల భవానీప్రసాదు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కౌన్సిలర్లు, సిఐ నాగమురళి, ఎస్ఐ బివి రామారావు, క్రికెట్ కోచ్ రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.




కంఠమనేని హేమను అభినందిస్తూ జ్ఞాపిక, శాలువతో సత్కరిస్తున్న ఉదయభాను.

# బెంగాల్ స్వర్ణకారుడు మృతిపై ఏలూరు ఎస్పీ స్వీయ దర్యాప్తు

## -ఆత్మహత్యా ప్రాంతంలో 5 గంటల పాటు ప్రత్యక్ష విచారణ

**ప్రభాతవార్త-ఏలూరు:** ఈ నెల 5వ తేదీన ఏలూరు నగరంలోని మెయిన్ బజార్ ప్రాంతంలో గల నల్లమందు వీధిలో పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఒక యువ స్వర్ణకారుడు అనుమానాస్పద స్థితిలో ఆత్మహత్య చేసుకుని మృతి చెందడం పట్ల వెల్లువెత్తుతున్న పలు ఆరోపణల నేపథ్యంలో ఏలూరు జిల్లా ఎస్పీ ఎం.రాహుల్‌దేవ్ శర్మ స్వయంగా రంగ ప్రవేశం చేశారు. నగరంలో వ్యాప్తి చెందుతున్న వదంతులకు చెక్ పెట్టేందుకు శుక్రవారం ఎస్పీ స్వయంగా సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. సుమారు 5 గంటల పాటు ఎస్పీ శర్మ నూజివీడు డిఎస్పీ శ్రీనివాసులతో కలిసి పలు కోణాల్లో ప్రాథమిక దర్యాప్తు జరిపారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన సుమన్ మండల్ ఆత్మహత్య విషయంలో ప్రత్యక్ష సాక్షులను విచారణ చేయడంతో పాటు సమీపంలోని సిసి.కెమేరాలు, భవనంలో వున్న సిసి.కెమేరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ శర్మ విలేకరులతో మాట్లాడారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన ఐదుగురు వ్యక్తులు బంగారు పని చేసే కార్మికులుగా ఏలూరు రావడం జరిగిందన్నారు. తదనంతరం వీరందరూ కలిసి నల్లమందు వీధిలో వున్న ఒక గదిని అద్దెకు తీసుకుని వుంటున్నారని, అయితే ఈ ఐదుగురిలో పుష్పేంధ్ర అనే కార్మికుడి భార్య కూడ వీరితోనే కలిసి వుంటుందన్నారు. అయితే ఆ మహిళ విషయంలో సుమన్ మండల్ 4వ తేదీ తప్పుగా ప్రవర్తించడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న పుష్పేంద్ర బిజానీ మందలించడం జరిగిందన్నారు. అదే విధంగా ఈ విషయాన్ని బంగారు వస్తువులు తయారు చేయించుకునే యజమానికి చెబుతాడని ఆందోళన చెందిన సుమన్ 5వ తేదీ ఉదయం 8.58 గంటలకు గదిలో నుండి బాల్కనీలోకి వచ్చి మేడపై టవల్ పెట్టుకుని కూర్చుని 09.04 గంటలకు గది తలుపులు మూసివేసి బయట గెడియ పెట్టాడు. ఆ సమయంలో సుమన్ ఒక్కడే వున్నట్లు సిసి.కెమేరాల్లో స్పష్టంగా నమోదైందన్నారు. 09.04 గంటల నుండి 9.28 గంటల వరకు చందన్ అనే వ్యక్తి తలుపులను కొట్టడంతో తలుపులు ఎంతకీ తీయకపోవడంతో వెంటనే పుష్పేంధ్ర బిజాని భార్యకు విషయాన్ని తెలియజేయడంతో వెంటనే ఆమె భర్త బిజానికి విషయాన్ని చెప్పగా బిజాని సహకర స్వర్ణకారుడు బాదల్‌కు ఫోన్ చేసి తలుపు గెడియ పెట్టి వున్న విషయాన్ని వివరించాడు. దీంతో బాదల్ అద్దెకు వుంటున్న భవనం గదిలో కార్నర్ నుండి చూడగా బాల్కనీ నుండి ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు కనిపించింది. దీంతో వెంటనే బాదల్, చందన్, సుబేందు, బిజాని భార్య అందరూ తలుపులను గట్టిగా లాగడంతో త ె ల ు ప ె ు ల ు తెరుచుకున్నాయన్నారు. దీంతో వెంటనే బయటకు వచ్చి చూడగా సుమన్ ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించడంతో వన్‌టౌన్ పోలీసులకు సమాచారం అందించారని వివరించారు. ఉదయం 8 గంటల నుండి సుమన్ ఒంటరిగానే వుంటూ వీరందరూ అద్దెకు వుంటున్న గదిలో నుండి బాల్కనీకి పలుమార్లు తిరిగాడని, తదనంతరం గది తలుపులకు బటయ గడియపెట్టి బాల్కనీలో వున్న కిటికీకి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని చెప్పారు. యువకుడు ఆత్మహత్య చేసుకున్న కేసు విషయంలో దర్యాప్తు నిస్పక్షపాతంగా కొనసాగుతుందని, ఇందుకోసం నూజివీడు డిఎస్పీ శ్రీనివాసులును దర్యాప్తు అధికారిగా నియమించడం జరిగిందన్నారు. దర్యాప్తు పూర్తయిన అనంతరం త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు. ఇదిలా వుంటే యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలో స్వయంగా ఎస్పీ రంగంలోకి దిగడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. సాధారణంగా ఆత్మహత్య చేసుకున్న సంఘటనలకు సిఐ, ఎస్ఐ స్థాయి అధికారులు వెళ్ళి దర్యాప్తు చేస్తుంటారు. విఐపిల స్థాయి వుంటే తప్ప ఎస్పీ స్థాయి అధికారి సంఘటనా స్థలానికి వెళ్ళి దర్యాప్తు చేసే సందర్భాలు వుండవు. అయితే పశ్చిమ బెంగాల్‌కి చెందిన స్వర్ణకార యువకుడు ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన విషయంపై స్వయంగా ఎస్పీ రంగంలోకి దిగడం పోలీసు అధికారులను ఒకింత ఆందోళనకు గురిచేసింది. దీనికి తోడు ఈ నెల 5వ తేదీన మృతి చెందిన సుమన్ మృతి విషయంలో అనేక పుకార్లు షికార్లు చేశాయి. సుమన్ మృతి విషయంలో సొమ్ములు చేతులు మారాయనే ప్రచారం బహిరంగంగానే జరిగింది. కాగా ఈ విషయంపై ఎస్పీ శర్మ 'ప్రభాతవార్త ప్రతినిధి'కి వివరణ ఇచ్చారు. సుమన్ మండల్ మృతిపై పలు ఆరోపణలు వ్యక్తమవుతున్న నేపథ్యంలోనే కేసు దర్యాప్తు నిస్పక్షపాతంగా కొనసాగాలనే ఉద్దేశ్యంతోనే తాను ప్రాథమిక విచారణ చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా యువకుడి మృతి విషయంలో భారీగా సొమ్ములు చేతులు మారాయని వినిపిస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు పూర్తి పారదర్శకంగా జరపాలని నూజివీడు డిఎస్పీని ఆదేశించడం జరిగిందన్నారు. అంతేకాకుండా దర్యాప్తులో మరోమారు ప్రత్యక్ష, పరోక్ష సాక్షులను విచారించడంతో పాటు అక్కడ లభించిన ప్రాథమిక ఆధారాలు, సిసి.కెమేరాల పుటేజి, ఇతరత్రా వాటన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. పుష్పేంద్ర బిజాని సైతం స్వర్ణకారుడేనని స్పష్టం చేశారు.



దర్యాప్తు అనంతరం వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ ఎం.రాహుల్‌దేవ్ శర్మ, నూజివీడు డిఎస్పీ శ్రీనివాసులు



# నేడు ఏలూరులో గవర్నర్ బిశ్వభూషణ్ పర్యటన

## -ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

**ప్రభాతవార్త-ఏలూరు:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఈ నెల 15వ తేదీన ఏలూరులో పర్యటించనున్నారు. ఈ తరుణంలో శుక్రవారం గవర్నర్ పర్యటనా ఏర్పాట్లను ఏలూరు జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మతో కలిసి కలెక్టర్ వై.ప్రసన్న వెంకటేష్ పరిశీలించారు. ఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రిలో వున్న రెడ్‌క్రాస్ భవనాన్ని సందర్శించి ఏర్పాట్ల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోని బ్లడ్ బ్యాంక్ ఆవరణలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణ ఏర్పాట్లను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. రాష్ట్ర గవర్నర్ పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పటిష్టంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదే విధంగా రాష్ట్ర గవర్నర్ హరిచందన్ ఆశ్రం ఆసుపత్రిలో పాల్గొనే కంటి వైద్యుల 7వ రాష్ట్ర సదస్సు వివరాలను అడిగి తెలుసుకుని గట్టి భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ఏఎస్పీ కె.చక్రవర్తి, ఏలూరు ఆర్‌డిఓ కె.పెంచల్ కిషోర్, డిఎంహెచ్ఓ బి.రవి, డిసిహెచ్ఎస్ ఎవిఆర్.మోహన్, మున్సిపల్ కమీషనర్ షాహిద్, తహశీల్దార్ సోమశేఖర్ తదితరులు వున్నారు.

# వసతి గృహాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు : కమీషనర్ షేక్ షాహిద్

**ప్రభాతవార్త-ఏలూరు :** ఏలూరు నగరంలోని వసతి గృహాల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ అధికారులను కమిషనర్ షేక్ షాహిద్ ఆదేశించారు. శుక్రవారం ఏలూరు నగరంలోని ప్రభుత్వ వసతి గృహాలను కమిషనర్ సంబంధిత అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా షాహిద్ మాట్లాడుతూ వసతి గృహంలో మరుగునీరు నిల్వ లేకుండా, పరిశుభ్రత వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. మరుగునీరు పారేందుకు వసతి గృహం లోపల కచ్చా డ్రైయినేజి నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించి నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మరమ్మత్తులకు చేరిన మరుగుదొడ్లు ఆధునీకరించి సెప్టిక్ ట్యాంకుల క్లీనింగ్, డ్రైయినేజీ పూడికతీత పనులను త్వరితగతిన చేపట్టాలని సూచించారు. వసతి గృహం నుండి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వరకు వున్న డ్రైయినేజీ పూడికతీత పనులను కార్పొరేటర్ లక్ష్మణ్, ఇంజనీరింగ్, ప్రజారోగ్య శాఖాధికారులతో కలలిసి పరిశీలించి పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపర్చి ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పాలని ఆదేశించారు. వసతి గృహ పరిసరాల్లో పచ్చదనానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు పూర్తి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ గోపాల్ నాయక్, డిఇ సత్యనారాయణ, ఏఇ రామారావు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# షార్ నుంచి జీఎస్ఎల్‌వీ మార్క్3 ప్రయోగానికి అంతా సిద్ధం

## - 23న తెల్లవారుజామున ప్రయోగం

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 14 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి జీఎస్ఎల్‌వీ మార్క్3 రాకెట్ ప్రయోగానికి శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు. ఈ నెల 23న తెల్లవారుజామున 12.07 గంటలకు ఈ రాకెట్‌ను షార్‌లోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి అంతరిక్షంలోకి ప్రయోగిస్తున్నారు. అంటే 22న అర్ధరాత్రి దాటిన తర్వాత 7 నిమిషాలకు ఈ ప్రయోగం ఉంటుంది. న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ ప్రయోగం నిర్వహిస్తున్నారు.
యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే)కు చెందిన నెట్‌వర్క్ యాక్సెస్ అసోసియేషన్ లిమిటెడ్‌తో కుదిరిన ఒప్పందం మేరకు 36 ఉపగ్రహాల శ్రేణిని అంతరిక్షంలోకి పంపించేందుకు ప్రయత్నిస్తున్నారు. యూకేకి సంబంధించిన వన్ వెబ్ కంపెనీతో మన ఇస్రో ఎన్ఎస్ఐఎల్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్‌లు ఇంతకుముందే ఒక ఒప్పందం కుదుర్చుకొని ఉన్నాయి.

# గండ్రాయి కల్వర్టు వద్ద వరదనీరు

## కుంగిపోయిన రహదారి

**జగ్గయ్యపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త :** ఉభయ తెలుగు రాష్ట్రాలకు సరిహద్దులోగల ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణం నుండి గండ్రాయి మీదుగా తెలంగాణా వెళ్ళాలన్నా, గండ్రాయి గ్రామం చేరుకోవాలన్నా వాహనదారులు ప్రాణాలు అరచేతిలోపెట్టుకుని సాహసం చెయ్యాల్సి వస్తుందని టిడిపి యువజన విభాగ రాష్ట్ర అధికార ప్రతినిధి బొల్లా రామకృష్ణ ప్రభుత్వాన్ని విమర్శించారు. గండ్రాయి రహదారిలో కల్వర్టు కుంగిపోయి గుంటలు పడటంతో వరదనీరు రెండు అడుగుల మేరకు పొంగిపొర్లుతుండగా కల్వర్టును దాటటం ప్రాణసంకటంగా మారినప్పటికి ప్రభుత్వానికి చీమకుట్టినట్లు లేదని శుక్రవారం ఆయన ధ్వజమెత్తారు. విద్యార్థులు, చిరువ్యాపారులు, నిత్యం జగ్గయ్యపేటకు వచ్చే వారు, గండ్రాయి, తెలంగాణా ప్రాంతాలకు వెళ్ళేవారు, రైతులు తీవ్ర అసౌకర్యానికి గురవుతుంటే పాలకులు చేతకానివారుగా ఉండిపోయారని హేళనచేశారు. కల్వర్టు నుండి దాదాపు నాలుగు కిలోమీటర్ల దూరంలోగల తెలంగాణా ప్రాంతం వరకు రెండు అంచుల రోడ్డును నిర్మించారన్నారు. ఆంధ్రాలోకి ప్రవేశిస్తూనే ఇక్కడి ప్రభుత్వ పరిపాలన తీరును ఈకల్వర్టు చెప్పకనే చెప్తోందని ఎద్దేవాచేశారు. కొత్త కల్వర్టు నిర్మించకపోయినా కనీసం మరమ్మతులైనా చేయించి ప్రజల ఇబ్బందులను తొలగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైవుందని పేర్కొన్నారు. కాగా ఎల్ఐసి ఏజెంట్లు దేవవ్యాప్తంగా చేపట్టిన ధర్నా కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేటలో కొనసాగుతున్న ఆందోళన శిబిరాన్ని ఆయన సందర్శించి వారికి మద్దతు తెలిపారు. ఇటీవల అనారోగ్యంతో వైద్యశాలలో చికిత్స పొందిన విఆర్ఓ రాంబాబును ఇంటికి వెళ్ళి పరామర్శించారు.



జగ్గయ్యపేటలో అంగన్‌వాడీలకు స్మార్ట్‌ఫోన్లు పంపిణీచేస్తున్న ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను.

# అంగన్‌వాడీలకు జీతాలు పెంచటమే కాదు

## స్మార్ట్‌ఫోన్లు కూడా అందిస్తున్నాం

### -ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త :** ఇచ్చిన మాటను నిలుపుకునే వ్యక్తిత్వం కలిగివున్న, ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆంధ్రప్రదేశ్‌లో అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీ ప్రకారం అధికారంలోకి వచ్చాక జీతాలు పెంచారని, నేడు వారికి స్మార్ట్‌ఫోన్లు కూడా అందజేస్తూ మాతా, శిశు సంక్షేమ కార్యక్రమాలను ఆదర్శవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ విశాఖ ఉక్కు కళావేదికలో శుక్రవారం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ వర్కర్లకు ఆయన స్మార్ట్‌ఫోన్లు పంపిణీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు విద్యాబుద్ధులు నేరే ్పందుకు, వారితోపాటు తల్లుల ఆరోగ్య సంరక్షణకు అంగన్‌వాడీ టీచర్లు ఎంతగానో కృషిచేస్తున్నారని అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్లు తుమ్మల ప్రభాకరరావు, హాఫీజున్నీసా, పట్టణ వైసిపి అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్, యువజన విభాగాధ్యక్షుడు ఆవాల భవానీప్రసాదు, వైసిపి కౌన్సిలర్లు, చిల్లకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ గ్లోరి, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌జిఎస్ కళాశాలలో పిజి సెంటర్ ఏర్పాటు

పట్టణంలోని శ్రీమతి గెంటేల శకుంతలమ్మ డిగ్రీ కళాశాలలో కృష్ణా విశ్వవిద్యాలయ పరిధిలో పిజి సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం యూనిర్సిటీ నుండి హైపవర్ కమిటిని నియమించినట్లు ప్రభుత్వవిప్ ఉదయభాను వెల్లడించారు. ఈక్రమంలో భాగంగా శుక్రవారం జయంతిపురం గ్రామంలో 22 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిశీలించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో హైపవర్ కమిటి చైర్మన్ ప్రొఫెసర్ డి సూర్యచంద్రరావు, డైరెక్టర్ కలికిరి జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్‌వి సత్యనారాయణ, నూజివీడు పిజి సెంటర్ ప్రిన్సిపాల్ వి వెంకట్రామ్, విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యులు వి నీరజ, కె పద్మశేఖర్, ఎస్‌జిఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరావు, విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ జిడివి ప్రసాదు తదతరులు పాల్గొన్నారు.

## నవంబర్ 6న విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సంఘ ఎన్నికలు

**విజయవాడ, అక్టోబరు 14, ప్రభాతువార్త" :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఎన్‌టిఆర్ జిల్లా సంఘ ఎన్నికలు నవంబర్ 6న ఎన్నికలు నిర్వాహణకు ఎన్నికల అధికారి ఐ.లక్ష్మీనారాయణ షెడ్యూలు విడుదల చేశారు. ఆ క్రమంలో కమిటీ చైర్మన్ కె.ఎస్ హనుమంతరావు, కన్వీనర్ బి.లోవకుమార్ ఆధ్వర్యంలో విడుదల చేసిన ప్రకటనలో ప్రెసిడెంట్-1, అసోసియేషన్ ప్రెసిడెంట్-1 వైస్ ప్రెసిడెంట్-4, జాయింట్ సెక్రటరీ-4, ఆర్గనైజింగ్ సెక్రటరీ-2, ట్రెజరీ-1 పదవులకు ఉదయం 10 నుండి 12 గంటల వరకు నామినేషన్ స్వీకరణ, మధ్యాహ్నం 12 నుండి 12.30 ల వరకు నామినేషన్ స్ర్కుట్ని, 12 గంటల 30 నిముషాల నుండి 1.00 గంట వరకు నామినేషన్ ఉపసంహరణ, ఒంటిగంట నుండి మూడు గంటల వరకు ఎన్నికలు, తదుపరి 3.00 గంటలకు ఫలితాలు విడుదల సింగినగర్‌లోని రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించబడతాయని ఒక ప్రకటనలో తెలిపారు.



## గుడివాడ-భీమవరం లైన్ ఎలక్ట్రిఫికేషన్ పూర్తి

### - అధికారులను, సిబ్బందిని అభినందించిన జిఎం అరుణ్‌కుమార్ జైన్

**విజయవాడ, అక్టోబర్ 13, ప్రభాతువార్త" :** విజయవాడ నుండి గుడివాడ- భీమవరం- నర్సాపూర్, గుడివాడ- మచిలీపట్నంల మధ్య 221 కిమీ మేర డబ్లింగ్ పనులను దక్షిణమధ్య రైల్వే విజయవంతంగా పూర్తి చేసింది. ఈ పనులను ఇంత త్వరితంగా విజయవంతంగా పూర్తిచేసిన సిబ్బందిని, అధికారులను దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ అభినందించారు. వారు అంకితభావంతో పనిచేయడం వల్ల పనులు త్వరగా పూర్తయయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఆరవల్లి-నిడదవోలు మధ్య 32.8 కిమి మార్గాన్ని విద్యుదీకరణ పనులు శుక్రవారం నాటికి పూర్తిచేసి ఈ మార్గంలో సర్వీసులను కూడా దక్షిణమధ్య రైల్వే ప్రారంభించినట్లు దక్షిణమధ్య రైల్వే పిఆర్ఓ రాకేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## బిసిలకు తక్షణమే సబ్సిడీ రుణాలు విడుదల చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య. చిత్రంలో గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్ తదితరులు

● లేదంటే ప్రగతి భవన్ ముట్టడి: ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), అక్టోబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బిసి వ్యతిరేక చర్యలు విడనాడి బిసి కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని, పెండింగ్‌లో ఉన్న 5 లక్షల 77 వేల దరఖాస్తుదారులకు రుణాలు పంపిణి చేయాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. లేని పక్షంలో వేలాది మంది దరఖాస్తు దారులతో ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. శుక్రవారం నాడిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిదిన్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికి ఒక్క బిసికి కూడా సబ్సిడీ రుణం మంజూరు చేయలేదని, బిసిలంటే ఎందుకింత కక్షని ప్రశ్నించారు. బిసి కార్పోరేషన్, 12 బిసి కుల ఫెడరేషన్‌లకు సబ్సిడీ రుణాలు ఇవ్వకపోగా జిల్లా కార్పోరేషన్‌లకు ఇంతవరకు ఉన్న ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పోస్టులను రద్దు చేసిందని పరిస్థితిని చూస్తుంటే ప్రభుత్వం చివరికి బిసి కార్పోరేషన్‌ను కూడా రద్దు చేసే ఆలోచనలో ఉన్నట్లు కనిపిస్తున్నదని ఆయన ధ్వజమెత్తారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టి కార్పోరేషన్ కార్యాలయాలకు రుణాలు మంజూరు చేస్తున్నదని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పోస్టులను యధావిధిగా కొనసాగిస్తున్న ప్రభుత్వం బిసిలకు రుణాలు ఇవ్వకుండా, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పోస్టులను రద్దు చేయడం ఎంతవరకు సమంజసమని, బిసి ఆగ్రహానికి ప్రభుత్వం గురికావద్దని హెచ్చరించారు. బిసి గురుకుల పాఠశాలల్లో కనీసం మౌలిక సౌకర్యాలు కల్పించాలని, సొంత భవనాలు నిర్మించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్‌లను పెంచాలని, బిసి గురుకుల పాఠశాలలకు ఒక ఐఎఎస్ అధికారిని నియమించాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అధ్యక్షత వహించగా, నాయకులు నీల వెంకటేష్, జిల్లపల్లి అంజీ, సుధాకర్, అనంతయ్య, చంటిముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## హబ్సిగూడలో జోయలుక్కాస్ కొత్త షోరూం

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** వరల్డ్ ఫేవరెట్ జుయెలర్ జోయాలుక్కాస్ హైదరాబాద్‌లో తమ షోరూంల విస్తరణలో భాగంగా హబ్సిగూడలో మొదటి షోరూంను ప్రారంభించింది. శుక్రవారం ఉదయం 11.30 గంటలకు అధునాతన జోయాలుక్కాస్ షోరూంను ప్రారంభించింది. ఈ సందర్భంగా జుయెలరీని ఇష్టపడేవారికి ఉత్తేజభరితమైన ఆరంభపు



ఆఫర్స్ అందిస్తోంది. ఈ ఆధునిక షోరూం సిగ్నేచర్ జోయాలుక్కాస్ ప్రపంచ స్థాయికి చెందిన రూపంలో ప్రీమియం సౌకర్యాలు, సదుపాయాలను కలిగి ఉంది. షోరూం జుయెలరీ ప్రేమికులకు ఆనందకరమైన, సుసంపన్నమైన షాపింగ్ అనుభవం అందిస్తుంది. ఆధునిక అలంకరణతోపాటు, హబ్సిగూడ ప్రజలను దృష్టిలో ఉంచుకుని షాపింగ్ చేయడానికి, పార్కింగ్ కోసం విశాలమైన స్థలం కూడా జోయాలుక్కాస్ కేటాయించింది. షోరూం ఆరంభోత్సవానికి గుర్తుగా 14 నుండి 16 అక్టోబరు వరకూ ప్రతీ కొనుగోలుపై ఖాతాదారులకు ఉచిత బహుమతులు ఉంటాయని ఒక ప్రకటనలో షోరూం నిర్వహకులు వెల్లడించారు. ప్రపంచం నలుమూలల నుండి సేకరించిన కొత్త, విలక్షణమైన కలక్షన్లు అన్వేషించడానికి ఖాతాదారులు షోరూంను సందర్శించి ఇంతకుముందు ఎన్నడూ లేనివిధంగా సాటిలేని జుయెలరీ షాపింగ్ అనుభవం ఆనందించవచ్చు. ఈ సందర్భంగా జాయ్ అలుక్కాస్ మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ సాటిలేని జుయెలరీ షాపింగ్ అనుభవాన్ని ఇవ్వడానికి తాము నిరంతరం ప్రయత్నిస్తున్నామన్నారు. కస్టమర్ల ప్రతీ జుయెలరీ అవసరాన్ని తీర్చే ఉత్తమమైన, విస్తృతశ్రేణి కలక్షన్లు గొప్ప కస్టమర్ల సర్వీస్‌తో పాటు, నిరంతరమైన ప్రీమియం అనుభవాన్ని తమ జుయెలరీ అభిమానులకు ఇవ్వడానికి తమ బృందం ఉత్సాహంగా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. షోరూం ఆరంభోత్సవ సమయంలో జోయాలుక్కాస్ దీపావళి ఆఫర్లు కూడా అందిస్తోందన్నారు. ఇది ఈ నెల 24వ తేదీ వరకూ వర్తిస్తుందని చెప్పారు. కొనుగోళ్లపై గిఫ్ట్ ఓచర్లు, క్యాష్‌బ్యాక్, ఎస్‌బిఐ కార్డ్సుపై 5 శాతం అదనపు క్యాష్ బ్యాక్ పొందుతారని వివరించారు. ఈ పండుగ ఆఫర్‌తోపాటు, 916 బిఐఎస్ హాల్‌మార్క్ గల జుయెలరీ, ఒక సంవత్సరం ఉచిత బీమా, జోయాలుక్కాస్‌లో కొనుగోలు చేసిన ఏ జుయెలరీ కైనా జీవితాంతం ఉచిత మెయింటెనెన్స్ భరోసా ప్లస్ వారికి బైబ్యాక్ గ్యారంటీ కూడా లభిస్తుందని తెలిపారు.

## ఎస్‌ఏ-1 పరీక్షల నిర్వహణపై డిఇఒలకు నిర్ణయాధికారం ఇవ్వాలి

### గెజిటెడ్ హెడ్మాస్టర్ల అసోసియేషన్ వినతి

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నవంబర్ 1 నుంచి 7 వరకు నిర్వహించనున్న సమ్మేటివ్ అసెస్‌మెంట్(ఎస్‌ఏ)-1 పరీక్షల నిర్వహణకు సంబంధించి 9, 10 తరగతుల విద్యార్థులకు 6 పేపర్లు లేదా 11 పేపర్లు అనేది నిర్ణయించుకునే అధికారం ఆయా జిల్లా విద్యాధికారుల(డీఈవో)కు ఇవ్వాలని తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్మాష్టర్స్ అసోసియేషన్ ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఎస్‌ఏ-1 పరీక్షల నిర్వహణ కోసంపాఠశాల విద్య డైరెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులో 9, 10 తరగతుల విద్యార్థులకు 6 పరీక్షలనే నిర్వహించాలని షెడ్యూల్ ఇచ్చారని సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజభాను చంద్ర ప్రకాష్, ప్రధాన కార్యదర్శి రాజు గంగారెడ్డి తెలిపారు. కానీ చాలా జిల్లాల్లో ఇప్పటికే గతంలో మాదిరిగా 11 పేపర్లు ఉంటాయనే భావనతో డీఈవో, డీసీఈబీ సెక్రటరీలు పరీక్ష పత్రాల ముద్రణకు ఆర్డర్స్ కూడా ఇచ్చారని.. కొన్ని జిల్లాల్లో ముద్రణ కూడా పూర్తయిందని తెలిపారు. కేవలం 15 రోజుల వ్యవధిలో 6 పేపర్లు తయారు చేసి విద్యార్థులకు పరీక్షలను నిర్వహించడం ఇబ్బంది అవుతుందని.. ఆర్థికంగా లక్షల రూపాయలు వృథా అవుతాయని అన్నారు. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని ఈ ఒక్కసారికి 6 పరీక్షలు లేదా 11 పేపర్లను జిల్లాలోని పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయం తీసుకునేలా డీఈవోలకు అధికారాలు ఇవ్వాలని కోరారు.

## ఉపాధ్యాయుల పదోన్నతులు, బదలీల షెడ్యూల్ విడుదల చేయాలి

### మంత్రి కెటిఆర్‌కు పిఆర్‌టియు విజ్ఞప్తి

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదలీలు చేపట్టేలా షెడ్యూల్ జారీ చేయాలని పీఆర్‌టీయూ టీఎస్ నేతలు ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీ రామారావుకు విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి బీరెల్లి కమాలాకర్‌రావు, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, హైదరాబాద్-రంగారెడ్డి- మహబూబనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డి శుక్రవారం మంత్రి కేటీఆర్‌ను కలిసి సమస్యలను వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు 2015 తరువాత ఇప్పటి వరకు పదోన్నతులు ఇవ్వలేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించకపోవడంతో పాఠశాలల్లో గుణాత్మక విద్యాబోధనకు ఇబ్బందులు కలుగుతున్నాయని.. కాబట్టి వెంటనే పదోన్నతులు, బదలీలు మరియు రేషనలైజేషన్‌తో కూడిన షెడ్యూల్‌ను విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కేటీఆర్‌కు పీఆర్‌టీయూ టీఎస్ నేతలు విజ్ఞప్తి చేశారు. సమస్యల పరిష్కారం కోసం తప్పకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్టు సంఘం నేతలు తెలిపారు.

## సోయా రైతులకు తప్పని కష్టాలు

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సోయా రైతులకు కష్టాలు తప్పడం లేదు. కుండపోత వర్షాలకు పంట దెబ్బతిని దిగుబడులు తగ్గితే, చేతికొచ్చిన మిగిలిన పంటకు రేటు లేక మరింత నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పత్తికి బదులుగా పలువురు రైతులు సోయా పంటను సాగు చేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత వానాకాలం సీజనులో తెలంగాణ వ్యప్తంగా 4.33 లక్షల ఎకరాల్లో సోయా పంటను సాగు చేశారు. గత ఏడాది 3.77 లక్షల ఎకరాల్లో సాగు చేయగా, ఈసారి దాని కంటే 56 వేల ఎకరాల్లో ఎక్కువగా వేశారు. రాష్ట్రంలోని ఆదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, జగిత్యాల, వికారాబాద్ తదితర జిల్లాల్లో సోయాబీన్‌ను అధికంగా సాగు చేశారు. వరుసగా గత రెండేళ్లుగా సోయాతో ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న రైతులకు ఈ సారి కూడా అదే పరిస్థితులు తప్పడం లేదు. భారీ వర్షాలు, వరదలు సోయా దిగుబడిపై ప్రభావం చూపాయి. రేగడి నేలల్లో ఎకరానికి 8 నుండి 10 క్వింటాళ్ల మధ్య, ఇతర నేలల్లో 6 నుండి 8 క్వింటాళ్లకు మించి దిగుబడులు రావాల్సి ఉంది. అయితే అధిక వర్షాలు, తెగుళ్ల కారణంగా ఈ సారి రేగడి నేలల్లో 6 క్వింటాళ్లు, ఇతర నేలల్లో 4 క్వింటాళ్లకు మించి రాలేదని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా సోయాకు క్వింటాల్‌కు 4,300 రూపాయలు చొప్పున మద్దతు ధర ఉండగా, వ్యాపారులు 3 వేల రూపాయలకు మించి కొనుగోలు చేయడం లేదని అంటున్నారు. కోతలు జిగి పంట అమ్మకానికి వస్తున్నప్పటికీ ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం పలువురు రైతులు తమ పంటను వ్యాపారులకు అమ్ముకోవాల్సి వస్తోంది చెబుతున్నారు.

# ఇంటర్‌లో 100 శాతం సిలబస్

**ఆ మేరకే వార్షిక, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు**

**ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్‌మిట్టల్**

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** ఈ ఏడాది 2022-23 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ విద్యార్థులకు 100 శాతం సిలబస్‌ను అమలు చేయనున్నట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్లటల్ శుక్రవారం ఉత్తర్వులిచ్చారు. 2022-23 విద్యా సంవ త్సరంలో జరిగే వార్షిక పరీక్షలకు కూడా 100 శాతం సిలబస్‌నే అమలు చేయనున్నట్టు తెలిపారు. 2023లో జరిగే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను కూడా 100 శాతం సిలబస్‌కే నిర్వహించనున్నట్టు స్పష్టం చేశారు. గత ఏడాది కరోనా పరిస్థితుల నేపథ్యంలో 70 శాతం సిలబస్‌ను అమలు చేసి.. అదే 70 శాతం సిలబస్‌కు వార్షిక పరీక్షలను నిర్వహించామని.. కానీ ఈ ఏడాది ఇప్పటికే జూన్ 15 నుంచే విద్యా సంవత్సరం ప్రారంభం అయిన నేపథ్యంలో 100 శాతం సిలబస్ అమలు చేస్తూ.. 100 శాతం సిలబస్‌కే వార్షిక, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నట్టు నవీన్ మిత్తల్ స్పష్టనం చేశారు. విద్యార్థులకు అందించే పాఠ్య పుస్తకాల్లో చివర్లో ఇందుకు సంబంధించిన మోడల్ ప్రశ్నాపత్రాలను కూడా ప్రింట్ చేసి ఇస్తున్నట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు.

# ఉప్పల్‌లో తండ్రీకొడుకుల దారుణహత్య

## గొడ్డలి, కత్తులతో నరికివేత

**హైదరాబాద్ (ఉప్పల్), అక్టోబరు 14, ప్రభాతవార్త :** నగర శివారులోని ఉప్పల్‌లో తండ్రీకొడుకులను దారుణంగా హత్య చేసిన సంఘటన తీవ్ర కలకలం రేపింది. కత్తులు, గొడ్డలితో విచక్షణారహితంగా దాడి చేయడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. శుక్రవారం తెల్లవారుజామున ఉప్పల్‌లో జరిగిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పల్ గాంధీ విగ్రహం వద్ద ఉన్న హనుమసాయికాలనీలో నివాసం ఉండే నరసింహులు నరసింహాశర్మ (78) పౌరోహిత్యం చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. అతని కుమారుడు శ్రీనివాస్ (35) మలేసియాలో ఉంటూ రెండు నెలల క్రితం నగరానికి వచ్చి తండ్రి వద్దే ఉంటున్నాడు.



ఎన్.నరసింహాశర్మ (ఫైల్)

ఇంట్లో నరసింహాశర్మ, శ్రీనివాస్‌లు ఉండగా శుక్రవారం తెల్లవారుజామున 5.30 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించారు. ఇంటిముందు కుర్చీ వేసుకుని కూర్చుని ఉన్న నరసింహాశర్మపై కత్తులు, గొడ్డలితో దాడిచేసి విచక్షణారహితంగా దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఇది గమనించిన నరసింహాశర్మ చిన్న కుమారుడు శ్రీనివాస్ అడ్డుకునేందుకు యత్నించడంతో అతనిపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. ఈ ఘటనలో తండ్రి కొడుకులిద్దరూ అక్కడిఅక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆ సమయంలో పని మనిషి ఇంట్లో ఉండగా దుండగులు బెదిరించడంతో పారిపోయింది. ఆనంతరం దండగులు అక్కడి నుంచి పారిపోయారు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకున్న మల్కాజిగిరి డిసిపి రక్షితమూర్తి, ఎసిపి నరేష్‌రెడ్డి, సిఐ గోవిందరెడ్డి పరిస్థితి సమీక్షించారు. క్లూస్ టీమ్, డాగ్ టీమ్ సహాయంతో ఆధారాలు సేకరించారు. సంఘటన జరిగిన ఇంటికి కొద్ది దూరంలో నిందితుల బ్యాగ్, దుస్తులు, కారం పొడి, మరణాయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

### ఆస్తి తగాదాలే కారణమా?

హత్యకు గురైన శ్రీనివాస్ మలేషియాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తుండగా రెండు నెలల క్రితమే ఇండియాకు వచ్చాడు. తండ్రిని కాపాడబోయి దుండగుల చేతిలో ప్రాణాలు కోల్పోయాడు. కాగా ఈ హత్యకు ఆస్తి తగాదాలే కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడు నరసింహాశర్మ పెద్ద కుమారుడు వెంకటేశ్వర్లు, కుమార్తె తమ బంధువులపై అనుమానం వ్యక్తం చేశారు. గతంలో కూడా తమ తండ్రిపై హత్యాయత్నం చేశారని, అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆస్తి కోసం తమ అత్త శోభ, బాబాయి శేషయ్య, శోభ కుమారుడు శ్రీనివాస్ తమపై కోర్టులో కేసులు వేశారని తెలిపారు. ఇదిలా ఉండగా మృతుడు నరసింహాశర్మ పౌరోహిత్యం చేస్తూ పూజలుచేసి జాతకాలు చెప్పేవారని, స్థానికులతో కలిసిమెలిసి ఉండేవారని పలువురు పేర్కొన్నారు.



ఎన్.శ్రీనివాస్ (ఫైల్)

### కిరాయి హంతకుల పనేనా?

నరసింహాశర్మ, శ్రీనివాస్‌లను హత్య చేసిన ఘటనలో ముగ్గురు, లేదా నలుగురు వ్యక్తులు పాల్గొని ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఇద్దరు వ్యక్తులు లోపలికి ప్రవేశించగా, మరో ఇద్దరు బయట ఉన్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. నిందితులు ముందుగా రెక్కీచేసి నరసింహాశర్మ ఇంటిబయట కూర్చున్న విషయం నిర్ధారించుకున్న తర్వాతే లోపలికి వచ్చినట్లు సిసి కెమెరాల్లో రికార్డు అయ్యింది. ముందుగా నరసింహాశర్మను గొడ్డలి, కత్తులతో పొడుస్తుండగా, కేకలు వేయడంతో ఆయన చిన్నకుమారుడు ఇంట్లో నుంచి బయటకు వచ్చినట్లు సమాచారం. పథకం ప్రకారం కత్తులు, గొడ్డలి ఉన్న స్కూల్ బ్యాగ్‌లతో వచ్చి హత్య చేసిన తర్వాత వాటిని అక్కడే వదిలి వెళ్లారు. కిరాయి హంతకులే ఈ హత్యలకు పాల్పడి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. నరసింహాశర్మ సోదరుడు, సోదరితోపాటు, మరికొందరిని పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రతి నెలా 3వ శనివారం పేరెంట్, టీచర్ సమావేశం నిర్వహించాలి

### పాఠశాల విద్యా డైరెక్టర్ ఆదేశం

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల అధ్వర్యంలో కొనసాగుతున్న పాఠశాలల్లో ప్రతి నెలా 3వ శనివారం పేరెంట్ టీచర్స్ మీటింగ్(పీటీఎం) నిర్వహించాలని పాఠశాల విద్య డైరెక్టర్ ఉత్తర్వులిచ్చారు. ప్రతి నెలా 3వ శనివారం తప్పకుండా పేరెంట్, టీచర్ మీటింగ్‌ను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆర్‌జేడీలను, డీఈవోలను ఆదేశిస్తూ ఉత్తర్వులిచ్చారు. ఒకవేళ 3వ శనివారం ప్రభుత్వ సెలవుదినం అయితే 4వ శనివారం పీటీఎంను తప్పకుండా నిర్వహించాలని ఉత్తర్వులో స్పష్టం చేశారు. అక్టోబర్ 15వ తేది 3వ శనివారం కాబట్టి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించాలని ఉత్తర్వులో స్పష్టం చేశారు. నప్రతినెలా 3వ శనివారం పేరెంట్, టీచర్ మీటింగ్ నిర్వహించడం మోస్ట్ ఇంపార్టెంట్‌గా తీసుకోవాలని ఉత్తర్వులో స్పష్టం చేశారు.

## కొత్త గురుకులాల్లో అడ్మిషన్లు పూర్తి

**హైదరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణలో కొత్తగా ఏర్పాటు చేసిన బిసి గురుకులాలు ప్రారంభమయ్యాయి. కొత్తగా ప్రారంభించిన ఈ గురుకులాల్లో 5,6,7 తరగతులకు సంబంధించిన అడ్మిషన్ల ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. 2022-23 విద్యా సంవత్సరానికి ప్రతీ జిల్లాకు ఒక బిసి గురుకుల పాఠశాలలు మంజూరయ్యాయి. ఈ గురుకులాలను శుక్రవారం నుండి జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో వీటిలో 5, 6, 7 తరగతుల్లో ప్రవేశాలను పూర్తి చేసిన అధికారులు తరగతులను నిర్వ హించడం మొదలుపెట్టారు.

### గాడ్‌ఫాదర్ విజయం మరిన్ని వైవిధ్యమైన పాత్రలు

## చేయాలనే ఉత్సాహాన్ని ఇచ్చింది: మెగాస్టార్ చిరంజీవి



మెగాస్టార్ చిరంజీవి నటించిన ఆల్ టైమ్ బిగ్గెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ గాడ్ ఫాదర్. బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ ఈ చిత్రంతో టాలీవుడ్‌కి పరిచయమయ్యారు. స్టైలిష్ ఫిల్మ్ మేకర్ మోహన్ రాజా దర్శకత్వం వహించారు. మ్యూజికల్ సెన్సేషన్ తమన్ సంగీతం అందించారు. కొణిదెల సురేఖ సమర్పణలో కొణిదెల ప్రొడక్షన్స్, సూపర్ గుడ్ ఫిలింస్ బ్యానర్లపై బి చౌదరి, ఎన్‌వి ప్రసాద్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మించారు. అక్టోబరు 5న దసరా కానుకగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైన ఫాదర్ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకొని సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతున్న నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి 'గాడ్ ఫాదర్' గ్రాండ్ సక్సెస్‌ని విలేకరుల సమావేశంలో పంచుకున్నారు.

**మీ జీవితంలో చాలా విజయాలని, బ్లాక్ బస్టర్స్‌ని చూశారు. గాడ్ ఫాదర్ విజయం ఎంత ప్రత్యేకమైనది?**

సినిమాని సమిష్టి కృషి అని నమ్ముతాను. ఒక విజయం వెనక సమిష్టి కృషి వుంటుంది. అందుకే ఒక విజయం కేవలం నాదీ అని అనుకోను. ఏప్రిల్‌లో వచ్చిన గత చిత్రం నిరాశపరిచింది. దానికి చేయాల్సిన ధర్మం చేశాను. దానిని చెప్పుకుంటే చిన్నదైపోతుంది. చాలా పెద్ద మొత్తం నాది కాదని వదిలేశాను. రామ్ చరణ్ కూడా వదిలేశాడు. నేను వదులుకున్నది బయ్యర్లని కాపాడుతుందనే సంతృప్తి నన్ను ప్లాఫ్‌కి కుంగిపోయేలా చేయలేదు. గాడ్ ఫాదర్ విజయం కూడా కేవలం నాదీ అని అనుకోను. గాడ్ ఫాదర్ విజయం సమిష్టి కృషి. లూసిఫర్‌ని చూసినప్పుడు అలాంటి పాత్రలు చేసి యాక్సెప్టెన్సీ తెచ్చుకోగలిగితే మరిన్ని వైవిధ్యమైన కథలు, పాత్రలు చేసే అవకాశం ఉంటుందనే ఆలోచన ఉండేది. చరణ్ బాబు ఒక రోజు లూసిఫర్ ప్రస్తావన తీసుకొచ్చారు. దర్శకుడు సుకుమార్ చిన్న చిన్న మార్పులు చేస్తే లూసిఫర్ నాకు పర్ఫెక్ట్‌గా సెట్ అవుతుందని చెప్పారట. చరణ్ బాబు ఇలా చెప్పిన తర్వాత మరోసారి లూసిఫర్ చేశాను. సుకుమార్ ఐడియా ఇచ్చారు కానీ తర్వాత అందుబాటులో ఉండలేదు. తర్వాత ఒకరిద్దరు దర్శకులతో చర్చలు జరిపాం. ఒక రోజు చరణ్ బాబు దర్శకుడు మోహన్ రాజా పేరు చెప్పారు. తని వరువన్‌ని అద్భుతంగా తీసిన దర్శకుడు మోహన్ రాజా. లూసిఫర్ రీమేక్ మోహన్ రాజా న్యాయం చేస్తాడనే సంపూర్ణ నమ్మకం కలిగింది.

**గాడ్ ఫాదర్ చూసి ఇండస్ట్రీ నుంచి మీ మిత్రులు ఎలా స్పందించారు?**

నాగార్జున, వెంకటేష్...ఇలా దాదాపు అందరూ కాల్ చేసి మాట్లాడారు.

**సాంగ్స్, డ్యాన్స్‌లు లేవు కదా అభిమానుల నుంచి ఎలాంటి స్పందన ఉంది?**

పవర్ ఫుల్ సబ్జెక్ట్ ఇది. ఇలాంటి సబ్జెక్ట్‌లు చేస్తే బాగుంటుందనే మాటే తప్ప సాంగ్స్, డ్యాన్స్‌లు లేవని ఎక్కడా నెగిటివ్ ఫీడ్ బ్యాక్ రాలేదు. లూసిఫర్‌తో పోల్చుకుంటే గాడ్ ఫాదర్‌లో చాలా

**మార్పులు చేశారు? ఇలా మార్పులు చేసినప్పుడు ఒరిజినల్ దెబ్బ తింటుందనే భయం కలగలేదా?**

ఎలాంటి మార్పులు చేస్తే ఫ్రెష్‌గా ఆసక్తికరంగా ఉంటుందనే ఆలోచనతో పనిచేశాం.

**సత్యదేవ్, పూరి జగన్నాథ్, సర్వదమన్ బెనర్జీ పాత్రలు మీ ఎంపికేనా?**

సర్వదమన్, బెనర్జీ ఇందులో సిఎం పాత్ర ఆయన అయితే బావుటుందని అనుకున్నాం.అయితే తను చాలా కాలంగా నటకు దూరంగా ఉన్నారు. మా కోరిక మేరకు నటించడానికి ఒప్పుకున్నారు.

**మార్పులు విషయానికి వస్తే ఠాగూర్‌లో పాటలు డ్యాన్సులు పెట్టారు. కానీ లూసిఫర్‌లో ఆ హంగులు లేకుండా తీశారు కదా?**

ప్రేక్షకుల అభిరుచి కాలానికి తగ్గట్టు మారుతోంది. బలమైన కథనం ఉంటే పాటలు, ఫైట్లు లేకపోయిన దానికి అద్భుతంగా ఎంజాయ్ చేస్తున్నారు.

**సైరా మీ డ్రీమ్ కదా..అలాంటి పాత్రలు ఇంకేమైనా చేయాలనీ ఉందా?**

మైత్రీ మూవీ మేకర్స్, బాబీ దర్శకత్వంలో రాబోతున్న 154లో నా నుంచి కోరుకునే పూర్తిస్థాయి కమర్షియల్ ఎలిమెంట్స్ ఉండే చిత్రంగా ఆకట్టుకుంటుంది.

**ఇండస్ట్రీలో మెగాస్టార్‌గా ఉన్నారు. వరుసగా సినిమాలుచేస్తున్నారు. ఇండస్ట్రీ పెద్దగా ఉన్నారు. సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఇన్ని బాధ్యతలు ఎలా నిర్వహిస్తున్నారు?**

ప్రేక్షకులు, ఇండస్ట్రీ నన్ను ఎంతగానో ఆదరించింది. వారు ఇచ్చిన ప్రేమ, అభిమానంతోనే ఈ స్థాయిలో ఉన్నాను. వారి పట్ల ఎప్పుడూ కృతజ్ఞతతోనే ఉంటాను.

**యువ దర్శకులతో పనిచేయడం ఎలా ఉంది?**

ఇప్పుడున్న యువ దర్శకులకు అన్ లిమిటెడ్ సమాచారం ఉంది.

**కొత్త విషయాలని చాలా చక్కగా అపరిమితంగా నేర్చుకుంటున్నారు.**

**మీరు పవన్ కల్యాణ్ కలిసి నటించే అవకాశం ఉందా?**

మా తమ్ముడితో చేయాలనే సరదా నాకు ఉంటుంది. అన్నయ్యతో చేయాలని తనకీ ఉంటుంది. అన్నీ కుదిరిన రోజున కలిసి సినిమా చేయాలని నాకు చాలా ఉత్సాహంగా ఉంది.

**ఈ మధ్య దర్శకులు సెట్స్‌లో డైలాగులు రాస్తున్నారని అన్నారు కదా? ఇది చాలా వైరల్ అయ్యింది..దాని గురించి?**

ఈ మధ్య అనలేదండీ..నేను జనరల్‌గా ఆ మాట అన్నాను. కానీ దానిని వేరేలా ఆపాదించుకున్నారు.

**సల్మాన్ ఖాన్ గారు గాడ్ ఫాదర్ చేశారు కదా మీకూ వేరే పరిశ్రమ నుంచి అవకాశం వస్తే చేస్తారా?**

తప్పకుండా చేస్తాను. అందరూ చేయాలని కోరుతాను. ఎలాంటి భాషా, ప్రాంతీయ బేధాలు లేకుండా ఇండియన్ సినిమా అనే పేరు రావాలని నా కోరిక.

**చాలా విషయంలో తగ్గితే తప్పేంటనే విధానం ముందుకు వెళ్తారు కదా...కానీ అభిమానులకు మీరు తగ్గడం ఏమిటనే అభిప్రాయం ఉంటుంది..దీనిని ఎలా చూస్తారు?**

ఇక్కడ తగ్గడం అని కాదు..సంయమనం పాటించడం. నిజాలు నిలకడగా తెలుస్తుందనే మాటని నమ్మేవాడని నేను.

## 'క్రేజీ ఫెలో'లో మంచి మ్యాజిక్ ఉంది ఆడియన్స్‌కి కచ్చితంగా నచ్చుతుంది

### ఆది సాయికుమార్



మంచి స్క్రిప్ట్‌లు ఎంపిక చేసుకుంటూ, విభిన్నమైన సినిమాలు రూపొందించే నిర్మాత కె.కె. రాధా మోహన్. యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో ఆది సాయికుమార్ కథానాయకుడిగా శ్రీ సత్య సాయి ఆర్ట్స్ లో ఫణి కృష్ణసిరికి

**క్రేజీ ఫెలో ఎలా ఉండబోతుంది?**

చాలా మంచి ఎంటర్‌టైనర్. సినిమా పట్ల అందరం చాలా ఎక్సయిటింగ్‌గా ఉన్నాం. దర్శకుడు ఫణి చాలా మంచి కథరాసుకున్నాడు. చాలా నీట్‌గా ప్రజంట్ చేశాడు. కామెడీ ఆర్గానిక్‌గా ఉంటుంది.

**మీ పాత్ర ఎలా ఉండబోతుంది?**

ఇందులో నా పాత్ర చాలా క్రేజీగా ఉంటుంది. తొందరపాటు క్యారెక్టర్. చెప్పింది పూర్తిగా వినకుండా కష్టాలు కొని తెచ్చుకునే క్యారెక్టర్.

**ఇందులో చాలా ఫ్రెష్ లుక్‌తో కనిపిస్తున్నారు కదా?**

దీనికి కారణం దర్శకుడే. ఒక చేంజ్ ఓవర్ కావాలని అడిగారు. ప్రేమ కావాలి సినిమాకి రామ్ అనే హెయిర్ స్టయిలీస్ట్ చేశారు.

**మీ పర్సనల్‌గా ఏ జోనర్ ఇష్టం?**

నాకు ఎంటర్‌టైనర్ ఇష్టం. ప్రేమ కావాలి, లవ్లీ సినిమాలు అలా విజయం సాధించినవే.

లవ్లీ, ప్రేమ కావాలి తర్వాత మీకు నచ్చిన సినిమాలు? ఆపరేషన్ గోల్డ్‌ఫిష్‌కి చాలా మంచి పేరు వచ్చింది. 'నెక్స్ట్ నువ్వే' సినిమాకు కూడా మంచి రెస్పాన్స్ వచ్చింది.

**మీ కెరీర్ విషయంలో నాన్నగారి జోక్యం ఎలా ఉంటుంది?**

కొన్ని కథలు నాన్న వింటారు. కొన్ని నేను విని తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటాను (నవ్వుతూ) ముందు చక్కగా వినమని చెబుతారు.

**హీరోయిన్స్ గురించి?**

ఇద్దరు హీరోయిన్స్ అద్భుతంగా చేశారు. దిగంగన సూర్యవంశికి మంచి పేరు వస్తుంది.

**కామెడీ చేయడంలో సవాల్ ఉంటుందా?**

ఈ సినిమా కామెడీ విషయంలో దర్శకుడు చాలా పర్టిక్యులర్. టైమింగ్ విషయంలో చాలా కచ్చితంగా ఉంటారు.కామెడీ చాలా సహజంగా చేశాం.

**మ్యూజిక్ డైరెక్టర్ గురించి?**

ఆర్ఆర్ ధ్రువన్ మంచి మ్యూజిక్ ఇచ్చాడు. పాటలన్నీ బావుంటాయి.

**ప్రేక్షకులకు క్రేజీఫెలో ఎలాంటి ఇంపాక్ట్‌ని ఇస్తుంది?**

మంచి ఎంటర్‌టైనర్ చూశామని ఫీలింగ్ ఇస్తుంది.తప్పకుండా ప్రేక్షకులకునచ్చుతుందనే నమ్మకం ఉంది.

**క్రేజీఫెలో మీ కెరీర్‌కి ఎంత ముఖ్యం?**

చాలా రోజుల తర్వాత మంచి చేంజ్ ఓవర్ వచ్చింది. లుక్ బాగుంది. పాటలు, డైలాగులు, కాస్టింగ్, గుడ్‌వైబ్‌తో ప్రేక్షకుల ముందుకు వెళుతుంది. సినిమాకి మంచి విజయం వస్తుందనే ఆశిస్తున్నాను.

**కొత్తగా చేయబోతున్న సినిమాలు?**

టాప్ గేర్ అనే థ్రిల్లర్, మరో క్రైమ్ థ్రిల్లర్ చేస్తున్నా. ఇంకొన్ని కథలు చర్చల్లో ఉన్నాయి. అలాగే 'పులి మేక' అనే వెబ్ సిరిస్‌కూడా చేస్తున్నా.



## డిఫరెంట్ కంటెంట్‌తో వస్తున్న 'నీతో'

పృథ్వీ క్రియేషన్స్, మిలియన్ డ్రీమ్స్ క్రియేషన్స్ బ్యానర్లపై అభిరామ్ వర్మ, సాత్వికా రాజ్ హీరో హీరోయిన్లుగా బాలు శర్మ దర్శకత్వంలో ఎవిఆర్ స్వామి, కీర్తన, స్నేహాల్ జంజాల సంయుక్తంగా కలిసి యూత్ ఆడియన్స్ మెచ్చే డిఫరెంట్ కంటెంట్‌తో నిర్మించిన చిత్రం 'నీతో'. ఈ చిత్రం ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు వస్తున్న సందర్భంగా.. గెస్ట్‌గా వచ్చిన నిర్మాత రాజ్ కందుకూరి మాట్లాడుతూ, బాలు శర్మ నేను చేసిన పెళ్లి చూపులు సినిమాకు వర్క్ చేశాడు. అప్పటి నుంచి పరిచయం. తను రాసుకునే కథలు బాగుంటాయి. తరుణ్ భాస్కర్ దగ్గర వర్క్ చేయడంతో ఆ ఫ్లవర్ తనలో ఉంటుందన్నారు. గెస్ట్‌గా వచ్చిన హీరో శివ కందుకూరి మాట్లాడుతూ, నీతో మూవీ సింపుల్‌గా చాలా బాగా తీశారు. అభిరామ్ నాకు చాలా కాలంగా తెలుసు. తను మంచి యాక్టర్ అన్నారు.

గెస్ట్‌గా వచ్చిన నటుడు శివ మాట్లాడుతూ, ఈ చిత్ర నిర్మాతలు డిఫరెంట్ కాన్సెప్ట్ కథలు సినిమాలు తీస్తారు. టీజర్, ట్రైలర్ చాలా బాగున్నాయి అన్నారు.

చిత్ర నిర్మాత స్నేహాల్ మాట్లాడుతూ,ఇదొక ఫ్రెస్ లవ్ స్టోరీ. ఆనంద్ లాంటి మంచి లవ్ స్టోరీని దర్శకుడు చాలా బాగా తెరకెక్కించాడు అన్నారు.

మరో నిర్మాత ఎవిఆర్ స్వామి మాట్లాడుతూ, డిఫరెంట్ కంటెంట్‌తో వస్తున్న ఈ సినిమాకు నటీ నటులు, టెక్నిషియన్స్ అందరూ డెడికేటెడ్‌గా వర్క్‌తో సినిమా బాగా వచ్చిం దన్నారు.

చిత్ర దర్శకుడు బాలు శర్మ మాట్లాడుతూ, నేను చెప్పిన కథను నమ్మి సినిమా చేయడానికి ముందుకు వచ్చిన నిర్మాతలకు ధన్యవాదాలు. యూత్ ఆడియన్స్ మెచ్చే డిఫరెంట్ కంటెంట్‌తో వస్తున్న ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన ట్రైలర్ యూత్‌కి బాగా కనెక్ట్ అయ్యాయి అన్నారు.

చిత్ర హీరో అభిరామ్ వర్మ మాట్లాడుతూ ఇంతకుముందు నేను చేసిన సినిమాల ద్వారా లవ్ స్టోరీలకు పనికిరాడు అనడంతో మంచి లవ్ స్టోరీ తియ్యాలనే కసి పెరిగింది. దాంతో ఇప్పుడు వస్తున్న సినిమాలకు భిన్నంగా ఉండే మంచి లవ్ సబ్జెక్టును దర్శకుడు బాలుశర్మగారు చెప్పడంతో కచ్చితంగా ఈసినిమా చేయాలనుకున్నాను అన్నారు.

చిత్ర హీరోయిన్ సాత్వికా రాజ్ మాట్లాడుతూ, చాలా లవ్‌స్టోరీలు ఉన్నాయి, కానీ ఇప్పుడు ఒక ఫ్రెష్ అండ్ న్యూ లవ్ స్టోరీ రావాలంటే కష్టం, అయితే ఈ కథను విన్నప్పుడు నాకు చాలా బాగా నచ్చింది. అందుకే చాలా ఎంజాయ్ చేస్తూ సినిమా చేశాము అన్నారు.

పివిఆర్‌ఉదయ్ మాట్లాడుతూ, ఫ్యామిలీతో కలిసి చూసే విధంగా దర్శక, నిర్మాతలు నీతో సినిమాను చాలా బాగా తీశారు అన్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈ సినిమా బిగ్ హిట్ అవ్వాలి అన్నారు.

**నటీ నటులు:** అభిరామ్ వర్మ, సాత్విక రాజ్, రవివర్మ, నేహా కృష్ణ, కావ్య రామన్, అపూర్వ శ్రీనివాసన్, మోహిత్ బైద్, పవిత్రా లోకేష్, పద్మజా ఎల్, గురురాజ్ మానేపల్లి, సంజయ్ రాయచూర, లేట్. టిఎన్ఆర్, స్నేహాల్ జంగాల, ఎవిఆర్ స్వామి, సిఎస్ ప్రకాష్, సందీప్ విజయవర్ధన్, కృష్ణ మోహన్, రాజీవ్ కనకాల తదితరులు.

**సాంకేతిక నిపుణులు బ్యానర్:** పృధ్వి క్రియేషన్స్, మిలియన్ డ్రీమ్స్‌క్రి, నిర్మాత: ఎవిఆర్ స్వామి, కీర్తన, స్నేహాల్, కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: బాలు శర్మ, సంగీతం: వివేక్ సాగర్, సినిమాటోగ్రఫీ: సుందర్ రామ్ కృష్ణన్, ఎడిటింగ్: మార్తాండ్ కె వెంకటేశ్, కాస్ట్యూమ్ డిజైన్: సంజన శ్రీనివాస్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్: స్మరన్, సాహిత్యం: కిట్టు విస్సాప్రగడ, వరుణ్ వంశీ, బి, శ్రీనివాస మౌళి.

## 'బాయ్‌ఫ్రెండ్ ఫర్ హైర్'

### అవుట్ అండ్ ఫన్‌ఫుల్ మూవీ: హీరో విశ్వంత్



విశ్వంత్ దుద్దుంపూడి, మాళవిక సతీషన్ ప్రధాన పాత్రలలో సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో తెరకెక్కిన రోమ్-కామ్ 'బాయ్‌ఫ్రెండ్ ఫర్ హైర్'. స్వప్తిక సినిమా, ఫ్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై వేణు మాధవ్ పెద్ది, కె నిరంజన్ రెడ్డి సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ నెల 14న చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో విశ్వంత్ హీరో విలే.

**బాయ్‌ఫ్రెండ్ ఫర్ హైర్ లో కోర్ ఎమోషన్ ఏమిటీ?**

బాయ్‌ఫ్రెండ్ ఫర్ హైర్‌లో మంచి ప్రేమ కథ ఉంటుంది. ఇందులో బాయ్‌ఫ్రెండ్ ఫర్ హైర్ కాన్సెప్ట్‌ని చాలా ఇంట్రస్టింగ్ చూపిస్తున్నాం. చాలా ఫన్ ఉంటుంది.

**మీరు లవర్ బాయ్ పాత్రలు చేస్తారు ఇందులో ప్లే బాయ్ లా కనిపిస్తున్నారు?**

మొదటిసారి నా కంఫర్ట్ జోన్‌ని దాటి ఈ సినిమా చేస్తున్నా. అయితే పూర్తి ప్లే బాయ్‌లా ఇందులో నా పాత్ర ఉండదు. దీన్ని చాలా మంచి బోల్డ్ ఫిల్మ్ అనుకుంటారు. కానీ ఇందులో మోడరన్ కంటెంట్ ఉంటుంది.

**ఇందులో మీ పాత్రని మీ నిజ జీవితానికి దగ్గరగా ఉంటుందా?**

నా నిజ జీవితానికి దగ్గరగానే ఉంటుంది. నాకు కాస్త సిగ్గు, మొహమాటం ఎక్కువే.

**బాయ్‌ఫ్రెండ్ ఫర్ హైర్‌ని మీరు ఎంత వరకూ సపోర్ట్ చేస్తారు?**

బాయ్‌ఫ్రెండ్ ఫర్ హైర్ ఎమోషనల్ సపోర్ట్ యాప్. ఈ సినిమాలో నేను చేసింది కూడా ఒక ఎమోషనల్ సపోర్ట్‌గానే ఉంటుంది.

**ఈ సినిమాకి స్ఫూర్తి ఉందా?**

ఒక ఫన్ మూవీ చేయాలనే ఉద్దేశంతో చేసిన సినిమా ఇది.

**మీ పాత్రలని ఎలా ఎంచుకుంటారు?**

నేను కథలని నమ్ముతాను, మన కంటే సినిమా గొప్పది. ఒక సినిమా చేసిన తర్వాత అందులో మనం కాదు మన పాత్ర గుర్తుండాలి.

**హీరోయిన్ మాళవిక గురించి?**

చాలా వండర్‌ఫుల్‌గా చేసింది. తను కొత్తగా వచ్చినప్పటికీ అన్ని విషయాలు చాలా తొందరగా నేర్చుకుంది.

**కొత్తగా చేయబోతున్న చిత్రాలు?**

రామ్ చరణ్- శంకర్ గారి సినిమా చేస్తున్నా. కథ అనే సినిమా విడుదలకు రెడీగా ఉంది. నమో అనే ఎంటర్‌టైనర్ వస్తోంది. ఇది చాలా కొత్తగా ఉంటుంది. అలాగే కాదల్ అనే సినిమా.

**భవిష్యత్‌లో ఎలాంటి సినిమా చేయాలని అనుకుంటున్నారు?**


హారర్ తప్ప మిగతా జోనర్ సినిమాలన్నీ చేస్తా. గౌరవప్రదమైన సినిమాలు చేయాలనే ఉంటుంది.

**హైర్ కాకుండా ఇందులో ఇంకెలాంటి ఎలిమెంట్స్ ఉంటాయి?**

పెళ్లి గురించి కూడా ఇందులో ప్రస్తావన ఉంది. పెద్దలు కుదిర్చిన పెళ్లిలో కూడా ఇద్దరి మధ్య ఎలాంటి అండర్ స్టాండింగ్ ఉంటాలనేది ఇందులో చూపించాం.




## వైవిధ్యంగా ఉండి సినిమా మీద ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తున్న 'అరి'



అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, సుమన్, ఆమని, శ్రీకాంత్ అయ్యంగార్, వైవా హర్ష, శ్రీనివాస రెడ్డి, చమ్మక్ చంద్ర తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా అరి. మై నేమ్ ఈజ్ నో బడీ అనేది ఉప శీర్షిక. ఈ సినిమాకు పెట్టుకున్న బ్యాడ్ ఈజ్ న్యూ గుడ్ అనే క్యాప్షన్ ఇంట్రెస్ట్ క్రియేట్ చేసేలా ఉంది. ఈ చిత్రాన్ని ఆర్వీ రెడ్డి సమర్పణలో అర్వీ సినిమాస్ పతాకంపై శ్రీనివాస్ రామిరెడ్డి, శేషు మారం రెడ్డి నిర్మిస్తున్నారు. పేపర్ బాయ్ సినిమా ద్వారా ప్రతిభ గల దర్శకుడిగా పేరు తెచ్చుకున్న జయశంకర్ రూపొందిస్తున్నారు. ఈ సినిమాలోని ఒక్కో పాత్రను రివీల్ చేస్తున్నారు. ఈ క్యారెక్టర్స్ ఫస్ట్ లుక్స్, వాటి పేర్లు వైవిధ్యంగా ఉండి సినిమా మీద ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తున్నాయి. జలసీ పాత్రలో అనసూయ, ఫ్రైడ్‌గా సాయి కుమార్, ఆంగర్ క్యారెక్టర్‌లో శ్రీకాంత్ అయ్యంగార్, లస్ట్‌గా వైవా హర్ష, గ్రీడీ పాత్రలో శుభలేఖ సుధాకర్, అటాచ్‌మెంట్ క్యారెక్టర్‌లో సురభి ప్రభావతి నటిస్తున్నారు. వీరి క్యారెక్టర్ ఫస్ట్ లుక్స్ కొత్తగా ఉన్నాయి. మనిషి ఎలా బతకకూడదు అనే విషయాన్ని ఈ సినిమా ద్వారా ఆసక్తికరంగా చూపిస్తున్నారు.


రచన-దర్శకత్వం: జయశంకర్, సమర్పణ: ఆర్వీ రెడ్డి, నిర్మాతలు: శ్రీనివాస్ రామిరెడ్డి, శేషు మారం రెడ్డి, సంగీతం: అనుప్ రూబెన్స్, ఎడిటర్: జి.అవినాష్, సాహిత్యం: కాసర్ల శ్యాం, వనమాలి, కొరియోగ్రఫీ- భాను, జీతు, ప్రొడక్షన్ డిజైనర్: రాజీవ్ నాయర్, స్టైలిస్ట్: శ్రీజ రెడ్డి చిట్టుపోలు, సినిమాటోగ్రఫీ: శివశంకర వరప్రసాద్, పిఆర్వో-జిఎస్‌కె మీడియా.

నటీనటులు: అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్, వైవా హర్ష, శ్రీనివాస రెడ్డి, చమ్మక్ చంద్ర, శుభలేక సుధాకర్, సురభి ప్రభావతి, తమిళ బిగ్‌బాస్ పావని రెడ్డి, జెమినీ సురేష్, ఐ డ్రీమ్ అంజలి, మనిక చిక్కాల, సుమన్, ఆమని, ప్రవల్లిక చుక్కల, సురభి విజయ్ తదితరులు.






## 20న 'మైఖేల్' టీజర్ విడుదల



వెర్సటైల్ స్టార్ సందీప్ కిషన్ తొలి పాన్ ఇండియా చిత్రం 'మైఖేల్' రంజిత్ జయకోడి దర్శకత్వంలో భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోంది. మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి ఇందులో ప్రత్యేక యాక్షన్ రోల్‌లో కనిపించనున్నారు. సందీప్ కిషన్ పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్ లుక్‌తో అందరినీ ఆశ్చర్యపరిచాడు సందీప్ కిషన్.

నిర్మాతలు ఈ సినిమా టీజర్‌కి సంబంధించిన అప్‌డేట్‌ను అందించారు. మైఖేల్ టీజర్ అక్టోబరు 20న విడుదల కానుంది. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో సందీప్, దివ్యాంశ కౌశిక్ పెదవులపై ముద్దు పెట్టుకోవడం, బ్యాక్‌గ్రౌండ్‌లో ఎగిరే పక్షులతో పోస్టర్ డిజైన్ చేయడం రొమాంటిక్‌గా ఉంది. ఈ చిత్రంలోస్టార్ డైరెక్టర్ గౌతమ్ వాసుదేవ్ మీనన్ విలన్ నటిస్తుండగా, వరలక్ష్మి శరత్ కుమార్, వరుణ్ సందేశ్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

మోస్ట్ హ్యాపెనింగ్ ప్రొడక్షన్ హౌస్ శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, కరణ్ సి ప్రొడక్షన్స్ ఎల్ఎల్‌పి సహా నిర్మాణంలో ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. పాన్ ఇండియాగా సినిమా తెరకెక్కుతున్న మైఖేల్ చిత్రాన్ని నారాయణ్ దాస్ కె.నారంగ్ సమర్పణలో భరత్ చౌదరి, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తున్నారు.

తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది.

నటీనటులు: సందీప్ కిషన్, విజయ్ సేతుపతి, గౌతమ్ మీనన్, దివ్యాంశ కౌశిక్, వరలక్ష్మి శరత్ కుమార్, వరుణ్ సందేశ్ తదితరులు

దర్శకత్వం: రంజిత్ జయకొడి, నిర్మాతలు: భరత్ చౌదరి, పుస్కూర్ రామ్ మోహన్ రావు, సమర్పణ: నారాయణ్ దాస్ కె నారంగ్, బ్యానర్లు: శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, కరణ్ సి ప్రొడక్షన్స్ ఎల్ఎల్‌పి, డిఒపి: కిరణ్ కౌశిక్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: శివచెర్రీ.



# 400 మంది మహిళలకు సాధికారత..

**దర్శకురాలు కావాలనేది ఆమె కల. అంతలో వచ్చిన సునామీ ఆమె మార్గాన్నీ.. మళ్లించింది. భిక్షాటన చేసే సంచార జాతుల చిన్నారులను చూసి ఆమె మనసు ద్రవించింది. వారి ఆకలి తీర్చి, చదువు చెప్పించాలన్న ఆమె ఆలోచన వదల మందిని విద్యా వంతులను చేసింది. ట్రస్టు స్థాపించి వందల మంది మహిళలకు.. సాధికారతను కల్పిస్తున్న రేవతి రాధాకృష్ణన్ స్ఫూర్తి తెలుసుకుందాం..**

ప్రముఖ సినీదర్శకుడు వాసుదేవ మీనన్ వద్ద అసోసియేట్‌గా చేరింది తమిళనాడుకు చెందిన రేవతి రాధాకృష్ణన్. 2004లో వేలాది మంది ప్రాణాలను పొట్టన పెట్టుకున్న సునామీ ఆమె జీవిత మార్గాన్ని మార్చకపోతే.. ఇప్పుడు తను దర్శకుల జాబితాలో ఉండేది. చిన్నప్పటి నుంచి సేవాభావం ఉన్న రేవతి, సునామీ సమయంలో నాగపట్టణం రేవులో గుట్టలుగా పడి ఉన్న శవాలను తొలగించడానికి వలంటీరుగా వెళ్లింది. అక్కడ భిక్షాటన చేస్తున్న ఓ చిన్నారి, ఆమె చేతిలో బలహీనంగా ఉన్న నెలల పసికందును చూసి చలించిపోయింది. తనకు సాయం చేద్దామని మరుసటి రోజు వాళ్లుండే చోటకి వెళ్లింది. అక్కడ బూంబూం మాట్టుకారణ అని పిలిచే సంచార గిరిజన జాతికి చెందిన 43 కుటుంబాలున్నాయి. తరాలుగా వారి జీవనోపాధి భిక్షాటనే అని తెలిసి విస్తుపోయింది. అక్కడ చిన్నారులందరూ పోషకాహార లోపంతో శుషించి ఉన్నారు. తనంతకు ముందు రోజు చూసిన పసికందు కనిపోయిందని తెలిసి రేవతి తీవ్ర వేదనకు గురైంది. వెంటనే వారందరికీ ఆహార పదార్థాలను అందించింది.

**విద్యతో..** అన్నటి వరకు వారిలో ఎవరూ చదువుకోలేదు. బాల్యవివాహాలెక్కువ. ఇవన్నీ చూసి ఆ చిన్నారులను భిక్షాటనకు దూరం చేయడం, పోషకాహారం అందించడం, చదివించడం.. ఈ మూడింటిని లక్ష్యాలుగా పెట్టుకున్నారు. ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉన్న వీరిని అందరిలో ఒకరిగా కలపాలనకున్నారు రేవతి. 'దానికోసమే 2005లో 'వానవిల్ ట్రస్టు' స్థాపించా. వెల్లూరు గ్రామంలో ఓ చిన్న స్థలం అద్దెకు తీసుకుని పాఠశాల ప్రారంభించా. ఆ కుటుంబాలను కలిసి పిల్లలను బడికి పంపించమని అడిగా. ఆహారం అందిస్తామని చెప్పా. చాలా కష్టమ్మీద వాళ్లను ఒప్పించి స్కూల్‌కు మొదటి బ్యాచ్‌లో 35 మందిని చేర్చగలిగా. అప్పటివరకు పాఠశాల ఎరగని వాళ్లకు బోధించడం ఛాలెంజ్‌గా నిలిచింది. తోటి వలంటీర్ల సాయంతో ప్రత్యేక పద్ధతిలో చదువు చెప్పడం ప్రారంభించాం' అని వివరిస్తారు రేవతి.

**17 ఏళ్లలో..** తర్వాత ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ వానవిల్ ట్రస్టు ముందడుగు వేసింది. కొద్ది కాలంలోనే ఈ ట్రస్టు సేవలను ప్రభుత్వం గుర్తించింది. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ విద్యావిభాగంలో అనాథ చిన్నారులు, నిరుపేద పిల్లలనూ వీళ్లకు అప్పగిస్తోంది. అలా నాగపట్టణం, తిరువారూరు జిల్లాలో 6 గ్రామాల్లో ట్రస్టు ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల సహా చిల్డ్రన్ హోమ్స్‌ను రేవతి నిర్వహిస్తోంది. ఇక్కడ నుంచి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల, కళాశాలకు వెళుతుంటారు. ఇలా చదువుకున్న వారలో సాఫ్ట్‌వేర్, విజువల్ కమ్యూనికేషన్ రంగాల్లో స్థిరపడ్డారు. ఇప్పటి వరకు ఈ ట్రస్టు 850 మందిని విద్యావంతులను చేయగా, వీరిలో సంచారజాతి పిల్లలు 437 మంది. వీరిలో 64మంది పట్టభద్రులయ్యారు. ప్రకృతి వైపరీత్యాల సమయాల్లో 15 వేల కుటుంబాలకు ఆహారపంపిణీ చేసిన ఈ ట్రస్టు మహిళలకూ చేయూతనందిస్తోంది. స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేసి మహిళలతో పాల కేంద్రాలు ప్రారంభింపజేసింది. అలా దాదాపు 400 మంది మహిళలకు సాధికారతను కల్పించింది. ఈ కుటుంబాలకు రేషన్, ఆధార్‌కార్డులు, కమ్యూనిటీ ధ్రువపత్రాలు వంటివి పొందేలా సాయపడుతోంది. తమిళనాడు వ్యాప్తంగా 19 జిల్లాల్లో ఈ గిరిజన జాతి నివసిస్తుండగా, ఇప్పటివరకు వానవిల్ ట్రాస్టు మూడు జిల్లాల్లో సేవలు అందిస్తోంది. తర్వలో మిగతా జిల్లాల్లోనూ సేవలను విస్తృతం చేయనున్నట్లు చెబుతున్న 46 ఏళ్ల రేవతి ఎందరో దాతల చేయూతతోనే ఇవన్నీ చేయగలుగుతున్నాయమని వినమ్రంగా చెబుతున్నారు. ❑



# ఇంట్లోనే... స్పా !



**బాగా అలసినప్పుడు అలా స్పా కెళితే బాగుంటుందని ఎన్నోసార్లు అనిపిస్తుంది కదూ! కానీ ఇదేమో ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. ఇంట్లోనే ఇలా ప్రయత్నించేయండి.**

- బాదం, కొబ్బరి, ఆలివ్ నూనెల్లో ఏదో ఒకదాన్ని గోరువెచ్చగా చేసి, శరీరమంతా పట్టించండి. ఓ అయిదు నిమిషాలు మృదువుగా మర్దనా చేయండి. ఆపై నచ్చిన స్పెషల్ బాత్ సిద్ధం చేసుకుంటే సరి! ఎలాగంటే.. మృదువుగా మర్దనా చేయండి. ఆపై నచ్చిన స్పెషల్ బాత్ సిద్ధం చేసుకుంటే సరి! ఎలాగంటే మృదవుగా పట్టులాంటి చర్మం కావాలనుకుంటే స్నానం చేసే నీటిలో మూడు టేబుల్ స్పూన్ల తేనె కలపాలి. పొడి, దద్దుర్లు లాంటివి అనిపిస్తే వెనిగర్, ఒత్తిడి దూరం కావాలంటే ఆరోమా ఆయిల్, పొడి చర్మమైతే బాదం నూనె రెండు స్పూన్లు చొప్పున కలిపి, తక్కువ గాఢత గల సబ్బు లేదా బాడీవాష్‌తో స్నానం చేయాలి. నీరూ మరీ వేడిగా లేదా చల్లగా ఉండకుండా చూసుకోవాలి.
- 100 మి.లీ. గులాబీ నీటికి స్పూను గ్లిజరిన్ కలిపి, స్ప్రే బాటిల్‌లో పోసుకోండి. స్నానం అయ్యాక ఒళ్లంతా చల్లుకొని మృదువుగా రుద్దితే సరి. దీన్ని ఫ్రిజ్‌లో పెడితే తర్వాతా ఉపయోగించుకోవచ్చు.
- రెండు స్పూన్ల పచ్చిపాలు, కొన్ని చుక్కల వెజిటబుల్ ఆయిల్ కలిపి దూదితో ముఖాన్ని రుద్దండి. తర్వాత తడి వస్త్రంతో తుడిచేయాలి. ఆపై స్పూను బాదం పొడికి తగినంత తేనె, పెరుగు కలిపి ముఖానికి పట్టించి మృదువుగా రుద్దాలి. అయిదు నిమిషాలయ్యాక తడినీటితో కడిగేయాలి. చివరగా.. మూడు స్పూన్ల ఓట్స్‌కి స్పూను తేనె, రెండు స్పూన్ల పెరుగు కలిపి ముఖానికి మాస్క్‌లా వేయాలి. 20 నిమిషాలయ్యాక కడిగేస్తే సరిపోతుంది. ముఖానికి కొద్దిగా మాయిశ్చరైజర్ రాస్తే స్పా పూర్తయినట్లే. ❑








# అందమైన అల్లిన నగలు

నగలు వేసుకోవాలి.. కానీ అవి బరువుగా అనిపించకూడదు. ఇలా ఆలోచించేవారికి బీడ్స్ జ్యువెల్లరీ ఉత్తమ ఎంపిక. చేత్తో అల్లే ఈ నగలు చెవి కమ్మలు, నెక్లెస్, హారం, పట్టీలు.. అన్ని రకాల్లోనూ దొరికేస్తున్నాయి. సంప్రదాయ వస్త్రాలేకాదు ఆధునికమైన వాటికీ చక్కగా సరిపోవడం వీటికున్న అదనపు లాభం. భిన్న రంగుల్లోవి ఎంచుకుంటే ఏ రంగు దుస్తుల మీదకైనా ఇట్టే సరిపోతాయి. నచ్చాయా మరి?















## చెలి చిట్కా



దోశలు రుచిగా కరకరలాడుతూ రావాలంటే పిండిలో కాస్త పంచదార వేసే సరి.

## ఆరోగ్య భాగ్యం

# విరోచనాలు-2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**లక్షణాలు** : విరేచనాలతో పాటు వాంతులు, నీరసం, గుండె దడ, కాళ్ళు చేతులు లాగడం, ఒళ్ళు చల్లబడడం, నోరెండిపోవడం, చర్మం పొడి బారడం, దాహం విపరీతంగా ఉండడం జ్వరం, కడుపునొప్పి, వికారం, మాటిమాటికి మలవిసర్జన వెళ్ళలనిపించడం, డిజ్జీనెస్, ఆకలి లేకపోవడం, పాలుత్రాగలేక పోవడం, పుణి కె భాగం గుంతలాగా ఏర్పడడం, బరువు తగ్గడం చిరాకు, మూత్ర విసర్జన సరిగా చేయపోవడం, ఏడ్చినా కంటి నుండి నీరు రాకపోవడం, కళ్ళు గుంతలు పడడం, డీహైడ్రేషన్ వంటి ఇతర లక్షణాలుంటాయి.

**రిస్క్:** మలంతో కలుషితమైన నీరు, ఆహారం, అపరిశుభ్ర పరిసరాలు, వాతావరణం, బహిరంగ మలవిసర్జన, పోషకాహార లోపం, కణతులు, దీర్ఘకాలిక రోగులు, లేమ్‌థిరపీ, రేడియో థిరపీ నిల్వ ఉన్న ఆహార పదార్థాల్ని తీసుకునే వారిలో రిస్క్ ఎక్కువ.

**కాంప్లికేషన్స్:** డీ హైడ్రేషన్, లాక్టోజ్ ఇంటాలరెన్స్, మాల్ అబ్జర్షన్, బి.పి. పల్స్ తగ్గడం, పోషకాహారలోపం బరువు తగ్గడం, ఇరిటబుల్ ఒవల్ సిండ్రోమ్, హోమ్‌లైటిక్ యురేమిక్ సిండ్రోమ్ మొదలైన కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

**వ్యాధి నిర్ధారణ పరీక్షలు :** రక్త, మల, మూత్ర పరీక్షలు, కల్చర్ టెస్ట్, సిగ్మాయిడో స్కోపీ కొలనోస్కోపీ, బయాప్సీ స్కిన్ పించ్ టెస్ట్ (పొట్ట మీద చర్మన్ని రెండు వేళ్ళతో పట్టి లాగితే యథాస్థితికి రావడానికి రెండు సెకన్ల కంటే ఎక్కువ టైమ్ పడుతుంది)

**జాగ్రత్తలు చికత్స :** వ్యాధి తీవ్రతను బట్ట చికిత్స ఇవ్వాలి. బిపి మెయిన్‌టైన్ చేయాలి. డయాబెటిస్ కంట్రోల్ ఉండాలి. మూత్రం సరిగా వచ్చేట్లు చూసుకోవాలి. ఎఆర్ఎస్ ద్రవం, పల్చని ద్రవపదార్థాలు. దానిమ్మ, అరటి, పెరుగు, మెంతులు, ఆపిల్,గంజి, పప్పు తేటలో ఉప్పు వేసి త్రాగించడం చేయాలి. ప్రో బయాటిక్స్-ఐవిఫ్లూయిడ్స్, జింక్ విటమిన్ ఎ సప్లిమెంట్స్ ఇవ్వాలి. నీళ్ళతో కాచిన సగ్గుబియ్యం జావ, ఓట్‌మీల్, మజ్జిగ, అన్నం, రాగి గంజి తేనే, ద్రాక్ష, పప్పులు తీసుకోవాలి. చెర్రీలు తినరాదు. వేపుళ్ళు, కూల్‌డ్రింక్స్, ఆల్కహాల్ ఆంటిబయాటిక్స్ లాంటివి తీసుకోరాదు. నీటిని, ఆహారాన్ని కొద్దికొద్దిగా తీసుకోవాలి. చేతుల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత చాలా అవసరం, మలవిసర్జన తర్వాత, వంట చేసేముందు, ఆహారం తినే ముందు చేతులు పరిశుభ్రత అవసరం. 40% చేతుల పరిశుభ్రత ద్వారా తగ్గిపోతుంది. గోళ్ళు పెరగకుండా చూసుకోవాలి. సరిగా ఉడకని ఆహార పదార్థాలు తినడం, కొలాయి నీళ్ళు త్రాగడం చేయరాదు. కూల్‌డ్రింక్స్ పండ్ల రసాలు త్రాగరాదు. విశ్రాంతి చాలా అవసరం. స్విమ్మింగ్ పూల్స్, వాటర్ పార్క్స్‌కి తగ్గిన 10-15 రోజులు వరకు వెళ్ళరాదు. ఇన్ఫెక్షన్స్ లేకుండా చూసుకోవాలి. ఇది దానంతట అదే జాగ్రత్తలు తీసుకోవడం వల్ల తగ్గిపోతుంది. వర్షాకాలంలో



నిల్వ ఉన్న ఆహార పదార్థాల్ని తీసుకోరాదు. పిల్లలు ఆటవస్తువుల్ని నోటిలో పెట్టికోకుండా చూసుకోవాలి. డీ హైడ్రేషన్ లేకుండా చూసుకోవాలి. హోమియోలో కోలోసింత్, చైనా, ఆర్స్ ఆల్బ్ కార్బొవెజ్, పోడోఫైలం, యాలోస్, క్రోటన్ టిగ్ మందుల్ని 30 పొటెన్సీలో వ్యాధి లక్షణాన్ని బట్టి తీవ్రతను బట్టి వైద్య పర్యవేక్షణలో ఇవ్వాల్సి ఉంటుంది. ❑

# సమయం మీ చేతిలోనే..

**కొంత మంది మహిళలు లేచినప్పటి నుంచి ఎంత పరుగులు పెట్టినా పని ఆలస్యమవుతుంది. విధుల్లోనూ క్షణం కూడా వృథా చేయకపోయినా సమయానికి బాధ్యతలను పూర్తి చేయలేదు. దీనికి పరిష్కారం సరైన స్వీయ నిర్వహణే అంటున్నారు నిపుణులు.**

సమయపాలన కొరవడితే ఇంటిపనులు, వ్యక్తిగతమైనవి కూడా వెనకబడతాయి. ముందుగా పని ఆధారంగా దానికెంత సమయం పడుతుందో అంచనా వేయగలగాలి. ఆఫీస్‌కు తొమ్మిది గంటలకు బయలుదేరాలంటే ఎన్ని గంటలకు మీరు నిద్రలేవాలి అనేది ప్రణాళిక వేసుకోవాలి. దానికి తగినట్లుగా అడుగులేయాలి. నాలుగైదు పనులను ఒకేసారి కాకుండా చిన్నచిన్న లక్ష్యాలుగా చేసుకొని విడివిడిగా పూర్తిచేయడానికి ప్రయత్నించాలి. లేదంటే అంతా అవకతవకలుగా మారుతుంది. స్వీయ నిర్వహణను పాటిస్తూ, సమయాన్ని వృథా చేయకుండా ఉంటే చాలు. అనుకున్నట్లుగా బాధ్యతలన్నీ పూర్తిచేయొచ్చు.



**సమస్య...** ఎంత వేగంగా పనిచేస్తున్నా.. ప్రయోజనం లేదనిపించినప్పుడు సమస్య ఎక్కడ ఉందో గుర్తించాలి. ఎక్కడ మీ వేగం తగ్గుతుందో లేదా పని సమయాన్ని వృథా చేస్తుందో తెలుసుకోవాలి. ఆ పనిని అవసరం లేకపోతే సాయంత్రానికి బదిలీ చేసుకోవాలి. ప్రతి నిమిషమూ విలువైనదే అని తెలుసుకుంటే దాన్ని ఎలా వినియోగించాలో అర్థమవుతుంది. మొత్తం బాధ్యతలన్నీ మీరే పూర్తి చేయకుండా ఇంట్లో మరొకరికి కూడా కొన్నింటిని పంచితే ఆ సమయం మీకు మరొక పనికి ఉపయోగపడి పని సులువు అవుతుంది.

**ఉద్యోగ బాధ్యతల్లో...** ఇంట్లో మిగిలిన పనిని తర్వాత చేయొచ్చు. మరొకరికి అందించొచ్చు. ఆఫీస్‌లో ఇలా బదిలీ చేయడం వీలుకాదు. ఇటువంటి చోట్ల స్వీయ నిర్వహణ పాటించాలి. ఇందుకోసం మీ నైపుణ్యాలను పెంచుకోవాలి. అలాగే చేసే పనిలో నాణ్యత లోపించకూడదంటే ఒత్తడి, ఆందోళనవంటివి దరికి చేరనివ్వకూడదు. వీటి కారణంగా పనిలో వేగం తగ్గడమే కాదు. నాణ్యత లోపిస్తుంది. సమయాన్ని ప్రణాళికబద్ధంగా వినియోగించడంపై సాధనచేయాలి. అయితే దీనికి ఆరోగ్యం కూడా సహకరించాలి. నిండైన ఆరోగ్యం తోడైతేనే బాధ్యతలన్నింటినీ సక్రమంగా పూర్తిచేయొచ్చు. అదీ.. అనుకున్న సమయంలోపే. ❑

# అంతా రామమయం



'రామత్వం జీవతత్త్వంగా, జీవన తత్త్వంగా, జీవిత తత్త్వంగా, ప్రతి మనిషిలోను, మనసులో పరిమళించి, పరిమళాలు వెదజల్లే ప్రతి క్షణమూ శ్రీరామ సంబరమే. శ్రీరామ సంరంబమే' అన్నారో మహనీయుడు. జీవిత తత్త్వానికి అవతార తత్త్వాన్ని అనుసంధానం చేసి, అన్వయం చేసే లోత్తైన సందేశాత్మక అద్వితీయ నిర్వచనమిది. మాటలలో నడకలో నడతలో ధ్యాసలో శ్వాసలో జీవితంలోని అడుగడునా అణువణువునా మనం సత్యమయం కావాలి. ధర్మమయం కావాలి. కర్తవ్య మయం కావాలి. తేజోమయం కావాలి. ప్రేమమయం కావాలి. అప్పుడు జగత్తంతా స్వర్ణ మయం అవుతుంది. 'రామ మయం' అవుతుంది. రామ మయమై నిలుస్తుంది. రామరావణ సంగ్రామం అనంతరం సీతా లక్ష్మణ సమేతుడై శ్రీ రాముడు అయోధ్యకు వస్తున్నాడు. అప్పుడు రామునికి ఓ సందేహం వచ్చింది. తమ్ముడు భరతునితో పదునాలుగు సంవత్సరాల క్రితం కుదిరిన ఒప్పందం ప్రకారం రాముడు అయోధ్యకు వెళ్తున్నాడు. పదునాలుగు ఏళ్ళలో భరతుని మనసు ఏ మాత్రమైనా మారిన పక్షంలో రాముడు అయోధ్యకు వెళ్లడం ధర్మం కాదనేది రాముని అభిప్రాయం. భరతుని మనసు మారి ఉండవచ్చునేమో అనేది శ్రీరామునికి వచ్చిన సందేహం సందేహ నివృత్తి కోసం విషయం తెలుసుకోమని హనుమంతునికి ఆ పని అప్పచెప్పేడు శ్రీరాముడు హనుమంతుడు భరతుని వద్దకు వెళ్లి, అతా పరిశీలించి శ్రీరాముని దగ్గరకు వస్తాడు. 'రామా! నాకు భరతుని దగ్గర కూడా 'రాముడే' కనిపించేడు. అక్కడ అంతా రామమయమై ఉన్నది. 'అని రామునికి చెబుతాడు హనుమ హనుమకు అక్కడంతా రామమయమై ఉన్నది. ' అని రామునికి చెబుతాడు హనుమ. హనుమకు అక్కడంతా రామమయంగా కనిపించినప్పుడు, భరతునికి అస్థిత్వమే ఉండదు. భరతడు అస్థిత్వాన్ని కోల్పయిన తర్వాత, భరతునికి కోరిక ఎక్కడ ఉంటుంది? జగత్తంతా రామమయం అవడం అంటే యిదే.

- రమాప్రసాద్ ఆదిభట్ల

ఆధ్యాత్మికం

# కాబోయే తల్లికి.. కంటినిండా నిద్ర !

**గర్భధారణలో నెలనెలా పెరిగే పొట్టే కాదు.. హార్మోనుల్లో మార్పులూ కాబోయే అమ్మకు కునుకు లేకుండా చేస్తాయి. కడుపుబ్బరం, పదే పదే మూత్రానికి వెళ్లాల్సి రావడం ఇలా బోలెడు సమస్యలు. వీటిని దాటి కంటి నిండా నిద్రపోవాలా.. వీటిని పాటించేయండి.**

- గర్భదారణలో హార్మోనుల్లో మార్పులు సాధారణంగానే గ్యాస్, గుండె పట్టేసినట్టు అనిపించడం లాంటి వాటికి దారితీస్తాయి. వీటికితోడు కూల్‌డ్రింక్‌లు, సిట్రస్ ఫలాలు, పెప్పర్‌మింట్, టొమాటో వంటివి తీసుకున్నారో సమస్య పెరగొచ్చు. ఫలితమే రాత్రుళ్లు సరిగా నిద్రపట్టకపోవడం. వీటికి వీలైనంత దూరంగా ఉండండి. కారం, ఎక్కువ కొవ్వులు ఉన్నవాటినీ తీసుకోవద్దు.
- నెలల నిండేకొద్దీ అరుగుదల మందగిస్తుంది. పడుకోవడానికి కనీసం మూడు గంటల ముందు ఏమీ తినకపోవడం మంచిది. ఆకలేస్తే త్వరగా జీర్ణమయ్యే పండ్లను తీసుకోవడం మేలు.
- భోజనం విషయంలో మూడు పూటలు అన్న లెక్కను



పాటించొద్దు. ప్రతి రెండు గంటకోసారి కొద్దికొద్దిగా తీసుకోవడం మంచిది. తినేప్పుడు మంచినీరు తాగొద్దు. తప్పనిసరి అయితే కొద్దిగా తీసుకోవచ్చు. భోజనం పూర్తయ్యాక అరగంట తర్వాతే తాగాలి. అప్పుడే ఆహారం తేలిగ్గా జీర్ణమవుతుంది. పడుకోవడానికి కనీసం గంట ముందు నీళ్లు తాగకుండా ఉంటే మంచిది. మూత్రానికి పదే పదే లేవాల్సిన బాధ ఉండదు.
- కాఫీకి వీలైనంత దూరంగా ఉండండి. ఇది నిద్రకు భంగం కలిగించడమే కాదు. చిన్నారి ఎదుగుదలపైనా ప్రభావం చూపుతుంది. ❑

## హాట్‌కేకుల్లా పాక్ - భారత్ మ్యాచ్ టి20 టికెట్లు

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్‌టోర్నీలో భారత్‌జట్టు తన మొదటి మ్యాచ్‌ను మెల్‌బోర్న్‌వేదికగా ప్రత్యర్థి పాకిస్థాన్‌తోనే తలపడుతోంది. ఈమ్యాచ్‌పై ఇప్పటికే క్రికెట్ అభిమానుల్లో అంచనాలుపెరిగిపోయాయి. టికెట్లు కూడా అన్నీ మాట్‌కేకుల్లా అమ్ముడు పోయాయి. మెల్‌బోర్న్ క్రికెట్‌గ్రౌండ్ సామర్థ్యం 1,00,024 కాగా మొత్తం అమ్ముడు పోయాయి. అదనపు స్టాండింగ్‌రూమ్ టికెట్లను విడుదలచేయగా అవికూడా పదినిమిషాల్లోనే ఆవిరి అయిపోయాయి.

ఓవరాల్‌గా ఆస్ట్రేలియాలోని ఏడు గ్రౌండ్‌లలో టి20 ప్రపంచకప్ టోర్నీ జరగనుం డగా ఇప్పటికే ఆరులక్షలకుపైగా టికెట్లు అమ్ముడు పోయినట్లు అంతర్జాతీయ క్రికెట్‌కౌన్సిల్ ప్రకటించింది. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌లకోసం ఎక్కువగా అభిమానులనుంచి టికెట్లకోసం డిమాండ్ ఉన్నట్లు ఐసిసి వెల్లడించింది. ఈనెల 27న డబుల్ హీడర్ మ్యాచ్‌లుండగా దక్షిణాఫ్రికాతో ఆరోజు బంగ్లాదేశ్, భారత్‌జట్టుతో గ్రూప్‌ఎ రన్నరప్ టీమ్ పోటీ పడుతోంది. ఈ రెండు మ్యాచ్‌లు సిడ్నీ వేదికగా జరుగుతాయి.

# బుమ్రాస్థానంలో మహ్మద్‌షమీ

## టి20 ప్రపంచకప్‌కు భారత్ జట్టు రెడీ




**న్యూఢిల్లీ:** ఐసిసి పురుషుల టి20 ప్రపంచకప్‌లో ఆడేందుకు భారత పేసర్ మహ్మద్‌షమీకి పిలుపువచ్చింది. ఆస్ట్రేలియా గడ్డపై ఈనెల 16నుంచి టి20 ప్రపంచకప్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే కంగారూల గడ్డపైకి చేరుకున్న భారత టి20 జట్టు రెండు వార్మప్‌మ్యాచ్‌లు కూడా ఆడింది. జట్టులోకి ఎంపికైన పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రా గాయంవల్ల భారత్‌లోనే ఉండి పోయాడు.

ఆతడిని జట్టునుంచి తప్పించినట్లు సెలక్టర్లుప్రకటించి ఆతనిస్థానంలో మహ్మద్ షమీని ఎంపికచేసారు. బిసిసిఐఅధికారికంగా నేడుప్రకటించింది. 2014లో టీ20 జట్టులోకి ఎంట్రీ ఇచ్చిన షమీ ఇప్పటివరకూ 17 అంతర్జాతీయ టి20లు మాత్రమే ఆడాడు. ఇటీవల ముగిసిన ఐపిఎల్ 2022లో గుజరాత్ టైటాన్స్ టీమ్ టైటిల్ గెలవడంలో బౌలర్‌గా షమీ క్రియాశీలకపాత్ర పోషించాడు. అన్నింటికీమించి ఆస్ట్రేలియా బౌన్సీ పిచ్‌లకు మహ్మద్‌షమీ బౌలింగ్ అనుకూలంగా ఉంటుంది.

దాంతోబుమ్రాస్థానానికి మహ్మదషిరాజ్, దీపక్‌చాహర్, శార్దూల్‌ఠాకూర్ తదితరులుపోటీపడినా వీరిలో సీనియర్ మహ్మద్‌షమీకి భారత సెలక్టర్లు ఛాన్స్ ఇచ్చారు. ఇక పోతే టి20 ప్రపంచకప్‌కు భారత్‌జట్టు కెప్టెన్‌గా రోమిత్‌శర్మ, వైస్‌గా కెఎల్‌రాహుల్, విరాట్‌కోహ్లీ, సూర్యకుమార్‌యాదవ్, దీపక్‌హుడా, వికెట్ కీపర్‌లుగా రిషబ్ పంత్, దినేశ్ కార్తీక్, హార్ధిక పాండ్య, రవించద్రన్ అశ్విన్, యుజ్వేందర్‌చాహల్, అక్షర్‌పటేల్, భువనేశ్వర్‌కుమార్, హర్షల్‌పటేల్, అర్షదీప్ సింగ్, మహ్మద్‌షమీలను ప్రకటించారు.

ఆట




## టి20 ప్రపంచకప్‌కు ఐసిసి షెడ్యూల్ ఇదే!

**మెల్‌బోర్న్:** క్రికెట్ అభిమానులు ఉత్కంఠతో ఎదురుచూస్తున్న టి20 ప్రపంచకప్ టోర్నీకి అంతా సిద్ధం అయింది. ఆసీస్‌గడ్డపై ఆదివారం ఐసిసి ఎనిమిదో ఎడిషన్ టోర్నీ ప్రారంభం అవుతుంది. మొత్తం 16 జట్లు పాల్గొంటున్నాయి. గ్రూప్‌ఎలో నమీబియా, నెదర్లాండ్స్, శ్రీలంక, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, గ్రూప్‌బిలో ఐర్లాండ్, స్కాట్లాండ్, వెస్టిండీస్, జింబాబ్వే జట్లు ఉంటాయి. ఈ ఎనిమిదిజట్లు క్వాలిఫైయింగ్‌మ్యాచ్‌ల్లో తలపడతాయి. ఇక సూపర్12 జట్లలో ఆఫ్ఘనిస్తాన్,ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, గ్రూప్‌ఎ విజేత, గ్రూప్‌బి రన్నరప్‌లుంటారు. గ్రూప్2లో బంగ్లాదేశ్, ఇండియా, పాకిస్థాన్, దక్షిణాఫ్రికా, గ్రూప్బిఇ విజేత, గ్రూప్‌ఎ రన్నరప్‌జట్టు ఉంటుంది. ఆస్ట్రేలియాలోని ఏడు వేదికలపై ఈ మ్యాచ్‌జరుగుతుంది. బ్రిస్బేన్‌లోని గబ్బా, అడిలైడ్‌లోని ఓవల్, సిడ్నీక్రికెట్‌గ్రౌండ్, గీలాంగ్ లోని కర్డీనియాపార్క్, హోబర్ట్‌లోని బెలరివ్‌ఓవల్, పెర్త్‌స్టేడియం, మెల్‌బోర్న్‌క్రికెట్‌గ్రౌండ్‌లుంటాయి. ప్రత్యక్ష ప్రసారాలకు అన్ని ప్రముఖ క్రీడాఛానళ్లలోను ఉంటాయి. భారత్‌లో స్టార్‌స్పోర్ట్స్, డిస్నీ హాట్‌స్టార్‌లలో ఉంటాయి. ప్రసారభారతిలో హిందీలో వ్యాఖ్యానం కూడా ఉంటుంది. మూడుదశల్లో టోర్నీ ఉంటుంది. రౌండ్‌రాబిన్‌పద్ధతిలోగ్రూప్ ఎబి జట్లుపోటీపడతాయి. రెండుగ్రూపులనుంచి టాప్2లో నిలిచిన జట్లు సూపర్12కు అర్హత సాధిస్తాయి. సూపర్12లో టాప్4లో నిలిచిన జట్లు నాకౌట్‌స్టేజ్‌కు వస్తాయి. నాకౌట్‌స్టేజ్‌లో రెండు సెమీఫైనల్స్ ఉంటాయి. గెలిచిన జట్టు ఫైనల్‌కువెళతాయి. నవంబరు 13న మెల్‌బోర్న్ క్రికెట్‌గ్రౌండ్‌లో ఫైనల్ ఉంటుంది. ఫస్ట్‌రౌండ్, సూపర్12 స్టేజ్‌లో గెలిచిన ప్రతిమ్యాచ్‌కు రెండుపాయింట్లు, టైలేదంటే ఫలితం తేలకపోతే ఒక పాయింట్ ఇస్తారు. ఓడిన జట్టుకు పాయింట్లు ఇవ్వరు. సెమీఫైనల్స్, ఫైనల్ మ్యాచ్‌కు మాత్రమే రిజర్వుడేలుంటాయి. ఈనెల 16న మొదటిరౌండ్‌లో శ్రీలంక నమీబియా మధ్యమ్యాచ్‌తో టి20 ప్రారంభం అవుతుంది. సూపర్12లో మొదటి మ్యాచ్ 22న ఆస్ట్రేలియాతో న్యూజిలాండ్ ఉంటుంది. ఇక 23న భారత్ వర్సెస్‌పాకిస్థాన్‌తో ఉంటుంది.మధ్యాహ్నం ఒకటిన్నరగంటలకు ప్రారంభం అవుతుంది. ఫైనల్‌మ్యాచ్ నవంబరు 13న ఎంసిజిలో జరుగుతుంది.

## క్రికెట్‌లో నా రోల్‌మోడల్ సచిన్

### మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ




**ముంబయి:** భారత దిగ్గజ క్రికెటర్ సచిన్‌టెండూల్కర్‌గా తాను బ్యాటింగ్ చేయాలనుకునే వాడినని మాజీ కెప్టెన్ ఎంఎస్‌ధోనీ వెల్లడించాడు. 2004లో భారత జట్టులోకి ఎంట్రీ ఇచ్చిన ధోనీ 2007లో కెప్టెన్‌గా మారి అదే ఏడాదిభారత జట్టుకి టి20 ప్రపంచకప్‌ని అందించాడు. తర్వాత సచిన్‌టెండల్కూర్ కలను నెరవేరుస్తూ 2011 వన్డేప్రపంచకప్‌గెలిచి ఆతడికి గిఫ్ట్‌గా ఇచ్చాడు. అందరిలాగానే తన ఆరాధ్య క్రికెటర్ సచిన్ టెండూల్కర్ అని ధోనీ మరోసారి చెప్పాడు. క్రికెట్‌లో నాకు రోల్‌మోడల్ సచిన్ టెండూల్కర్. ఆతని బ్యాటింగ్‌చూస్తూ పెరిగాను. ఆతడిలాగే బ్యాటింగ్ చేయాలని ఆశించా. కానీ ఆ తర్వాత అదికష్టమని నాకు అర్థం అయింది. అయితే మనసులో మాత్రం సచిన్‌లా ఆడాలనే కోరిక అలాగే ఉందని ధోనీ గుర్తుచేసుకున్నాడు. 2013లో సచిన్ రిటైర్మెంట్‌ప్రకటించనిపుడు ధోనీయే కెప్టెన్. 2020 ఆగస్టు 15న ఇంటర్నేషనల్ క్రికెట్‌కు ధోనీ గుడ్‌బై చెప్పాడు. 1989లో భారత్ జట్టులోకి వచ్చిన సచిన్‌టెండూల్కర్ తన 24ఏళ్ల కెరీర్‌లో ఏకంగా ఆరు ప్రపంచకప్‌లు ఆడాడు. 2011 వన్డే ప్రపంచకప్ చివరిదికాగా శ్రీలంకతోజరిగిన ఫైనల్‌లో 18 పరుగులకే ఔట్ అయిన సచిన్ ఇక కప్‌ను ముద్దాడే అవకాశం రాదేమోఅని అనుకున్నాడట. చివరివరకూ క్రీజులో నిలిచిన ధోనీ సిక్స్‌తో మ్యాచ్‌ను ఫినిష్‌చేసి భారత్ 28 ఏళ్ల సుదీర్ఘనిరీక్షణకు తెరదించడమేకాకుండా సచిన్ కలను నిజంచేసాడు.

## బ్యాటర్లకు చుక్కలు చూపించిన అర్జున్‌టెండూల్కర్



**న్యూఢిల్లీ:** భారత దిగ్గజ క్రికెటర్ సచిన్‌టెండూల్కర్ కొడుకు అర్జున్ టెండూల్కర్ బౌలింగ్‌లో ఈరోజు చెలరేగిపోయాడు. ముస్తాక్ ఆలీ టి20 ట్రోఫీలో గోవా టీమ్‌కి ఆడుతున్న అర్జున్ టెండూల్కర్ శుక్రవారం హైదరాబాద్ టీమ్‌తోజరిగిన మ్యాచ్‌లో నిప్పులు చెరిగాడు. అర్జున్ ఓవర్‌లో పరుగులుచేయడం పక్కన పెట్టి వికెట్‌కాపాడుకోడానికే హైదరాబాద్ టీమ్ బ్యాటర్లు ఎక్కువ మొగ్గుచూపించారు. అయినాకూడా అర్జున్ టెండూల్కర్ నాలుగు వికెట్లుతీసాడు. దేశవాళి క్రికెట్‌లో ముంబయి టీమ్‌కి ఈ ఏడాదివరకూ అర్జున్ టెండూల్కర్‌ఆడాడు. ఆతడితండ్రి సచిన్‌కూడా ముంబయి జట్టుకి ఆడిన సంగతి తెలిసిందే. కానీ అర్జున్‌ని జట్టులోకి ఎంపికచేసినప్పటినుంచి తీవ్రస్థా యిలో విమర్శలువచ్చాయి. దాంతో అర్జున్‌కి ఎక్కువ మ్యాచ్‌ల్లో ముంబయి టీమ్ ఛాన్స్‌ఇవ్వలేదు. ఈ క్రమంలో అర్జున్ ఇటీవల ముంబయి జట్టుని వీడి గోవాటీమ్‌లో చేరాడు. అక్కడ గోవా మంచి ఛాన్స్ ఇస్తోంది. హైదరాబాద్‌తో మ్యాచ్‌లో నాలుగు ఓవర్ల స్పెల్‌వేసిన అర్జున్ కేవలం పది పరుగులే ఇచ్చి నాలుగు వికెట్లు తీసాడు. అర్జున్ టెండూల్కర్‌లు వేసిన 24 బంతుల్లో 17 బంతులలో డాట్‌బాల్స్‌కావడం గమనార్మం. ఈ మ్యాచ్‌కంటే ముందు త్రిపుర, మణిపూర్‌జట్లపై కూడా అర్జున్ బౌలింగ్‌లో సత్తా చాటాడు.

## క్రీడా విజేతలకు 'టైమ్స్' అవార్డులు



**న్యూఢిల్లీ:** దేశంలోని ప్రతిభావంతులైన అథ్లెట్లను ప్రోత్సహించేందుకు టైమ్స్ గ్రూప్ ఇస్తున్న స్పోర్ట్స్ అవార్డుల్లో టోక్యో ఒలింపిక్స్ గోల్డ్ విన్నర్ బల్లెం వీరుడు నీరజ్‌చోప్రా అవార్డును అందుకున్నాడు. 2021లో వివిధ క్రీడారంగాల్లో సత్తా చాటిన అథ్లెట్లకు టైమ్స్‌గ్రూప్ మొత్తం 20 కేటగిరీల్లో అవార్డులను అందచేసింది. ఇందులో టోక్యో ఒలింపిక్స్ పతక విజేతలతో పాటు పారా ఒలింపిక్స్‌లోసత్తాచాటిన పారా అథ్లెట్స్‌కూడా ఉన్నారు. ఓవరాల్‌గా టైమ్స్‌ఆఫ్ ఇండియా స్పోర్ట్స్ అవార్డ్స్ 2021కార్యక్రమంలో మొత్తం 33 మంది అథ్లెట్లు అవార్డులు స్వీకరించారు. జ్యూరి సభ్యులుగా 1983 వరల్డ్‌కప్ గెలిచిన భారత జట్టులోని సభ్యుడుమదన్‌లాల్, ఒలింపిక్‌మెడల్ విన్నింగ్‌షూటర్ గగన్‌నారంగ్, భారత మాజీ హాకీ టీమ్‌కెప్టెన్ హర్యానా మంత్రి సందీప్‌సింగ్, భారత వెటరన్ అథ్లెట్ అంజుబాబీ, పారాలింపిక్స్ సిల్వర్ మెడలిస్టు దీప మాలిక్, ఒలింఇపక్‌మెడల్ విన్నింగ్ బాక్సర్ విజేందర్‌సింగ్, ఆకాశ్‌దేశ్‌గుప్త, ఆన్‌లైన్ క్రీడా ఎడిటర్ తదితరులున్నారు. అవార్డులుపొందినవారిలో నీరజ్‌చోప్రా, పివి సింధు, మీరాబాయి చాను, లవ్లీనా బోర్గోహైయిన్, ఆచింట, పిఆర్‌శ్రీజేష్, సవితపూనియా, అన్నురాణి, సుమిత్ ఆంటిల్, కృష్ణనగర్, ప్రమోద్‌భగత్, సపారభ్‌చౌదరి, ఆవనిలేఖరా, ఆచంట శరత్‌కమల్, భవీనాబెన్‌పటేల్ తదితరులున్నారు.

## వర్క్ ఫ్రమ్ హోం పొడిగించిన ఇన్ఫోసిస్

**ముంబై, అక్టోబరు 14:** ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోం విధానంపై కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పుడిప్పుడే ఉద్యోగులు ఆఫీసుకు రావడాన్ని తప్పనిసరి చేయబోమని సిఇఒ సలీల్ పరేఖ్ స్పష్టం చేశారు. ప్రస్తుతం తాము అవలంబిస్తున్న హైబ్రిడ్ పని విధానం వల్ల ఎలాంటి ఇబ్బంది రావడం లేదని తెలిపారు. ఈ నేపథ్యంలో దీన్ని మరికొంత కాలం కొనసాగించనున్నట్లు పేర్కొన్నారు. కచ్చితంగా ఇన్ని రోజులు ఆఫీసుకు రావాలని కూడా నియమం పెట్టబోమన్నారు. ఇంటి నుంచి పని విధానంపై ఇప్పటి వరకు కంపెనీ తీసుకున్న నిర్ణయాలపై ఉద్యోగుల స్పందన బాగుందని తెలిపారు. ప్రస్తుతం భారత్‌లోని తమ ఆఫీసుల్లో ఏ సమయం లోనైనా 45వేలకు తగ్గకుండా ఉద్యోగులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కొన్ని నెలల క్రితంతో పోలిస్తే ఈ సంఖ్య చాలా ఎక్కువని తెలిపారు. పైగా ఇది క్రమంగా పెరుగుతోందన్నారు. అలాగే ఉద్యోగులు ఆఫీసుకు వచ్చేందుకు అన్ని రకాలుగా సహకరిస్తామన్నారు. ఫలితంగా ఎక్కువ మంది ఆఫీసుకు రావడాన్ని ప్రోత్సహిస్తామన్నారు. కొన్ని సందర్భాల్లో క్లయింట్ల అవసరానికి అనుగుణంగా ఉద్యోగులు నడుచుకోవాల్సి ఉంటుందని తెలిపారు. మరోవైపు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 50వేల మంది ఫ్రెషర్లు నియమించుకుంటామని గతంలో ఇన్ఫోసిస్ ప్రకటించింది. ఇందులో తొలి 6 నెలల్లోనే 40వేల నియామకాలు పూర్తి చేసింది. సెప్టెంబరు త్రైమాసికంలో నికరంగా ఉద్యోగుల సంఖ్య 10,032 మేర పెరిగింది. దీంతో మొత్తం సిబ్బంది సఖ్య 3,45,218కి చేరింది. వలసల రేటు 27.1 శాతానికి తగ్గింది. మూన్‌లైటింగ్‌కు తాము వ్యతిరేకమని ఇన్ఫోసిస్ మరోసారి స్పష్టం చేసింది. ఇలా చేస్తున్న కొంతమందిని గత 12 నెలల్లో తొలగించినట్లు తెలిపింది.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 14:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ ప్రతికూల సంకేతాలు, చమురు ధరలు దిగిరావడం మార్కెట్ల సెంటిమెంటుకు ఊతమిచ్చాయి. సెన్సెక్స్ ఉదయం 58,162.74 పాయింట్ల ప్రారంభమై చివరికి 684.64 పాయింట్లు పెరిగి 57,919.97 పాయింట్ల వద్ద నిలిచింది. మరోవైపు నిఫ్టీ కూడా 171 పాయింట్లు పెరిగి 17,185.70 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.29 వద్ద నిలిచింది. ఇన్ఫోసిస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌సిఎల్ టెక్, ఐసిఐసిఐ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, కోటక్ మహీంద్రా బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, డాక్టర్ రెడ్డీస్, ఎస్‌బిఐ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మహీంద్రా బ్యాంకు మహీంద్రా, ఏసియన్ పెయింట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, విప్రో, భారతీఎయిర్‌టెల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, మారుతి సుజుకీ, ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, టిసిఎస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం భయా లు బలపడుతుండడంతో చమురుకు గిరాకీ తగ్గనుందన్న అంచనాలు వెలువడుతున్నాయి. మరోవైపు అమెరికా వ్యూహాత్మక నిల్వలను భారీగా పెంచుకుంది. దీంతో చమురు ధరలు దిగొస్తున్నాయి. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ బ్యారెల్ ధర 94 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఫెడరల్ బ్యాంకు శుక్రవారం త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. లాభాలు 52.89శాతం పెరిగాయి. బ్యాంకుకు ఇప్పటి వరకు ఇదే అత్యధిక త్రైమాసిక లాభం కావడం విశేషం. దీంతో కంపెనీ షేరు ఇంట్రాడేలో 6శాతం పెరిగింది. చివరకు 4.68శాతం పెరిగి 130.75 రూపాయల వద్ద స్థిర పడింది.



### వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 129 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 151 |
| విత్ స్కిన్ | (with skin) | 219 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 249 |

## ఇతర దేశాలకూ 5జి సేవలు ఇచ్చేందుకు రెడీ: ఆర్థిక మంత్రి

**వాషింగ్టన్, అక్టోబరు 14:** దేశీయంగా పూర్తిగా అభివృద్ధి చేసిన సాంకేతికతతో 5జి సేవలను భారత్ ప్రారంభించిందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. కావాలంటే ఇతర దేశాలకూ ఈ సాంకేతికతను అందించేందకూ సిద్ధంగా ఉన్నామని ఆమె తెలిపారు. దేశంలో ఇటీవలే 5జి సేవలు ప్రారంభ మైన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో అమెరికా పర్యటనలో ఉన్న నిర్మాలా సీతారామన్, జాన్ హాప్కిన్స్ స్కూల్ ఆఫ్ అడ్వాన్స్ ఇంటర్నేషనల్ స్టడీస్‌లో విద్యార్థులతో మాట్లాడారు. భారత్‌లో ప్రారంభించిన 5జి సేవలను తమ దేశం సొంతంగా అభివృద్ధి చేసిందని నిర్మతా సీతారామన్ చెప్పారు. కొన్ని పరికరాలు మాత్రమే దక్షిణ కొరియా వంటి ఇతర దేశాల నుంచి వచ్చాయని పేర్కొన్నారు. 5జి ఇంకా ప్రజలకు చేరువ కావాల్సి ఉందని తెలిపారు. పూర్తి దేశీయంగా అభివృద్ధి చేసిన ఈ సాంకేతికతను, ఇతర దేశాలకూ అందించేందుకూ భారత్ సిద్ధంగా ఉందని చెప్పారు. భారత్ సాధించిన ఈ ఘటన పట్ల ఎంతో గర్విస్తున్నట్లు పేర్కొన్నారు. అక్టోబరు 1న దేశీయంగా ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా 5జి సేవలు ప్రారంభించిన విషయం విదితమే.




## తగ్గిన టోకు ద్రవ్యోల్బణం

# వాణిజ్యం

**ముంబై, అక్టోబరు 14:** వస్తువులు, సేవల ధరలు ఉండాల్సిన పరిమితి స్థాయిల కంటే ఎక్కువ ఉంటేనే చేటు చేస్తుంది. అలా అని ధరలు పెరుగుదల, ద్రవ్యోల్బణం అనేవి చెడ్డవి కాదు. సెప్టెంబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 5 నెలల గరిష్టస్థాయి 7.41శాతానికి పెరగడం దీనికి సాక్ష్యంగా నిలుస్తోంది. ద్రవ్యోల్బణం ఆర్‌బిఐ టాలరెన్స్ బ్యాండ్ 2-6 శాతం కంటే ఎక్కువగా ఉండడం ఇది వరుసగా తొమ్మిదో నెల. ద్రవ్యోల్బణం పరిమితులకు మించి పెరగడం వల్ల మన జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ఏ దేశ ఆర్థిక వ్యవస్థలోనైనా వస్తువులు, సేవల ధరలు పెరుగుతూనే ఉంటాయి. ధరలు పెరిగినప్పుడు ప్రజలు కొనుగోలు చేయడం మానేస్తారు. దీంతో ఆర్థిక వ్యవస్థ మందగిస్తుంది. దీని కారనంగా దేశంలో మాంద్యం ముప్పు పెరుగుతుంది. ద్రవ్యోల్బణాన్ని 2 నుంచి 6శాతం పరిధిలోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం ఆర్‌బిఐని ఆదేశించింది. గత 9 నెలలుగా ద్రవ్యోల్బణం పరిమితులకు మించి పెరగడం పరిస్థితులను విషమించడానికి కారణంగా మారుతోంది. ధరలు పెరగడం అంటే కిరాణా సామాగ్రి నుంచి పెట్రోల్, డీజిల్ వరకు అన్ని రేట్లు పెరిగి ఖరీదైనవిగా మారతాయి. ఈ సమయంలో చాలా మంది వైద్యం వంటి ముఖ్యమైన ఖర్చులను కూడా వాయిదా వేసుకుంటున్నారు. ఇదే సమయంలో ఇన్వెస్ట్‌మెంట్స్ కూడా నెగటివ్ రాబడిని అందిస్తున్నాయి. చాలా మంది డబ్బు ఖర్చు చేయడానికి వెనకాడుతున్నందున వస్తుసేవలకు డిమాండ్ తగ్గుతోంది. ద్రవ్యోల్బణం కారణంగా ప్రజలు తమ జీవనశైలిని కూడా మార్చుకుంటున్నారు. అధిక ద్రవ్యోల్బణం వల్ల బ్యాంకులు లోన్స్ ఇవ్వడం తగ్గిస్తాయి. ఎందుకంటే రేట్లు అధికంగా ఉండడం వల్ల తప్పనిసరి అయిన కొందరు మాత్రమే రుణాలు తీసుకుంటున్నారు. కాబట్టి డీఫాల్ట్ అయ్యే రిస్క్ కూడా చాలా ఎక్కువగానే ఉంటుంది. ఉన్న డబ్బును సేఫ్ పెట్టుబడి మార్గాల్లో ఇన్వెస్ట్ చేయడం ఉత్తమమని, వడ్డీ ఆదాయం ఆశతో ఇతరులకు అప్పుగా ఇవ్వడం అంత సురక్షితం కాదని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.



## ముహురత్ ట్రేడింగ్ ఇలా..

**ముంబై, అక్టోబరు 14:** దీపావళి రోజు చేసే ముహురత్ ట్రేడింగ్ సమయాన్ని ప్రకటించారు. 2022 అక్టోబరు 24న దీపావళి ముహురత్ ట్రేడింగ్ కోసం స్టాక్ మార్కెట్లు గంట పాటు పనిచేస్తాయి. ఈక్విటీ, ఈక్విటీ డెరివేటివ్ విభాగంలో ట్రేడిం గ్ సాయంత్రం 6:15 గంటలకు ప్రారంభమై రాత్రి 7:15 గంటలకు ముగుస్తుంది. ప్రీ-ఓపెన్ సెషన్ 6:00 ప్రారంభమై 6:08 ముగుస్తుంది. ఇక కమోడిటీ డెరివేటివ్ విభాగంలో ముహురత్‌ట్రేడింగ్ కూడా సాయంత్రం 6:15 గంటలకు ప్రారంభమై రాత్రి 7:15 గంటలకు ముగుస్తుంది. ట్రేడ్ సవరణకు 7:25 సాయంత్రం వరకు సమయం ఉంటుంది.




## మాంద్యానికి చేరువలో ఆర్థిక వ్యవస్థ: వరల్డ్ బ్యాంక్

**వాషింగ్టన్, అక్టోబరు 14:** ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మాంద్యానికి అత్యంత దగ్గరగా ఉందని ప్రపంచ బ్యాంకు అధ్య క్షుడు డేవిడ్ మాల్‌పాస్ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో పేదలను లక్ష్యంగా చేసుకొని వారికి మద్దతునందించాలని ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చారు. 2023లో ప్రపంచ ఆర్థిక వృద్ధిరేటును 3శాతం నుంచి 1.9శాతానికి కుదించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. వాషింగ్టన్‌లో ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంయుక్తంగా నిర్వహిస్తున్న వార్షిక సదస్సు సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ద్రవ్యోల్బణం, వడ్డీరేట్ల పెంపు, పెట్టుబడుల కోత వంటి సమస్యలు పేదవర్గాలపై తీవ్ర ప్రభావం చూపుతాయని మల్‌పాస్ అన్నారు. ఇది ప్రపంచ బ్యాంక్ ఎదు ర్కొంటు న్న అతిపెద్ద సవాల్ అని తెలిపారు. దీని పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఒక్కో దేశంలో ఒక్కో తరహా సమస్య ఉందని, వాటికి అనుగుణంగా పరిష్కారాలను కనుగొనే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇప్పటికే కొన్ని దేశాలు వడ్డీ రేట్లను పెంచడం ప్రారంభించినట్లు తెలిపారు. వీటిలో కొన్ని మరిన్ని పెంపులు చేపట్టలేని స్థితికి చేరాయన్నారు.




## పెన్నార్‌కు రూ.1,167 కోట్ల ఆర్డర్లు

**ముంబై, అక్టోబరు 14:** ఇంజినీరింగ్ పరికరాల తయారీ సంస్థ పెన్నార్ గ్రూప్ సెప్టెంబర్‌లో రూ.1,167 కోట్ల ఆర్డర్లను దక్కించుకుంది. వీటిలో ఎన్‌టిపిసి రెనివేబుల్ ఎనర్జీ నుంచి కూడా ఆర్డర్ పొందామని పెన్నార్ ఇండస్ట్రీస్ కార్పొరేట్ స్ట్రాటజీ వైస్ ప్రెసిడెంట్ తెలిపారు. రాజస్థాన్‌లో ఎన్‌టిపిసి 500 మెగావాట్ల ఏసీ /625 మెగావాట్ల డిసిసోలార్ పివి ప్రాజెక్టు ఏర్పాటు చేస్తోంది. డిజైన్, సరఫరా, నిర్మాణం ప్రాతిపదికన పెన్నార్ ఇండస్ట్రీస్ 12.5 నెలల్లో ఈ ప్రాజెక్టును పూర్తి చేయాల్సి ఉంటుంది. మూడేళ్లపాటు కార్యకలాపాలు, నిర్వహణ బాధ్యతలు సంస్థ స్వీకరిస్తుంది అని వివరించారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.